RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :265 మంగళవారం ,జనవరి 20, 2026, పేజీలు -20 వెల :5/-

# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

## అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్



నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు -మిగతా2లో

# మేడారంలో ఆధునికీకరించిన గద్దెలను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



పైలాన్ ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలు సమ్మక్క సారలమ్మలకు పూజలు చేసిన ముఖ్యమంత్రి
మేడారం గుడిని రూ.251 కోట్లతో అభివృద్ధి చేసిన వైనం

వివరాలు 2లో..



# తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

-తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసు జారీ
-స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేసిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
-పార్టీ ఫిరాయింపులపై తీర్పును అమలు చేయలేదని ఆరోపణ

# తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు ఇవే!

-సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మేడారంలో కేబినెట్ భేటీ నిర్వహించిన వైనం
-14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్న మంత్రి పొంగులేటి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ములుగు జిల్లా మేడారంలోని హరిత హోటల్‌లో నిన్న జరిగింది. కేబినెట్ సమావేశం అనంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. చరిత్రలో తొలిసారిగా మేడారంలో 2






# దావోస్ కు బయల్దేరిన రేవంత్ రెడ్డి

-దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్న రేవంత్
-పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటన
-వనదేవతల దర్శనం పూర్తి చేసుకుని స్విట్జర్లాండ్ పయనం

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

●పలువురు ప్రముఖులతో వరుస భేటీలు
●వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. -మిగతా2లో

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష



పదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోని కేంద్రం
8మంది ఎంపిలు ఉన్నా అన్యాయమే
కేంద్రమంత్రులకు అనేక లేఖలు రాసినా శూన్యం
మరోమారు కేంద్రమంత్రి గిరిరాజ్‌కు కెటిఆర్ లేఖ



2

## రాజకీయాల్లోకి ఎంట్రీ, వీధి కుక్కల అంశాలపై రేణు దేశాయ్ ఏమన్నారంటే?

హైదరాబాద్‌లో రేణు దేశాయ్ ప్రెస్ మీట్
-రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని వెల్లడి
-వీధి కుక్కలను చంపేయడంపై తీవ్ర ఆగ్రహం -ఒక కుక్క కరిస్తే వందల కుక్కలను చంపుతున్నారని మండిపాటు
-ఒక్క మగాడు అత్యాచారానికి పాల్పడితే అందరూ రేపిస్టులు అవుతారా అని నిలదీత

# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

## ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి...నిజాబాద్‌కు ఉత్తమ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా -మిగతా2లో





# 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన...

-కీరవాణిని అభినందించిన బండి సంజయ్
-వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా రిపబ్లిక్ డే పరేడ్ ప్రత్యేక ప్రదర్శన
-సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి
-దేశవ్యాప్తంగా 2500 మంది కళాకారులతో భారీ కార్యక్రమం
-కీరవాణి కృషిని కొనియాడిన కేంద్ర మంత్రి బండి సంజయ్
-కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహణ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ పరేడ్ కోసం కీరవాణి స్వరాలు -మిగతా2లో



# గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

ఇరవై ఏళ్లుగా చెబుతున్నాం.. ఇప్పుడు టైమొచ్చిందన్న ట్రంప్
తమ సూచనలను డెన్మార్క్ పెడచెవిన పెట్టిందని విమర్శ
ఇన్నాళ్లుగా వేచి చూశాం.. ఇక తమ నియంత్రణలోకి తీసుకుంటామని వ్యాఖ్య

2

# సిద్దిపేట పట్టణంలో దారుణ ఘటన

## భార్యను కిరాతకంగా హత్య చేసిన భర్త

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సిద్దిపేట పట్టణంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కట్టుకున్న భార్యను అతికిరాతంగా హత్య చేశాడు భర్త ఎల్లయ్య. అడ్డుకోబోయిన కూతురి పట్ల కూడా దారుణంగా ప్రవర్తించాడు. ఈ దాడి అనంతరం.. అతడూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. సిద్దిపేటలోని ఆదర్శ్ నగర్‌లో ఎల్లయ్య, శ్రీలత అనే దంపతులు నివసిస్తున్నారు. వీరికి అర్చన(16) అనే కూతురు ఉంది. అయితే.. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. 2

## మేడారంలో ఆధునికీకరించిన గద్దెలను ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

**-మొదటి పేజీ తరువాయి:** మేడారంలో ఆధునికీకరించిన గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. త్వరలో జరగనున్న మేడారం మహా జాతర నేపథ్యంలో ప్రభుత్వం రూ.251 కోట్లతో ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చేసిన విషయం తెలిసిందే.

## దావోస్ కు బయల్దేరిన రేవంత్ రెడ్డి

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు బయలుదేరారు. ఈ ఉదయం మేడారం వనదేవతల దర్శనం పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డి... అక్కడి నుంచి నేరుగా హెలికాప్టర్‌లో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కు బయల్దేరారు. ఐదు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను వివరించనున్నారు. ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ వంటి రంగాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. తెలంగాణలో మౌలిక వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, వ్యాపారానికి అనుకూల వాతావరణాన్ని గ్లోబల్ ఇన్వెస్టర్లకు వివరించనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారు. మేడారం అమ్మవార్ల ఆశీస్సులతో ప్రారంభమైన ఈ విదేశీ పర్యటన తెలంగాణకు కొత్త పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు తీసుకువస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.?

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో గతంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్పీకర్ అమలు చేయడం లేదని ఆరోపిస్తూ బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం విచారణ చేపట్టింది. మహేశ్వర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశిస్తూ నోటీసులు ఇచ్చింది. అనంతరం ఈ వ్యాజ్యాన్ని ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్‌ల పిటిషన్లతో జత చేసింది. ఈ పిటిషన్లన్నింటిపైనా కలిపి ఫిబ్రవరి 6న విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జులు

**-మొదటి పేజీ తరువాయి:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల –దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్–తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం–కొండా సురేఖ, మహబూబాబాద్ – పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ – దామోదర రాజనరసింహ, జహీరాబాద్ – అజారుద్దీన్ మెదక్ – వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ – వాకిటి శ్రీహరి, నల్గొండ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి – సీతక్క, వరంగల్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి – జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

## 2,500 మందితో 'వందేమాతరం' ప్రదర్శన...

**-మొదటి పేజీ తరువాయి:** సంగీతం, జాతీయ స్ఫూర్తి, ప్రతిష్ఠ అన్నీ కలగలిసిన ఈ కార్యక్రమం దేశానికి ఒక చారిత్రక నివాళి అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌లో భాగంగా, కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక ప్రదర్శన జరగనుంది. భారత స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 2,500 మంది కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొననుండగా, దీనికి కీరవాణి సంగీతాన్ని సమకూర్చారు. ఈ అరుదైన అవకాశంపై కీరవాణి కూడా స్పందించారు. "వందేమాతరం! చరిత్రాత్మక గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా, జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు సంగీతం సమకూర్చే గౌరవం నాకు దక్కింది. ఇది నాకెంతో సంతోషాన్ని కలిగిస్తోంది. దేశ స్ఫూర్తిని చాటే ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలి" అని ఆయన తన సోషల్ మీడియాలో తెలిపారు. ఈ అపురూప ఘట్టం కోసం దేశవ్యాప్తంగా సంగీత ప్రియులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## గ్రీన్ లాండ్ స్వాధీనంపై ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**-మొదటి పేజీ తరువాయి:** గ్రీన్ లాండ్ విషయంలో గడిచిన ఇరవై సంవత్సరాలుగా డెన్మార్క్ ను నాటో హెచ్చరిస్తూనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చెబుతున్నా డెన్మార్క్ పట్టించుకోలేదని ఆరోపించారు. ఇరవై ఏళ్లుగా తాము వేచి చూస్తూనే ఉన్నామని చెబుతూ.. ఇప్పుడు తగిన చర్యలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని అన్నారు. గ్రీన్ లాండ్ స్వాధీనం విషయంలో తన వైఖరిని సమర్థించుకుంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. గ్రీన్ లాండ్ ను తమ నియంత్రణలోకి తెచ్చుకోవడం ఖాయమని ఆయన తేల్చిచెప్పారు. రష్యాను ఎదుర్కోవడంలో డెన్మార్క్ విఫలం కావడంతో భద్రతా కారణాల దృష్ట్యా తాము ఇప్పుడు చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమయం వచ్చింది కాబట్టే ఈ విషయంలో తాము కల్పించుకున్నామన్నారు. ఎలాగైనా గ్రీన్‌లాండ్ ను స్వాధీనం చేసుకుంటామంటూ ఆదివారం ట్రూత్ సోషల్ లో పోస్ట్ పెట్టారు. కాగా, ఈ విషయంలో తమ వైఖరిని వ్యతిరేకించే దేశాలపై టారిఫ్ లు విధిస్తామని హెచ్చరించిన ట్రంప్.. అన్నట్లుగానే ఈయూ కూటమిలోని 8 దేశాలపై 10 శాతం టారిఫ్ లు విధించారు. ఫిబ్రవరి 1 నుంచి ఈ టారిఫ్ లు అమలులోకి వస్తాయని ట్రంప్ స్పష్టం చేశారు.

## సిద్దిపేట పట్టణంలో దారుణ ఘటన

**-మొదటి పేజీ తరువాయి:** ఇద్దరి మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో ఆగ్రహంతో ఊగిపోయిన భర్త.. కత్తితో భార్య గొంతు కోసేశాడు. ఆమెపై విచాక్షణారహితంగా దాడి చేసేందుకు యత్నించిన తండ్రిని కూతురు అడ్డుకోబోయింది. దీంతో మరింత రెచ్చిపోయిన అతడు.. కూతురినీ రోకలి బండతో కొట్టాడు. భార్యాబిడ్డలపై దాడి అనంతరం.. భయంతో ఎల్లయ్య తన గొంతు కోసుకున్నాడు. ల్లయ్య ఇంట్లో నుంచి కేకలు విన్న స్థానికులు అక్కడకు వచ్చి చూడగా రక్తపుమడుగులో ముగ్గురూ పడిఉండటాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. ముగ్గురినీ ఆస్పత్రికి తరలించారు. అయితే.. అప్పటికే భార్య శ్రీలత(32) మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతం.. ఎల్లయ్య, అర్చనలు చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణ కేబినెట్ నిర్ణయాలు ఇవే!

తెలంగాణ కేబినెట్ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ములుగు జిల్లా మేడారంలోని హరిత హోటల్‌లో నిన్న జరిగింది. కేబినెట్ సమావేశం అనంతరం తీసుకున్న నిర్ణయాలను మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. చరిత్రలో తొలిసారిగా మేడారంలో 27వ కేబినెట్ భేటీ నిర్వహించామని, మంత్రి సీతక్క చొరవతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల ఏకాభిప్రాయంతో సమావేశం విజయవంతంగా సాగిందని పొంగులేటి చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వానికి సంబంధించిన 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు భూముల కేటాయింపునకు ఆమోదం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గడువు పూర్తయిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, 2,996 వార్డులు, డివిజన్లలో వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిందని, దాని ఆధారంగా రెండు రోజుల క్రితమే రిజర్వేషన్లు ఖరారయ్యాయని చెప్పారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికలకు త్వరలోనే షెడ్యూల్ విడుదల చేసే దిశగా ముందుకెళ్లాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. అలాగే 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో, వాటిని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు చేయనున్నట్లు, దీనికి సంబంధించిన కన్సల్టెన్సీ నివేదికను ఫిబ్రవరి 15లోపు సమర్పించనున్నట్లు చెప్పారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ – 2 ఏ, బీ దశలపై కూడా కేబినెట్‌లో చర్చ జరిగిందని, భూసేకరణ కోసం రూ.2,787 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. అలాగే ములుగు జిల్లాలో సాగునీరు అందించేందుకు పొట్లపూర్ ఎత్తిపోతల పథకానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వెల్లడించారు.

# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

**-మొదటి పేజీ తరువాయి:** అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

**-మొదటి పేజీ తరువాయి:** సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం. సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది. . ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్లీ బిఆర్ఎస్‌కు అధఃకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.

# సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

**-మొదటి పేజీ తరువాయి:** సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. గతంలో మంత్రిగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సిరిసిల్లా శాసన సభ్యుడిగా పూర్వపు టెక్స్ టైల్ శాఖా మంత్రులకు రాసిన అనేక లేఖలు, అనేక వ్యక్తిగత సమావేశాలు , అధికారిక విజ్ఞప్తులు ఇప్పటివరకు కేంద్రం నుండి ఎటువంటి సానుకూల నిర్ణయానికి నోచుకోకపోవడం అన్యాయమన్నారు. అరుణ్ జైట్లీ , స్మృతి ఇరానీ మొదలుకొని నేటి మంత్రి వరకు ప్రతి ఒక్కరినీ బతిమిలాడాం. రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీలు, కేంద్ర కేంద్రం వివక్షకేవలం ఉత్సవ విగ్రహాల్లా మారారన్నారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నా, కేంద్ర మంత్రివర్గంలో చోటు ఉన్నా, సిరిసిల్ల నేతన్నల గోడును వినిపించడంలో వారు విఫలమయ్యారని కేటీఆర్ ఆరోపించారు. వచ్చే కేంద్ర బ్జడెట్‌లోనైనా సిరిసిల్ల ' మెగా పవర్ లూమ్ క్లస్టర్ 'ను అధికారికంగా ప్రకటించి, ఈ పదేళ్ల అన్యాయానికి ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.సీపీసీడీఎస్ నిబంధనల ప్రకారం సిరిసిల్లకు అన్ని అర్హతలు ఉన్నాయని కేంద్ర బృందాలే ధ్రువీకరించినా, ఫైళ్లను పక్కన పెట్టడం వెనుక ఉన్న మర్మమేమిటి? అని ప్రశ్నించారు.తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు. తెలంగాణ అభివృద్ధిని, ముఖ్యంగా ఇక్కడి నేతన్నల పట్ల కేంద్రం చూపుతున్న వివక్ష అని కేటీఆర్ ధ్వజమెత్తారు. సిరిసిల్ల తెలంగాణ వస్త్ర పరిశ్రమకు గుండెకాయలాంటిదని పేర్కొన్నారు. సిరిసిల్ల లో 30 వేలకు పైగా పవర్ లూమ్స్ కలిగి ఉండి, వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. సిరిసిల్ల కంటే తక్కువ సామర్థ్యం, తక్కువ కార్మిక శక్తి ఉన్న ఇతర రాష్ట్రాలలోని ప్రాంతాలకు మెగా క్లస్టర్లను మంజూరు చేసిన కేంద్రం, అన్ని అర్హతలు ఉన్న సిరిసిల్లను పక్కన పెట్టడం ప్రాంతీయ వివక్షకు పరాకాష్ట అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మెగా క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన భూమి కేటాయింపు, నిరంతర విద్యుత్, నీరు, సింగిల్ విండో అనుమతులు , రాష్ట్ర స్థాయి ప్రోత్సాహకాలు.. ఇలా ప్రతి ఒక్క అర్హతను పూర్తి చేసిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీ సిద్ధంగా ఉన్నాయని పదేపదే చెబుతున్నా, ఎటువంటి సాంకేతిక లేదా ఆర్థిక కారణాలు చూపకుండా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనను పెండింగ్‌లో పెట్టడం సిగ్గుచేటు అని ఎండగట్టారు. ఒకవైపు ' మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' అని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రం, తెలంగాణ విషయంలో ద్వంద నీతికి, చిత్తశుద్ధిలేమికి అద్దంపడుతుందన్నారు. ాష్ట్రంలో కాంగ్రెస్ పాలన వచ్చిన నాటి నుంచి చేనేత రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మళ్లీ ఆత్మహత్యల వార్తలు వినాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నలకు అండగా నిలిచింది. కానీ నేడు పరిస్థితులు మారుతున్నాయి. ఇటువంటి కీలక సమయంలో కేంద్రం జోక్యం చేసుకుని మెగా క్లస్టర్‌ను మంజూరు చేయాల్సి ఉండగా, తీవ్రమైన జాప్యం చేయడం నేతన్నల పొట్ట కొట్టడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాజకీయాల్లోకి ఎంట్రీ, వీధి కుక్కల అంశాలపై రేణు దేశాయ్ ఏమన్నారంటే?

**-మొదటి పేజీ తరువాయి:** తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని ప్రముఖ సినీ నటి రేణు దేశాయ్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో ప్రముఖ యాంకర్ రష్మితో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజకీయాల్లోకి వస్తారా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఆమె పై విధంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె వీధి కుక్కలను చంపడంపై తీవ్రంగా స్పందించారు. ఒక కుక్క కరిస్తే వందల కుక్కలను నిర్దాక్షిణ్యంగా చంపేస్తున్నారని, మరి ఒక్క మగాడు అత్యాచారానికి పాల్పడితే అందరు మగాళ్లు రేపిస్టులు, హంతకులు అవుతారా? అని ఆమె ప్రశ్నించారు. కుక్క కాటు కారణంగా మనిషి చనిపోతే స్పందించే వ్యవస్థలు రోడ్డు ప్రమాదాలు, హత్యలు, అత్యాచారాలపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. సమాజంలో చిన్నారులపై అత్యాచారాలు జరిగినప్పుడు ఎవరూ స్పందించడం లేదని మండిపడ్డారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలో ఒక గ్రామ పంచాయతీ సర్పంచ్ వందల కుక్కలను చంపడమేమిటని ప్రశ్నించారు. కుక్క, ఆవు, గేదె, పిల్లి, కోతి ఇవన్నీ ప్రాణులు కాదా అని నిలదీశారు. వీధి కుక్కల సంఖ్య పెరగడానికి కారణం మన చుట్టూ ఉన్న అపరిశుభ్ర పరిస్థితులేనని వెల్లడించారు. కుక్కలు పెరగడానికి గల అపరిశుభ్ర పరిస్థితులపై ఎవరూ ఆలోచన చేయడం లేదని అన్నారు. నిద్ర లేచిన దగ్గరి నుంచి కాలభైరవుడిని పూజిస్తారని, మరోవైపు కుక్కలను చంపుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కరు అత్యాచారానికి పాల్పడితే మగవాళ్లందరినీ జైల్లో పెట్టడం లేదు కదా అన్నారు. తాను ఇంత గట్టిగా మాట్లాడినందుకు తనను జైల్లో పెట్టుకుంటే పెట్టుకోవచ్చని అన్నారు. వాహనాలు ఢీకొట్టడం వల్ల రోజుకు వందల సంఖ్యలో కుక్కలు గాయపడుతున్నాయని, అవి ఎవరి వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తున్నాయని ప్రశ్నించారు. ఈ ప్రెస్ మీట్ వల్ల తనపై నెగెటివిటీ పెరుగుతుందని తనకు తెలుసని, అయినా తాను భయపడనని అన్నారు. తాను చెప్పడం వల్ల ఒక్కరైనా మారతారేమో అని ఆశిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం వీధి కుక్కలకు ప్రత్యేక షెల్టర్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విదేశీ బ్రీడ్స్ పెంచుకునే యజమానులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు.

# డబ్బుల కోసం మద్యం మత్తులో తల్లిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**-కామారెడ్డి ఏఎస్ పి చైతన్య రెడ్డి**

**కామారెడ్డి , జనవరి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

డబ్బులు, బంగారం ఇవ్వడం లేదని మద్యం మత్తులో తల్లిపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి సోమవారంతెలిపారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామారెడ్డి పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన కంచర్ల గౌరవ్వ వద్ద ఉన్న డబ్బు, మెడలో ఉన్న 3 తులాల బంగారు గొలుసు తీసుకోవడానికి కొడుకు రాజేష్ ప్రయత్నించగా గౌరవ్వ నిరాకరించింది. దాంతో మద్యం మత్తులో ఉన్న రాజేష్ తన చేతికి ఉన్న కడియంతో గౌరవ్వపై దాడి చేయగా తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయింది. పోలీసులకు సమాచారం రావడంతో గౌరవ్వ పరిస్థితి గమనించిన పోలీసులు పెట్రోకార్లో జీజీహెచ్కు తరలించారు. అనంతరం తల్లి వద్ద నుంచి తీసుకున్న బంగారు గొలుసును జేపీఎన్ రోడ్డులో అమ్మడానికి ప్రయత్నించిన రాజేష్ను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. అతని వద్ద నుంచి బంగారు గొలుసు, కడియం, మొబైల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గౌరవ్వకు ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతుందన్నారు.




తల్లిదండ్రుల బాధ్యత కొడుకులపై ఉంటుందని, వారిని నిర్లక్ష్యం చేస్తే కఠిన చట్టాలు ఉన్నాయని ఏఎస్పీ గుర్తు చేశారు. కళ్ళు తాగి మత్తులో ఉన్న వ్యక్తిని ఇంటికి తీసుకెళ్తామని చెప్పి అతను వద్ద మొబైల్ డబ్బులు చోరీ చేసినా జర్నీ అరెస్టు చేయడం జరిగిందని ఎస్పి చైతన్య రెడ్డి తెలిపారు ఈనెల 13న పట్టణానికి చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి ఎగ్జామ్స్ లో ఉన్న కళ్ళు దుకాణంలో కల్లు తాగాడు మత్తులో ఉన్న ఏర్పాటును గుర్తించిన ఇస్లాంకురాకు చెందిన కుతుబుద్దీన్ సమీర్లు బైక్స్ డ్యూటీకి తీసుకెళ్తామని నమ్మించారు నిర్మాణ శతాబ్దానికి తీసుకెళ్లి అతని వద్ద ఉన్న మొబైల్ 700 నగదు తీసుకొని పారిపోయారు సమాచారం కావడంతో కుతుబుద్దీన్ సమీర్లను అరెస్టు చేసి చేయడం జరిగిందని తెలిపారు గుర్తుతెలియని వ్యక్తులు లెఫ్ట్ ఇస్తామంటే నన్ను అంటారని ఎస్పీ సూచించారు ఈ సమావేశంలో పట్టణ సీఐ నెరవేరి ఎస్సై బాలిరెడ్డి పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్" నిర్వయించిన జహీరాబాద్ పోలీసులు

**-(DSP)జహీరాబాద్**

**తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి) జనవరి 19,**

అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా నాలుగుగోవ రోజు జహీరాబాద్ పట్టన పోలిసులు జహీరాబాద్ టౌన్ పరిధిలో గత 3 సంవత్సరాలలో జారిగిన రోడ్డు ప్రమాదాల ను దృష్టీ లో పెట్టుకోని,ఎక్కడ ఎక్కువ జరుగుతున్నాయో అట్టి ప్రదేశాన్ని (బ్లాక్ స్పాట్) గా గుర్తించి,తేదీ 19/01/2025 నాడు మధ్యానం 12గంటలకు జహీరాబాద్ డి.ఎస్.పి అధ్వర్యంలో, జహీరాబాద్ పట్టణం సి.ఐ జహీరాబాద్ టౌన్ SI వారి సిబ్బంది తో కలిసి జహీరాబాద్ (మేఫిల్ హోటల్)వద్ద వాహనదారులకు మరియు గతంలో





జరిగిన రోడ్డు ప్రమాదాలలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తు,హెల్మెట్ ధరించకపోవడం, అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ మరియు సెల్?ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి మరణాలకు ప్రధాన కారణమవుతున్నాయని మరియు రోడ్డు ప్రమాదాల వల్ల ఎన్నో కుటుంబాలు వీధిన పడుతున్నాయని,కేవలం ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా 90 శాతం ప్రమాదాలను నివారించవచ్చని తెలియాజేసినారు.

# కంది కలెక్టర్ కార్యాలయం ముందు చేర్యాల రైతుల నిరసన

**సంగారెడ్డి జనవరి 19 తెలంగాణ పత్రిక న్యూస్....**

.కంది మండలం చేర్యాల గ్రామంలో ప్రభుత్వ అసైన్మెంట్ భూములను తీసుకోవాలని కోరుతూ రైతులు సోమారం కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ నుంచి బలవంతంగా భూములను లాక్కుంటుందని రైతుల ఆరోపించారు. కనీసం ఎకరానికి 2.50 కోట్ల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు అనంతరం వారు సమర్పించారు. చీరాల గ్రామంలో రైతులుకు చాలా ఇబ్బందిగా చేస్తున్నటువంటి ప్రభుత్వం. అసైన్మెంట్ భూములను పట్టగా మార్చాలి గాని అసైన్మెంట్ భూములను అమ్ముకుందామంటే కుదరదు. అందుకే అసిస్టెంట్ భూములను రైతులు ఆరోపించారు. ఎకరానికి 2.5





కోట్లు పరిహారం చెల్లించని ఆరోపించారు. తమ నుంచి బలవంతంగా భూములను లాక్ ఉంటుంది రైతులు ఆరోపించారు ఎకరానికి 2.5 కొంటే పరిహారం చేయాల్సింది డిమాండ్ చేశారు తమ వద్ద నుంచి అసైన్మెంట్ భూములను బలవంతంగా లాక్కుని రైతులు ఆరోపించారు అనంతరం రైతులు మాట్లాడుతూ ఎవ్వరూ ఏమి చేసుకున్న భూమి ఇచ్చేది లేదంటూ పరిహారాలు ఇస్తే మాకు డిమాండ్లు చేశావు అనంతరం. వారు ఎకరానికి 2.50 ఎంపీ ఓ ఓ లేదంటే మా భూమి తీసుకునే లేదు నేను ఇచ్చేది లేదు అన్నట్లు మాట్లాడినారు చేయాలని చేశారు అనంతరం వారు సమర్పించారు.

# పెద్దవాగు ప్రాజెక్టులో లక్ష రొయ్య పిల్లల విడుదల

**-మత్స్య సంపద అభివృద్ధి లక్ష్యంగా గ్రామపంచాయతీ ముందడుగు**

**అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 19, తెలంగాణ పత్రిక.**

అశ్వరావుపేట నియోజకవర్గం, మండలంలో, గుమ్మడివల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పెద్దవాగు ప్రాజెక్టులో మత్స్య సంపదను పెంపొందించడంతో పాటు స్థానిక మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో లక్ష రొయ్య పిల్లలను విడుదల చేసే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మ రాంబాబు పాల్గొన్నారు. దీనిలో భాగంగా గుమ్మడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పాయం శ్రీదేవి, కోయరంగాపురం పంచాయతీ సర్పంచ్ చిన్న గంగమ్మ హాజరై రొయ్య పిల్లలను ప్రాజెక్టులో వదిలారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పెద్దవాగు ప్రాజెక్టు ద్వారా మత్స్య సంపద అభివృద్ధి చెందడంతో పాటు గ్రామాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న మత్స్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్.కే. బాబా, కోయరంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు అర్జున్, గుమ్మడిపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి, శివరాసి సురేష్, ఎస్.కే. యాకుబ్, భాస్కరరావు, నక్కనబోయిన సత్యనారాయణ, గోలి రమేష్ రెడ్డి, మడకం భీముడు, అప్పారావు, శంకరం



తో పాటు సొసైటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెద్దవాగు ప్రాజెక్టులో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామాల్లో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి దోహదపడుతుందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# కొత్తపల్లిలో ముగిసిన కె.పి.సి. ఎల్. క్రికెట్ టోర్నమెంట్

**-విజేతగా వర్ని (వడ్డేపల్లి) టీం**

**కోటగిరి తెలంగాణ పత్రిక 19.**

కోటగిరి మండలంలోని కొత్తపల్లి క్యాంపులో కె.పి.సి.ఎల్. క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రామకృష్ణ గోవర్ధన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో టోర్నమెంట్ ను నిర్వహించారు.ఈ టోర్నమెంట్ నందు కే.పి.సి.ఎల్. కొత్తపల్లి ఛాంపియన్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కప్పును కోటగిరి ఎస్సై సునీల్ విద్యుత్ శాఖ ఏఈ బుచ్చిబాబు విజేతగా నిలిచిన వర్ని టీంకు 22, వేల 222 రూపాయలతో పాటు కప్పును అందజేశారు. రెండవ బహుమతి రన్నర్ గా కొత్తపల్లి తాండ కు 11 వేల 111/- రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు ఆడడంతో శారీరకంగా ఉల్లాసంగా ఉంటూ జ్ఞాపకశక్తినిపెంపొందించుకోవడానికిదోహదపడతాయ న్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులు ఎక్కువగా ఉంటారని వారి నైపుణ్యత చాటి చెప్పే విధంగా క్రీడలలో యువకులు పాల్గొని క్రీడలను ఉత్తేజ పరచుటకు ఉపయోగపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గన్నారం సర్పంచ్ దేగాం హన్మంతు గ్రామ పెద్దలు చంద్రగిరి పాపిరెడ్డి పుప్పల సాయిలు మూలే రమణారెడ్డి వెనుతుర్ల కొండారెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ మాజీ సొసైటీ డైరెక్టర్ లు గడ్డం అశోక్ రెడ్డి పులిచర్ల లక్ష్మారెడ్డి



చాగం కృష్ణారెడ్డి దేవుని గుట్ట మాజీ ఉపసర్పంచ్ మద్దినేని చలపతిరావు వార్డ్ మెంబర్ పులిచర్ల అప్పిరెడ్డి కోటగిరి సతీష్ కుమార్ యువ నాయకుడు పులిచర్ల అశోక్ రెడ్డి నిర్వాహకులు ఉదయ్ కిరణ్ గోవర్ధన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న జిలెటిన్ స్టిక్స్ ముగ్గురి అరెస్ట్

**-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి , జనవరి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



అక్రమంగా తరలిస్తున్న జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు కామారెడ్డి జిల్లాఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. రామారెడ్డి మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో ఓ బైక్పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. దాంతో వారిని వెంబడించి పట్టుకుని విచారించగా ఎటువంటి అనుమతి లేని జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, వైర్లను తరలిస్తున్నట్టుగా గుర్తించారు. నిజామాబాద్ జిల్లా నందిపేటకు చెందిన వారిగుప్పల నరసింహులు అనే వ్యక్తి నుంచి నివాస ప్రాంతాల మధ్య ఉన్న బండరాల్లో పేల్చేందుకు తీసుకెళు న్నట్లుగా విచారణలో తేలింది దీంతో పేలుడు పదార్థాలు తరలిస్తున్న కామారెడ్డి మండలం గ్రామానికి చెందిన రాజ్ ఛత్తీస్గఢ్ రాష్ట్ర శీ చౌకీ పనర్వాణి గ్రామానికి చెందిన శేషులల్లాము అరెస్టు చేశారు. నేను పదార్థాలు విక్రయించిన వ్యక్తి వద్ద 5000 పైగా ఉన్న జెనరల్ స్టిక్స్ ఉన్న మ్యాగజిన్ లభించిందని వాటి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్పీ తెలిపారు అరెస్టు చేసిన ఇద్దరు వ్యక్తుల వద్ద 50 ఎలిటల్ స్టిక్స్ ఆరు డిటర్ లెటర్లు 52 మీటర్ల వైరు ఒక బైక్ మొబైల్ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు చేయించిన వ్యక్తి నర్సింలు వద్ద 20 జిలటన్ స్టిక్స్ నాలుగు డీజిల్ లెటర్లు ఐదు మీటర్ల వైర్ లాక్ బుక్స్ మొబైల్ స్వాధీనం చేసుకుందామని వివరించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సుభాష్ రెడ్డి



**కామారెడ్డి, జనవరి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాబీబీపేట్ మండలం తుజాల్పూర్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పరికి సూర్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్తసుభాష్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. అలాగే ఇటీవల కన్ను ఆపరేషన్ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బీబీపేట్ గ్రామానికి చెందిన ఎంబరి గంగాధర్ ను సుభాష్ రెడ్డి కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవునిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్యంతో ఉన్నారని తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. లింగుపల్లి గ్రామానికి చెందిన బికనూరు తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను సుభాష్ రెడ్డి ఓదార్చి సానుభూతి తెలిపారు. ఫరిద్?పేట గ్రామానికి చెందిన వెంకట్రాజు గౌడ్ (ప్రస్తుత రామాయంపేట సీఐ) తండ్రి ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సుభాష్ రెడ్డి తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి , జనగామ గ్రామ సర్పంచ్, బిబిపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్, బిబిపేట మండలం మాజీ వైస్ ఎంపీపీ కప్పెర రవీందర్ రెడ్డి, తుజాల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్, బిబిపెట్ గ్రామానికి చెందిన సాయి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**కామారెడ్డి ,జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమాచార రక్షణ కమిటీ బీబీపేట మండల అధ్యక్షులు కొంగరి నాంపల్లి, కార్యదర్శి పండ్ల హనుమంతు, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగపరమైన చట్టాలను గౌరవించి తీరాలని,చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు. ప్రతి ఒక్క శాఖలోనూ ఉన్న సమాచారాన్ని ప్రతి పౌరుడు తెలుసుకునే హక్కు ఈ చట్టం ద్వారా ఉందని ప్రజలకు ఉద్బోధించారు. త్వరలోనే బీబీపేట మండలంలో అనేక సేవా కార్యక్రమాలు,ఉచిత అవగాహన సదస్సులు, నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం 2026 ఆర్ టి ఐ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆవిష్కరించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అధ్యక్షులు నాంపల్లి మాట్లాడుతూ చట్టాలను చేతుల్లోకి తీసుకోరాదని, అవినీతి అంతానికి ప్రజలు సహకరించాలని వారు ప్రజలను కోరారు. ఆర్ టి ఐ అవినీతి అంతానికి ఎల్లవేళలా కృషి చేస్తుందని సామాన్యునికి సైతం అందుబాటులో ఉండి సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన వారిని ఎంతటి వారినైనా చట్టపరమైనటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలకు కావలసిన సమాచారాన్ని ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్భయంగా నిస్వార్ధంగా తెలుసుకోవచ్చని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతన కురుమ సర్పంచులను ఘనంగా సన్మానించడం జరిగింది

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్: జనవరి 19:న్యూస్-



రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు ఉప సర్పంచ్లుల సన్మాన సభ హైదరాబాద్ నాగోల్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాయికోడు మండలంలొ గెలుపొందిన కురుమ నాయకులను మరియు హులగేరా గ్రామ సర్పంచ్ గొల్ల నరసింహ ని మరియు గొల్ల శ్రీనివాస్, మిగతా నాయకులను అందరిని ఘనంగా సన్మానించారు. ఈ సభలో మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ , ప్రభుత్వం విప్ శ్రీ బిర్లా ఐలయ్య ఎమ్మెల్యే దశ్రీ ఎగ్గ మల్లేశం, శ్రీ క్యామ మల్లేశం సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ముఖ్య నాయకులు శ్రీ పుష్ప నాగేష్ ప్రత్యేక అతిథులు గా పాల్గొని కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు.

## దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు దమ్మన్నపేట్ విద్యార్థిని నందిని ఎంపిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 19




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పి హెచచవతీతీచస్) కు చెందిన 9వతరగతి విద్యార్థిని ఈరబోయిన నందిని ప్రతిష్ఠాత్మకమైన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికై పాఠశాలకే కాకుండా జిల్లాకు గర్వకారణంగా నిలిచింది సంగారెడ్డి జిల్లా, కొల్లూరులోని గాడియన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఈనెల 19 నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో నందిని,గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ మార్గదర్శనంలో తయారు చేసిన వినూత్న ఆవిష్కరణ "స్మార్ట్ రోడ్ కోన్" ను ప్రదర్శించనుంది ట్రాఫిక్ సమస్యలు, వాహనాల వల్ల వచ్చే కాలుష్యం, వేసవిలో రోడ్లపై పెరిగే ఉష్ణోగ్రతలు వంటి సామాజిక సమస్యలకు పరిష్కారంగా ఈ స్మార్ట్ రోడ్ కోన్ రూపొందించబడింది తక్కువ నీటితో రోడ్డు ఉష్ణోగ్రతను తగ్గించడం, ట్రాఫిక్ నియంత్రణలో సహాయపడటం వంటి విశిష్ట లక్షణాలు ఈ ఆవిష్కరణలో ఉన్నాయి ఈ నెల 7, 8, 9 తేదీలలో కామారెడ్డిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో నందిని తన ప్రతిభను చాటుతూ ప్రథమ స్థానం సాధించి, దక్షిణ భారత స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల నుంచి వచ్చిన ఉత్తమ ఆవిష్కరణలతో పాటు నందిని తన ప్రాజెక్ట్?ను ప్రదర్శించనుంది గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఈ స్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గ్రామస్థులు నందినిని గైడ్ టీచర్ సంపత్ కుమార్?ను అభినందించడంతో పాటుగా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాదించవలిసినదిగా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారుద

## నేడే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత కంటి పరీక్ష శిబిరాలు

-గుమ్మడి ఫౌండేషన్ అనాధ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో.




కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 19.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని ఎక్లాస్ పూర్ (దుబ్బా) గుమ్మడి ఫౌండేషన్ (శౌరిష్ రాజ్ హోమ్) అనాధ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ హైదరాబాద్ వారిచే శిబిరాన్ని,, డాక్టర్ కె.వి.రెడ్డి మెమోరియల్ లైన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని మంగళ వారం బుదవారం రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారని గుమ్మడి ఆశ్రమం నీరడి మధు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిబిరాన్ని ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.

## యువ న్యాయవాది కొనకళ్ల అంకితకు ఘన సన్మానం

-విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుంది: సోయం వీరభద్రం

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 19, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం, అశ్వరావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన యువ న్యాయవాది కొనకళ్ల అంకిత ఇటీవల ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో విజయం సాధించిన సందర్భంగా అశ్వరావుపేట నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి (బీఆర్?ఎస్) నాయకులు సోయం వీరభద్రం ఆదివారం అంకిత స్వగృహం వద్ద ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోయం వీరభద్రం మాట్లాడుతూ, విద్య ద్వారానే సమాజంలో మంచి మర్యాద లభిస్తుందని పేర్కొంటూ, గ్రామానికి చెందిన అంకిత జాతీయ స్థాయి పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం హర్షణీయమన్నారు. న్యాయవాద వృత్తిలో



అంకిత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అంకిత తల్లిదండ్రులు కొనకళ్ల శ్రీనివాసరావు,విజయలక్ష్మి ను సత్కరించారు. అనంతరం అశ్వరావుపేట మండల బీఆర్?ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్నబాబు ని వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుమలకుంట గ్రామ పంచాయితీ నుంచి బీఆర్?ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమి చెందిన మాడి ముత్యాలరావు ని వారి నివాసంలో కలిసి, ఓటమికి గల కారణాలపై విశ్లేషించారు. రాజకీయాల్లో గెలుపు--ఓటములు సమానమేనని పేర్కొంటూ ఆయనకు మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్?ఎస్ నాయకులు బొల్లికొండ చెన్నారావు, జుజ్జురి సత్యనారాయణ, యువజన నాయకులు పానుగంటి చెన్నారావు, దాసరి రాజా, సిరి బత్తుల శ్రీనివాసరావు, కోర్సా జోగారావు, పోతురాజు, మోడియం పుల్లయ్య, కుర్సం వెంకటేష్, డెరంగుల చిన్నబాబు, రామకృష్ణ, మడకం ముత్యాలరావు, మధులత, మాడి సీత, అలాగే అశ్వరావుపేట నియోజకవర్గం యువ రాజకీయ నాయకులు వాడే వీరస్వామి తదితరులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గెలిచినా ఓడిన ప్రజల వెంటే మా ప్రయాణం

-అంబులెన్స్ కు స్వంత ఖర్చుతో మరమ్మత్తులు

భీమారం తెలంగాణ పత్రిక (జనవరి 19)

ఇటివలే జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు హామీలు ఇవ్వడం వాటిని నెరవేరుస్తానని ప్రతిజ్ఞలు చేయడం సర్వసాధారణ విషయం. జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రానికి కూడా సర్పంచిగా పోటీ చేసిన బద్ధం శ్యామల-రాఘవ రెడ్డి గెలిచిన ఓడిన మీ వెంటే ఉంటా అని కొన్ని అభివృద్ధి పనులకు హామీలు ఇవ్వడం కూడా జరిగింది.అందులో మొదటగా భీమారం మండల కేంద్రానికి ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ వారు నూతనంగా ఏర్పడిన భీమారం మండల కేంద్రం కు అంబులెన్స్ ను సమకూర్చడం జరిగింది.కొద్ది రోజులు బాగానే ప్రజలకు మెరుగైన వైద్యం కోసం చుట్టుపక్కల జగిత్యాల, కోరుట్ల, కరీంనగర్ కు అంబులెన్స్ ను వినియోగించుకున్నారు. దురదృష్టవసత్తు 2024 డిసెంబర్ 31న భీమరం మండల కేంద్రంలో ప్రమాదనికి గురై అంబులెన్సు పని చేయని స్థితిలో ఉన్న, కారణంగా గ్రామంలో అత్యవసర పరిస్థితుల్లో బాధితులను పట్టణాలకు తరలించడం ఇబ్బంది గా మారిందాని గమనించిన సర్పంచ్ అభ్యర్థి. బద్దం శ్యామల రాఘవరెడ్డి ఎన్నికల్లో ఓడినా నిరాశ చెందకుండా అంబులెన్స్ కు అయ్యే ప్రతి పైసా ఖర్చు




నేనే స్వతహాగా భరిస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది . ఇచ్చిన హామీని మరువకుండా దానిని బాగు చేయించడానికి కంకణం కట్టుకొని, సుమారు లక్ష రూపాయలు పెట్టి అంబులెన్స్ కు మరమ్మత్తులు చేపించడం జరిగింది.

**రఘువరెడ్డి మాట్లాడుతూ :**

ఎన్నికల్లో బరిలో నిలిచే ప్రతి ఒక్కరు కూడా తమ గెలుపు కోసం ఎన్నో హామీలు చెప్తూంటారు, కానీ మేము గెలిచినా ఓడిన మా వంతు ప్రయత్నం గా కన్నతల్లి లాంటి గ్రామానికి సేవ చేయాలనే సదుద్దేశంతో మాకు తోచిన సేవలను గ్రామానికి అందిస్తామని అన్నారు. ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చక పోవచ్చు కానీ మాతో అయినా ప్రతి పనిని ప్రజలకు చేస్తామని చెప్పారు. బద్దం శ్యామల రాఘవరెడ్డి ని, గ్రామ ప్రజలు, పలు కుల సంఘాలు, నాయకులు,అభిమానులు, యువకులు,ప్రతి ఒక్కరు అభినందిస్తూ ప్రశంసించారు.

## విద్యార్థుల్లో క్రీడాను వెలికితీసేందుకే సీఎం కప్

- ముధోల్ సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్

ముధోల్:జనవరి19(తెలంగాణ పత్రిక)



గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగివున్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సీఎం కప్ అని ముధోల్ సర్పంచ్ షబానా ఎజాజోద్దీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో రెండో ఎడిషన్ సీఎం కప్ పోటీలను సర్పంచ్ ప్రారంభించారు. ముధోల్, తరోడ క్లస్టర్ కు సంబంధించిన విద్యార్థులకు పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రతి ఏటా సీఎం కప్ ను నిర్వహిస్తున్నారన్నారు. దీంట్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరచిన వారికి నియోజకవర్గస్థాయి, జిల్లా స్థాయిలో, రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో పోటీలకు ఎంపిక చేసి వారిని ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకు వెళ్లడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రమణారెడ్డి, ఎంపీవో చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ కుసురు, పిఈటి మచ్చగిరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు అన్వర్ అలీ,అనూష,ఉప సర్పంచ్ లావణ్య సాయి,వార్డు సభ్యులు అఫ్రోజ్, అబ్బు,ధర్మపురి శ్రీనివాస్, విశ్వంబర్, జానీ ,విష్ణు,నాయకులు అనిల్,కోరి పోతన్న , ప్రవీణ్ దేశాయ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా ఆల్ ఇండియా మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన మత్స్య కార్మిక సంఘం



రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 19 తెలంగాణ పత్రిక.

ఈనెల 25 న హైదరాబాద్ లో జరగబోయే ఐద్వా ఆల్ ఇండియా మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించిన మత్స్య కార్మిక సంఘం ఆవిష్కరించారు. గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా, మేడ్చల్, మల్కాజ్గిరి, రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగర వృత్తిదారుల సంఘం ఆఫీస్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఉన్న మహిళలందరూ ఈ ఐద్వా ఆల్ ఇండియా మహాసభల బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, వరలక్ష్మి మత్స్య కార్మిక సంఘం మూడు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు గాండ్ల అమరావతి, బక్కి బాలమణి, నీరటి అనురాధ, ఉపాధ్యక్షురాలు టీ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్... అభినందిస్తున్న స్థానికులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటలో ఆదివారం రోజున శ్రీ వీరాంజనేయ స్వామి జాతరలో గుర్తు తెలియని వారు పర్సు పోగొట్టుకోగా అట్టి పర్సు ఆటో డ్రైవర్ ఎగదండి అశోక్ కు దొరికింది ఇట్టి విషయాన్ని అశోక్ ఆదర్శ ఆటో యూనియన్ అధ్యక్షులు ఇబాదుల్లా ఖాన్ ఉపాధ్యక్షులు గుడికాడి మహేష్ దృష్టికి తీసుకెళ్లగా వారు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పారు పోలీస్ సిబ్బంది పర్సు తనిఖీ చేయగా అందులో 5900 డబ్బులు రెడ్ కలర్ తాళం చెవులు ఉన్నట్లుగా గుర్తించారు నిజాయితీతో పర్సు అప్పజెప్పిన ఆటో డ్రైవర్ అశోక్ ని పోలీస్ సిబ్బంది అభినందించారు ఇప్పుడు ఈ సంఘటన సోషల్ మీడియాలో ఆటో డ్రైవర్ శభాష్ అంటు చక్కర్లు కొడుతున్నాయి



## దమ్మపేట నూతన తహసిల్దార్ రామ్ నరేష్ యాదవ్ ను కలిసిన యాదవ సంఘం నాయకులు

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 19

దమ్మపేట మండల నూతన తహసిల్దార్?గా బాధ్యతలు స్వీకరించిన రామ్ నరేష్ యాదవ్ ను సోమవారం యాదవ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు తహసిల్దార్?ను శాలువాతో సన్మానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. సమర్థుడైన అధికారిగా పేరున్న రామ్ నరేష్ యాదవ్ దమ్మపేట మండలానికి రావడం సంతోషకరమని, వారి హయాంలో భూ సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు త్వరితగతిన అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మండల అభివృద్ధికి మరియు పరిపాలన పరంగా అధికారులకు తమ సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. తమను కలిసిన నాయకులకు తహసిల్దార్ రామ్ నరేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ, నిబంధనల ప్రకారం ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనుబోయిన శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి నూనె నాగ శ్రీనివాస్ యాదవ్ మాజీ జడ్పీటీసీ దొడ్డకుల రాజేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు



యారగోర్ల రాధాకృష్ణ, రాసురి వేణు, సాయిల నర్సి, అడ్వకేట్ భవాని కృష్ణ యాదవ్,తాళ్ళ శంకర్ యాదవ్, పాకనాటి శ్రీనివాస్ యాదవ్, సుబ్బారావు, కొప్పుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు





-సమ్మక్క-సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలి
-ధర్మారం ఎంపిడిఓ కార్యాలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 19 ( తెలంగాణ పత్రిక)

ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ధర్మారం మండలంలో పర్యటించి ఎంపిడిఓ కార్యాలయంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దొంగతుర్తి గ్రామానికి 11 వేల భక్తులు, బోట్ల వనపర్తి గ్రామానికి 9 వేల మంది భక్తులు, నంది మేడారం కు 6 వేల మంది భక్తులు , ధర్మారం కు 5 వేల మంది భక్తులు, కటికనపల్లి కు 10 వేల మంది భక్తులు, కొత్తూరు కు 6 వేల మంది భక్తులు, ఎర్ర గుట్టపల్లి కు 8 వేల మంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతర కోసం వస్తారని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అంచనాలు తయారు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ నుంచి 272 కోట్ల రూపాయలు కేటాయించి మేడారంలో శాశ్వత నిర్మాణాలు చేశారని మంత్రి తెలిపారు. మేడారంలో క్యాబినెట్ సమావేశాన్ని కూడా ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. ధర్మారం మండలంలో సమ్మక్క సారలమ్మ జాతర జరిగే గ్రామాలకు 4 పంచాయతీ కార్యదర్శులను ఇంచార్జి గా నియమించడం జరిగిందన్నారు. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 3 వరకు జాతరకు భక్తుల తాకిడి అధికంగా ఉంటుందన్నారు. జాతర సందర్భంగా గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, అక్కడ ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే సంబంధిత మండల పంచాయతీ అధికారి దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు. గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర వద్ద గద్దల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్.డి.ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు వెంటనే నిధులు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. 2 సంవత్సరాలకు ఒకసారి జరిగే జాతరకు మండలం లోని ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా వచ్చే అవకాశం ఉంటుందని, స్థానిక ప్రజా ప్రతినిధులు, జాతర నిర్వహణ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అధికారులు అవసరం ఏర్పాట్లు చేయాలన్నారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,**

ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు అవసరమైన ఏర్పాట్ల కట్టుదిట్టంగా పూర్తి చేయాలని అన్నారు. జాతరకు తక్కువ సమయం ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకు ముందు మంత్రి ధర్మారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ గద్దెలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, తహసిల్దార్ డి. శ్రీనివాస్, ఎంపిడిఓ వేముల సుమలత , సంబంధించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమం





-పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 19

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచులుగా ఎన్నికైన ప్రతిఒక్కరూ సువర్ణవకాశంగా భావించి సుపరిపాలన అందించి గ్రామాలను అభివృద్ధి పరుస్తూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కోరారు. వచ్చే ఐదేళ్లలో పాలనపరంగా అభివృద్ధి, పరిపాలన అంశాల్లో మీ మార్క్ ఉండేలా భవిష్యత్తులో మీ పేరు చిరస్థాయిగా ఉండేలా గ్రామాలను అభివృద్ధి పరచాలని సూచించారు. పంచాయతీ పాలనలో వచ్చిన మార్పులను సర్పంచు లు అర్థం చేసుకోవాలని అన్నారు. కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీలకు చేరుతాయని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులు,పన్నులు ముఖ్యంగా గ్రామాలను అభివృద్ధి పరచలంటే పాలనపరంగా ఏం కావాలో ఏ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. శిక్షణ కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో హాజరయ్యి శిక్షణ పొందిన నిపుణుల సమక్షంలో కూలంకషంగా శిక్షణ పొందాలన్నారు.పన్నుల వసూలు, ఇతర ఆదాయ మార్గాలు,బడ్జెట్ రూప కల్పన,పంచాయతీలో పాలన వ్యవహారాలు, పారిశుధ్య నిర్వహణ, గ్రీన్ బడ్జెట్ తదితర అంశాల సంబంధించి 5 రోజులపాటు సర్పంచ్ లకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వచ్చిన మార్పులను కూడా సర్పంచ్ లు గమనించాలని వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటూ పంచాయతీ అభివృద్ధికి నిధులు ఎలా సమకూర్చుకోవాలి,గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, గ్రామంలో నూతన నిర్మాణాలకు,లే ఔట్ లకు అనుమతుల మంజూరుకు పాటించాల్సిన నియమ నిబంధనలు వంటి అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీలలో మంచి ప్రతిభ కనబరిచే గ్రామాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని, సదరు నిధులు మన గ్రామాలకు వచ్చే విధంగా అవసరమైన మార్పులు తీసుకుని వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలు తప్పనిసరిగా ఎంబీ రికార్డులలో నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు.గ్రామ పంచాయతీ అభివృద్ధి పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలు, బిల్లుల నమోదు , చెల్లింపుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ నమోదు చేయడం పై అవగాహన పెంచుకొని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు చీరల పంపిణీ



-మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

తెలంగాణ పత్రిక దమ్మపేట జనవరి 19

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘం కార్యక్రమంలో భాగంగా సోమవారం ముష్టిబండ గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రావుగంగాధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ సిద్ధినరాధా చలపతిరావు, ఉప సర్పంచ్ కూకలకుంట కోనేశ్వరావు, గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కే. సుకుర్, ప్రధాన కార్యదర్శి జేపీ, దమ్మపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బుద్ధ రాజు పాల్గొని ముష్టిబండ గ్రామ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం అవుతున్నారని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల్లో స్వయం ఉపాధి, పొదుపు, నాయకత్వ లక్షణాలు పెంపొందుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముష్టిబండ కాంగ్రెస్ నాయకులు జె. ప్రశాంత్, చిన్నంశెట్టి నగేష్, ఎస్.కే. షాకీర్, ఉప్పు సత్యనారాయణ, ఉప్పు సుబ్బారావు, జగన్నాథపు శ్రీనివాసరావు గార్లతో పాటు ముష్టిబండ గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలకు మోసం చేసిన కాంగ్రెస్‌కు బాకీ కార్డులే సమాధానం

-మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి

సదాశివపేట, జనవరి 19, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట పట్టణంలో నిర్వహించిన బి ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ ఎన్నికల అబ్జర్వర్, మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు. మహిళలకు పెన్షన్లు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వికలాంగులకు పెన్షన్ అమలు చేయలేదన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, ఆటో కార్మికులకు ఉపాధి కోల్పోయిందని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీ అందించిన బాకీ కార్డులను ప్రతి ఇంటికి చేరవేయాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న ఎన్నికల్లో ప్రజల మద్దతుతో బి ఆర్ ఎస్ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శివరాజ్ పాటిల్, వైస్ చైర్మన్ చింతా గోపాల్, చింత సాయినాథ్, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉపాధి పని కల్పించాలని వినతిపత్రం అందజేత




గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామంలో ఉపాధి హామీ పని లేక కూలీలు పక్క గ్రామం దమ్మన్నపేటకు పనులకు వెళ్ళుతూ పనిచేయడం జరుగుతుందని ఉపాధి హామీ ఏపీఎం అరుణ టెక్నికల్ అసిస్టెంట్ కు ముస్తఫానగర్ మాజీ వార్డు మెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ మాజీ వార్డ్ సభ్యులు కొక్కు ఎంకటి లు వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ మా గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టి మా కుటుంబాలని ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో శివంది మల్లయ్య శివరాత్రి రాజు రాపల్లి మల్లవ్వ శివంది రాములు బోదాసు రాజయ్య షేర్ పల్లి ఎల్లమ్మ శివంది పద్మ తోపాటు కూలీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 19



కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో కలిసి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమం




తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 19

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ పరిధిలో డెక్కన్ టోల్వేస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా డ్రైవర్లకు రాత్రి సమయంలో నిద్ర రాకుండా ఉండడానికి నీటితో మొహం శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టారు సరుకుల రవాణా నిత్యవసర వస్తువుల రవాణా ఎక్కువగా రాత్రి సమయంలో చేస్తారు నిద్ర మత్తులో వాహనం నడపడం వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి కాబట్టీ ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండడానికి డ్రైవర్లకు నీటితో మొహం శుభ్రం చేసుకోవడానికి కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో రూట్ పెట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు మరియు కరపత్రాల పంపిణీని నిర్వహించింది

## పేద రైతుల భూములు లాక్కుంటే ఊరుకునే ప్రసక్తే లేదు

.. పట్లోళ్ల కార్తిక రెడ్డి.

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 19 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి శంషాబాద్ మండలం, మల్కారం గ్రామంలో రేడియల్ రింగ్ రోడ్ శంషాబాద్ నుండి కొడంగల్ రోడ్ వైడింగ్ లో భూములు కోల్పోతున్న రైతులు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో వారికి మద్దతుగా రాజేంద్ర నగర్ నియోజకవర్గం బిఆరచవతీతీచస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొని వారికి మద్దతు ప్రకటించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో పేదల కు నష్టం జరుగుతుందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా హైదరాబాదులో ఉన్న పేదవారి ఇండ్లను హైడ్రా మూసి పేరుతో కూల్చివేసి పేదలకు తీవ్ర నష్టం చేశాడని తీవ్రంగా మండిపడ్డారు. కొత్తగా శంషాబాద్ నుండి కొడంగల్ వరకు వేయనున్న రింగ్ రోడ్డు లో పేద రైతుల భూములను లాక్కొని రోడ్డు వేయడం పట్ల అయిన తీవ్రంగా విమర్శించారు. అడ్డుకుంటామని హెచ్చరించారు. పేద రైతుల భూములను లాక్కొని రోడ్డు వేయాల్సిన అవసరం లేదన్నారు. ఉన్న రోడ్డుని డెవలప్ చేసి వాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యవసాయ పొలాలపై రైతులు ఆధారపడి జీవనం కొనసాగిస్తుండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారి పొట్ట కొట్టి వారి భూములు లాక్కొని రోడ్డు వేయడం అంత మంచిది కాదన్నారు. రైతులకు నష్టం జరిగే విధంగా చర్యలు చేపడితే ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వడ్డీ లేని రుణాలతో మహిళలకు భరోసా







పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణపత్రిక)ప్రతినిధిపున్నంారయ్య

మహిళల ఆర్థిక సాధికారతే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని బీఆర్ ఫంక్షన్ హాల్?లో సోమవారం తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) మరియు తొర్రూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల సబ్సిడీ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి కుటుంబాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, సబ్సిడీలు అందిస్తూ వారి జీవితాల్లో భరోసా కల్పిస్తోందన్నారు. ప్రత్యేకంగా తొర్రూరు పట్టణానికి చెందిన 114 స్వయం సహాయక సంఘాలకు రూ.22,30,982 విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులైన మహిళలకు అందజేశారు. ఈ రుణాలను సద్వినియోగం చేసుకుని చిన్న వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలు ప్రారంభించి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆమె సూచించారు. మహిళలు సంఘటితంగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని, స్వయం సహాయక సంఘాలు సామాజిక మార్పుకు శక్తివంతమైన వేదికలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్?డీఏ అధికారి, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మెప్మా అధికారులు, తొర్రూరు పురపాలక సంఘ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## PDSU రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

-బోధన్ లో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన PDSU నాయకులు

తెలంగాణ దినపత్రిక జనవరి 19. బోధన్ మండలం.



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (ాణాఖ) 23వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈ నెల 23,24,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా మహాసభల పోస్టర్లను బోధన్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ాణాఖ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కర్క గణేష్, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అనిల్ కుమార్, లు మాట్లాడుతూ.ఉస్మానియా యూనివర్సిటీ లో విప్లవ విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి స్థాపించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ాణాఖ ఆనాటి నుండి జార్జిరెడ్డి వేసిన బాటలో బోధన్ ఎత్తొండ గ్రామ,వాసి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ వారి దారిలో చేరాలు, కోల శంకరన్న,రంగవల్లి ఇలా ఎందరో వీరులు విద్యార్థి హక్కుల కోసం పోరాడి చివరికి వారి ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా వదిలారన్నారు. ఆనాటి నుండి ఉస్మానియా యూనివర్సిటీలల్లో విద్యాలయాల్లోమొదలైన విద్యార్థి ఉద్యమం నేటి వరకు అనేక పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొని విద్యార్థుల హక్కుల కోసం పోరాడి నేటికీ 23వ మహాసభ జరుపు కుంటుందన్నారు. సమసమాజం కోసం, శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని విద్యార్థులు, మేధావులు , ప్రజాస్వామిక వాదులు ప్రగతిశీల భావాలు కలిగిన ప్రతి ఒక్కరు ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. 23వ తేదీన ఖమ్మం జిల్లా నడివోడ్డున భారీ విద్యార్థి ప్రదర్శన ఉంటుందని 24, 25 తేదీలలో విద్యార్థులకు క్లాసులు మరియు ప్రతినిధుల సభ ఉంటుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గణేష్, కోశాధికారి అయాన్, నాయకులు సృజన, అంజలి,శ్రావణి,రాజేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన 36వ మైత్రి క్రికెట్ కప్ పోటీలు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 19 తెలంగాణ పత్రిక






నేటి తరం యువత క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్రికెట్ అభివృద్ధికి మైత్రి క్రికెట్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 36వ మైత్రి క్రికెట్ ట్రోఫీని సోమవారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..దశాబ్దాల చరిత్ర కలిగిన మైత్రి మైదానాన్ని క్రీడారంగానికి కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం 7 కోట్ల 50 లక్షల రూపాయలతో ఆధునిక వసతులతో మైదానాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గత 36 సంవత్సరాలుగా ప్రతి ఏటా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న ఘనత మైత్రి క్రికెట్ క్లబ్ కి దక్కిందని తెలిపారు. నియోజకవర్గంలో క్రీడల పైన ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన చేస్తున్న క్రీడాకారులకు. అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పారిశ్రామికవేత్తలు కే. సత్యనారాయణరెడ్డి, సి. సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత రెడ్డి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, ఇక్బాల్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, వెంకటేష్, ఎల్లయ్య, గిరి, సంజీవ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వికాస తరంగిణి మహిళా ఆరోగ్య వికాస్ సేవలు అభినందనీయం

-సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

మునగాల: జనవరి 19 (తెలంగాణ పత్రిక)



మునగాల మండలం నర్సింహాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో కోదాడ మహిళా వికాస్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ముఖ్యమైన ఆరోగ్య సమస్యలు గర్భాశయ ముఖద్వారా మరియు రొమ్ము పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామానికి చెందిన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వికాస తరంగణి వారు ప్రత్యేక ప్రార్థనలు చేసి తదుపరి నరసింహాపురం గ్రామంతో పాటు ఆకుపాముల, కోదండ రామాపురం, రామాపురం ( కె ) సర్పంచులు వేమూరి సత్యనారాయణ, విలాస కవి, వసుంధర రమేష్ రాజు, బొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి, వేమూరి సతీష్ లతో పాటు వికాస తరంగిణి కార్యకర్తలతో కలిసి మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచి వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి కోదాడ శాఖ అనుబంధ మహిళా ఆరోగ్య వికాస్ ద్వారా ఇలా మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. తగు సూచనలు సలహాలు ఇచ్చి వారికి అవసరమైన మందులు ఇవ్వడం ఎంతో అభినందనీయమని కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని వారు బాగుంటేనే గ్రామం రాష్ట్రం దేశం బాగుంటాయని. ప్రతి మహిళ ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని. ఆర్థికంగా వెనుకబడిన. కుటుంబాలకు ముందస్తుగా ఇలాంటి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి. అండగా నిలవడం. ఎంతో సంతోషమని. అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా మహిళలు. ఈ వైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులను ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి రెడ్డబోయిన ప్రశాంత్,పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వికాస తరంగిణి చీఫ్ కో ఆర్డినేటర్ కోదాటి గురవయ్య, డాక్టర్లు మాధవి, రసజ్ఞ రెడ్డి, మహిళ కార్యకర్త గుండా లక్ష్మి నాగమణి, సుశీల పుష్పావతి, కోటేశ్వరరావు చంద్రయ్య, ఆలయ ప్రధాన అర్చకులు ముదుంబై శేషాచార్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# వెలిచాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన ఇద్దరు మాజీ కార్పొరేటర్లు

- మేయర్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ముందుకు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్,జనవరి19(తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల వేళ బీఆరఎస్ కు భారీ షాక్ తగిలింది ఆ పార్టీ నుంచి ఇద్దరు మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తపల్లి ప్రజా కార్యాలయంలో బీఆరఎస్ మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదదిమురళి (56వ డివిజన్) పెద్దపల్లి రజనీ రవీందర్ (45వ డివిజన్) వెలిచాల రాజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాజీ కార్పొరేటర్లు గూడూరి శారదా మురళి పెద్దపెల్లి రజిని రవీందర్ లకు అభినందనలు తెలిపారు. అనంతరం రాజేందర్రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధిస్తుందని తెలిపారు. మేయర్ పీఠాన్ని దక్కించుకొని కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆరఎస్ పరిస్థితి రోజురోజుకు దిగజారి పోతున్నదని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికలకు ముందే నామారూపాలు లేకుండా పోవడం ఖాయమన్నారు. బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు భారీగా సాగుతున్నాయని రాజేందర్ రావు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయం ఖాయమని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని ప్రజలంతా భావిస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. మాజీ కార్పొరేటర్లు గూడూరు శారద మురళి, పెద్దపల్లి రజినీ రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాజేందర్రావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి నిరంతరం పాటు పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం,నగర కాంగ్రెస్ అధికార ప్రతినిధి నాయకులు పోరండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్, గాలిపల్లి కుమారు తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ ప్రారంభం

-గ్రామాల అభివృద్ధి లో సర్పంచ్ ల పాత్ర కీలకం
-టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి జనవరి తెలంగాణ పత్రిక....

ప్రభుత్వ కార్యక్రమాలకు సర్పంచులే స్వయంగా హాజరు కావాలి ... అదనపు కలెక్టర్ మాధురి, సోమవారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం, ప్రజా న్యాయవ్యవస్థలో ప్రజాప్రతినిధుల పాత్ర, పంచాయతీరాజ్ చట్టంలోని కీలక అంశాలపై సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ... గ్రామాల్లో అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలంటే సర్పంచ్?లు బాధ్యతాయుతంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. సర్పంచ్?లు సమర్థంగా పనిచేస్తే గ్రామాలకు మంచి పేరు వస్తుందని, పంచాయతీ రాజ్ చట్టం ద్వారా సర్పంచ్?లకు కల్పించిన అధికారాలు, విధులను క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్, తాగునీటి సరఫరా వంటి ముఖ్య అంశాల్లో సర్పంచ్?లు చురుకుగా వ్యవహరించాలి అని పేర్కొన్నారు. ప్రతి గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం, పంచాయతీ రాజ్ చట్టంలోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై అవగాహన కల్పించడం సర్పంచ్?ల ప్రధాన బాధ్యత అని చెప్పారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) మాధురి మాట్లాడుతూ ... గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి మూలమని తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా సర్పంచులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు సర్పంచులు స్వయంగా మాత్రమే హాజరుకావాలని, వాటిని ఇతరులకు అప్పగించరాదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ ప్రాథమిక విధులు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, మొక్కల పెంపకం, ప్రజారోగ్యం, గ్రామ కార్యదర్శుల బాధ్యతలపై వివరించారు. గ్రామ అవసరాలను గుర్తించి, గ్రామపంచాయతీ స్థాయిలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని క్రమపద్ధతిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ తమ స్వంత అభివృద్ధి ప్రణాళికను రూపొందించి, నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ఆదర్శ గ్రామాల దిశగా అడుగులు వేయాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 613 మంది సర్పంచులకు శిక్షణ ఇవ్వనున్నట్లు, ఒక్కో బ్యాచ్?కు 100 మందికి శిక్షణ అందిస్తామని జడ్పీ సీఈవో, జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఈరోజు నుంచి మార్చ్ 8వ తేదీ వరకు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.





# కబ్జాల నుంచి పార్కు స్థలాలను కాపాడండి

-భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం
-జిల్లా అదనపు కలెక్టర్కు వినతి పత్రం అందజేత

యాచారం జనవరి 19 ( తెలంగాణ పత్రిక ):-

రంగారెడ్డి జిల్లా,యాచారం మండలం,తమ్మలోనిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పంచాయతీ,డిటీసీపీ లేఅవుట్లలో ఉన్న పార్కు స్థలాలు అక్రమ కబ్జాలకు గురవుతున్నాయని తెలంగాణ భూముల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రధాన హైవే రోడ్డుకు సమీపంలో ఉన్న లేఅవుట్లలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో,కొందరు ప్రైవేట్ వ్యక్తులు నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వానికి కేటాయించిన పార్కు స్థలాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.ఇలాంటి అక్రమ కబ్జాల వల్ల ప్రజా ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని,భవిష్యత్ తరాలకు అవసరమైన ఓపెన్ స్పేస్?లు నశించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.కావున గ్రామ పంచాయతీకి కేటాయించిన పార్కు స్థలాలలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని,సరిహద్దులు స్పష్టంగా గుర్తించి అక్రమ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్?ను కోరారు.



# నూతన సర్పంచ్‌లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతి నిధిజనవరి 19 తెలంగాణ పత్రిక

కొత్తగా ఎన్నికైన సర్పంచ్?లు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం బాసర ఐఐఐటీ సమావేశ హాల్లో నూతనంగా ఎన్నికైన భైంసా, లోకేశ్వరం మండలాల సర్పంచ్?లకు నిర్వహించిన శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవి అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లు పంచాయతీరాజ్ చట్టం, సర్పంచ్ విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సర్పంచ్?లు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సర్పంచ్?లు నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించేలా చూడాలని సూచించారు. సర్పంచ్?లకు అవసరమైన సంపూర్ణ సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. శిక్షణ తరగతుల్లో అధికారులు తెలియజేసే అంశాలను శ్రద్ధగా విని, తమ విధులపై మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్?లను వారి విధులు, బాధ్యతలపై ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, శిక్షణ తరగతుల రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపీఓ తిరుపతి రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులు ప్రారంభం



ముధోల్:జనవరి19(తెలంగాణ పత్రిక)

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. మండలంలోని అష్ట గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద వివిధ అభివృద్ధి పనులు, నర్సరీ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో అర్హులైన వారికి పని కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతానన్నారు. మొక్కలను స్థానికంగానే నర్సరీలో పెంచే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురుగులసావిత్ర కోటయ్య, పంచాయతీ సెక్రటరీ గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేశ్వర్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ లావణ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేయాలి.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం.



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19/01/26

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈరోజు ఉదయం కలెక్టర్ గారి కార్యాలయంలో మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి చెందిన మాదిగ డాక్టర్ లావణ్య గత వారం ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ఆత్మహత్య చేసుకొని మరణించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనకు సంబంధించి డాక్టర్ లావణ్య తల్లిదండ్రులు ఆమె మృతికి కారణమైన సీనియర్ డాక్టర్ ప్రణయ్ తేజను కఠినంగా శిక్షించి ప్రభుత్వం నుండి వచ్చే బాధిత కుటుంబానికి అందించే నష్టపరిహారం తక్షణమే సహాయం అందించాలని కలెక్టర్ గారికి వినతి పత్రం ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మృతురాలి తండ్రి మనోహర్, తల్లి, కూతురు శిరీష , కొడుకు నవీన్ బాబు ఎమ్మార్పీఎస్ నాయకులు అశోక్ మాదిగ, ప్రజా సంఘ నాయకులు ఆశన్న, లక్ష్మన్న, బీసన్న, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కు సన్మానించిన విశ్రాంతి ఉద్యోగులు



కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 19.

కోటగిరి మండల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బర్ల మధుకర్ ను విశ్రాంతి ఉపాధ్యాయులు మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లను తినిపిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రభాకర్ జి. అశోక్ కృపాకర్ రావు డి. ప్రభాకర్ బర్ల సత్యనారాయణ జి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని సన్మానించిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు

లక్ష్మణ చాంద:- రిపోర్టర్జనవరి 19 తెలంగాణ పత్రిక



మండలానికి నూతన ఎస్సైగా నియమితులైన ఎస్. శ్రావణి ని లక్ష్మణ చాంద ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం రోజున ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. లా అండ్ ఆర్డర్ తో ప్రజలకు రక్షణ కల్పించి మండల ప్రజలకు నాణ్యమైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర మహేందర్, ఉపాధ్యక్షులు బిర్కుల రమేష్,గౌరవ అధ్యక్షులు సురకంటి ముత్యం రెడ్డి,పాత్రికేయులు రాజుల రఘు, బొజ్జ అశోక్, కుంటో ల్ల సాయన్న,ఈర్ల ముత్యం, మురళి,రాజేశ్వర్,సంతోష్,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


## ఆడ్తి దారుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు..



హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట స్థానిక ఆడ్తి దారుల భవనంలో అందరు సమావేశమై నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా పాకాల రవీందర్ రెడ్డి, అధ్యక్షునిగా ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మర్రి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుత్తి కుమార్, కోశాధికారిక రావికంటి సత్యనారాయణ, ముఖ్య సలహాదారునిగా కందాల తిరుపతి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఆడ్తి దారుల సంక్షేమానికి కృషి చేస్తున్నానని. అదేవిధంగా ఎల్లవేళలా వారి అందుబాటులో ఉంటూ వారి యొక్క క్షేమాలు చూసుకుంటానని అన్నారు. తనపై నమ్మకంతో నాలుగవసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, వొళ్ళల బాపుశట్టి, మామిడాల మనోహర్, పోల్సాని సంపత్ రావు, జనార్ధన్ రెడ్డి, రాకం రమేష్, కడారి రవి, ఎగితా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కి కొల్లి ఫౌండేషన్ పుస్తకాల వితరణ మరువలేనిది.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 19




జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు శాఖ గ్రంధాలయం ఇల్లందుకు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను రైటింగ్ పాడ్స్ వితరణగా ఇచ్చారు విద్యార్థిని విద్యార్థులు ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కాంపిటీటివ్ పరీక్షకు సంబంధించిన పుస్తకాలు కూడా వారు కోరి ఉన్నారు వారి కోరిక మేరకు చైర్మన్ పసుపులేటి వీరబాబు కొల్లి ఫౌండేషన్ వారికి తెలియజేశారు వారి కోరికను కాదనకుండా సహృదయంతో స్పందించిన కల్పన చౌదరి 15వేల విలువచేసే పోటీ పరీక్షకు సంబంధించిన పుస్తకాలను సోమవారం సాయంత్రం జిల్లా గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు జి మణి మృదుల కి అందజేశారు కల్పన మాట్లాడుతూ జీవితాంతం సేవా దృక్పథంతో నా జీవితాన్ని ఎంచుకున్నానని నా సాయశక్తుల పరిధిలో ఉన్నంతవరకు పోటీ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు తన వంతు సహాయం అందిస్తానని ఈ సహాయాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో ఉండాలని గ్రంథాలయాలకు మంచి పేరు తేవాలని కోరారు గ్రంథ పాలకురాలు మృదుల మాట్లాడుతూ అన్ని దానముల కన్నా విద్యా దానం చాలా గొప్పదని ఎన్నో విధాలుగా కొన్ని ఫౌండేషన్ వారు సహాయ సహకారాలను అందిస్తూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వెన్ను తట్టి ప్రోత్సహిస్తున్నందుకు వారికి గ్రంథాలయం తరుపున కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## శిథిలావస్థ భవనాల పరిశీలన



ముధోల్:జనవరి19(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను ఆర్ అండ్ బీ శాఖ ఏఈ విశాల్ సోమవారం పరిశీలించారు. దీంతో సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ తో కలిసి శిథిలావస్థ భవనాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదకరంగా ఉన్న భవనాలను గుర్తించి ఉన్నత అధికారులకు త్వరలో నివేదికను అందజేస్తానన్నారు. ప్రమాదకరంగా ఉన్న భవనాల పై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఏఈ వెంట ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య,పంచాయతీ కార్యదర్శి గంగాధర్ తో పాటు తదితరులు ఉన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి

**-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా:- ప్రతి నిధిజనవరి 19 తెలంగాణ పత్రిక

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.



ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సన్నద్ధతను సమీక్షిస్తూ ఉండాలని సూచించారు. ఇటీవలి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసినందుకు, ముఖ్యమంత్రి కార్యాలయం, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసిందని వివరించారు. సీఎం పర్యటన విజయవంతం చేసినందుకు అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి కలెక్టర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో శంకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/01/26

గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచ్?ల పాత్ర కీలకమని,ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సూచించారు. సోమవారం ఎర్రవల్లిలోని 10వ పోలీస్ బెటాలియన్?లో కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిపాలన, అభివృద్ధిపై శిక్షణలో భగంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ శాసనసభ్యులు విజయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, సర్పంచ్ పదవి అత్యంత ముఖ్యమైనదని, ప్రతి సర్పంచ్ అధికారులుతో సమన్వయం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ రోజు నుంచి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో సర్పంచ్?లు పంచాయతీ చట్టం 2018 ప్రకారం అన్ని నియమాలు, నిబంధనలను,విధులు,బడ్జెట్,15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు,ప్రభుత్వ పథకాల వినియోగం,అధికారులు సంప్రదింపు విధానం వంటి అంశాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం అత్యంత ముఖ్యమని తెలిపారు.



జిల్లాలో అక్షరాస్యత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.గత 10వ తరగతి పరీక్షల్లో 10 శాతం మెరుగుదల సాధించామని,డీఎంఎఫ్టీ నిధుల ద్వారా విద్యా వాలంటీర్లను నియమించామని తెలిపారు. సర్పంచ్ల సహకారంతో విద్యా రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. అంగన్?వాడీ కేంద్రాలను పర్యవేక్షించి,ఆరోగ్యం, పోషకాహారం,ప్రాథమిక విద్యకు బలమైన పునాదిగా మార్చాలని సూచించారు.నీతి ఆయోగ్?లో గట్టు మండలం వెనుకబడిన ప్రాంతంగా ఎంచుకు న్నప్పటికీ, చిత్తశుద్ధితో పనిచేసి ఐదో స్థానాన్ని సాధించి,ఒక కోటి రూపాయల ప్రైజ్ మనీ సాధించడం జరిగిందన్నారు. గ్రామంలో మార్పు ఒక రోజులో రాదు కాబట్టి,అభివృద్ధికి నిరంతర కృషి మరియు స్థిరమైన పని అవసరమని తెలిపారు.గ్రామాల్లో గుడిసె ఇల్లు లేకుండా ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వరకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఈ విధమైన రాష్ట్ర,కేంద్రప్రభుత్వ పథకాలు అర్హులైన గ్రామ ప్రజలకు పూర్తిగా చేరేలా సర్పంచ్?లు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజలను ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం సర్పంచ్ల బాధ్యత అని తెలిపారు.గ్రామస్థాయిలో జనన సర్టిఫికెట్లు,తాగునీటి



సరఫరా,మౌలిక వసతుల పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రతి వారంలో ఒక గంట సమయాన్ని సర్పంచ్?లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను త్వరగా పరిష్కరించేల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సర్పంచ్ ఆలోచనలో వచ్చిన మార్పు జిల్లా స్థాయిలో ఐదు లక్షల ప్రజలను ప్రభావితం చేసే శక్తి కలిగి ఉంటుందని తెలిపారు.ఈ ఐదు రోజుల శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకొని గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రతి సర్పంచ్ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల్ మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, డిప్యూటీ జెడ్పీ సీఈఓ నాగేంద్రం, డిపిఓ శ్రీకాంత్,బెటాలియన్ కమాండెంట్ జయరాజు, సర్పంచులు,ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.

# వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**-ప్రజా రవాణా డ్రైవర్లు, పత్రికా ప్రతినిధులకు కంటి ఆరోగ్యంపై అవగాహన**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 19,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం, చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం బస్ స్టాప్ సమీపంలో ఉన్న వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో కంటి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం మరియు ఉచిత కంటి పరీక్షలు ఘనంగా నిర్వహించారు. కంటి చూపు విలువను ప్రజలకు తెలియజేయడం, నిర్లక్ష్యం వల్ల కలిగే దృష్టి సమస్యలపై అప్రమత్తం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ తెలంగాణ మెడికల్ డైరెక్టర్ డా. రతన కుమార్, జనరల్ మేనేజర్ నవీన్, ఆపరేషన్ మేనేజర్స్ అభిలాష్, సందీప్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అన్న శాస్త్ర వాక్యాన్ని ఉటంకిస్తూ, మన శరీరంలోని అన్ని ఇంద్రియాలలో కంటికి ఉన్న ప్రాధాన్యత అపారమని అన్నారు. కంటి చూపు కోల్పోతే వ్యక్తి జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులు, కుటుంబంపై పడే ప్రభావాన్ని వివరించారు. ప్రత్యేకంగా వాహన డ్రైవర్లకు కంటి ఆరోగ్యం ఎంత ముఖ్యమో వారు






వివరించారు. రోజంతా వాహనం నడిపే ప్రజా రవాణా డ్రైవర్లు నిరంతరం కళ్లపై ఒత్తిడి పడే పరిస్థితుల్లో ఉంటారని, చిన్నపాటి దృష్టి లోపాలు కూడా రోడ్డు ప్రమాదాలకు దారితీయవచ్చని పేర్కొన్నారు. అందుకే డ్రైవర్లు తప్పనిసరిగా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ ఫిబ్రవరి 18వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం నికి నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, ప్రజా రవాణా వోల్వో బస్ డ్రైవర్లు, ఓలా, ఉబర్ ఆటో డ్రైవర్లు, అలాగే ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించే పత్రికా ప్రతినిధులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సదుపాయాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా కంటి సమస్యల లక్షణాలు, కంటి చూపు తగ్గే కారణాలు, డయాబెటిస్ వల్ల కంటిపై పడే ప్రభావం, మొబైల్ ఫోన్?లు మరియు కంప్యూటర్?ల అధిక వినియోగం వల్ల వచ్చే సమస్యలపై వైద్యులు వివరించారు. అలాగే కంటి జాగ్రత్తలు, సరైన ఆహార అలవాట్లు, సమయానికి వైద్య పరీక్షల అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు, వోల్వో డ్రైవర్లు, ఓలా, ఉబర్ ఆటో డ్రైవర్లు వంటి ప్రజా రవాణా డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు. వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమంనికి పాల్గొన్న వారు అభినందిస్తూ. ఇటువంటి కార్యక్రమాలు ఈనే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, డాక్టర్ రతన్ కుమార్,మియాపూర్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు, నవీన్, హెచ్ ఆర్, సందీప్, మేనేజర్, అభిలాష్, మేనేజర్, ప్రసాద్.పాల్గొన్నారు..

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం





**-పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం**
**-గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 19**

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 19-01-2026 నుండి 23-01-2026 వరకు, 03-02-2026 నుండి 07-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్?లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్?ఎస్?పీఎస్ (ఎనచవతీతీచస్పిఎస్) పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశు సంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్?రత్ వలి, ఏపీవో రంగ, ఎస్?బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/01/26**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గద్వాల పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు సూచనలను ఇచ్చారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా



ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించేందుకు గాను శాఖల వారీగా పరిమితితో కూడిన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బందికి ప్రాధాన్యతనిస్తూ పేర్లను ప్రతిపాదనల రూపంలో సిఫార్సు చేయాలని అధికారులకు సూచించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తిని చాటేలా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారికి సూచించారు. ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని డీఎంహెచచవతీతీచను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రోటోకాల్ ను పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అడిషనల్ ఎస్పీ శంకర్ నాయక్, ఆర్డీవో అలివేలు, కలెక్టరేట్ ఏ ఓ భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026 ప్రారంభం





**-ఆరు రాష్ట్రాల నుంచి బాల శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణలు**
**-223 ప్రాజెక్టులు, 40 సైన్స్ స్టాల్స్‌తో శాస్త్రీయ సందడి**

**పటాన్చెరు నియోజకవర్గం జనవరి 19 తెలంగాణ పత్రిక**

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ జీహెచ్?ఎంసీ పరిధిలోని కొల్లూరులో గల గాడియం ఇంటర్నేషనల్ స్కూల్?లో సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్--2026 (SISF--2026) సోమవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, TGSIIC చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సైన్స్ ఫెయిర్?కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరి నుంచి ఎంపికైన విద్యార్థులు భారీగా తరలివచ్చారు. బాల శాస్త్రవేత్తలు రూపొందించిన వినూత్న ఆవిష్కరణలతో స్కూల్ ప్రాంగణం శాస్త్రీయ వాతావరణంతో కళకళలాడింది. మొత్తం 223 శాస్త్రీయ ప్రాజెక్టులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 40 సైన్స్ స్టాల్స్ సందర్శకులను ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష పరిశోధనలు, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక సాంకేతికత, రోబోటిక్ టెక్నాలజీ అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్?లు దోహదపడతాయని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాలపై ఆసక్తి పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ జనవరి 23 వరకు కొనసాగనుంది. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాల మేధావులను ప్రోత్సహించాలని వారు కోరారు. ఎగ్జిబిట్ల వివరాలు (19-01-2026 నాటికి): ఆంధ్రప్రదేశ్ -- 34 కర్ణాటక -- 34 కేరళ -- 31 పుదుచ్చేరి -- 30 తమిళనాడు -- 35 తెలంగాణ -- 35 ఎన్జీవోలు -- 24 మొత్తం ఎగ్జిబిట్లు : 223

# కాంగ్రెస్ లో చేరిన తెలంగాణ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జెలమోని రవీందర్



**రంగారెడ్డి జనవరి 19(తెలంగాణ పత్రిక ):-**

రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో జెలమోని రవీందర్ తో పాటు మరో 150 మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై,పార్టీలో చేరినట్లు ఇబ్రహీంపట్నం మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు వందల కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని,రాష్ట్రంలోని ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,సన్న బియ్యం,సీఎం రిలీఫ్ ఫండ్స్ వంటి అనేక కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని,సర్వే ఆధారంగా అభ్యర్థులను నిర్ణయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గుర్నాథ్ రెడ్డి,మాజీ జడ్పిటిసి భూపతి గల్ల మహిపాల్,రాష్ట్ర నాయకులు ఈసీ చంద్రశేఖర్ గౌడ్,ముత్యాల రాజశేఖర్,ప్రశాంత్,మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఆనంద్ కుమార్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెర్కొని బాలరాజ్,జగన్,నీళ్ల భాను గౌడ్,ఈగల రాములు,ఇందిరాల రమేష్,బర్ల జగదీశ్వర్,ఆముదాల యాదగిరి,మైనార్టీ నాయకులు ఫిరోజ్,గౌస్,మునీర్,అశుభై,మహ్మద్ ఇమ్రాన్,అయ్యాన్ పటేల్,తోపాటు పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలు జెలమోని మాధవి,ముఖేష్,జయమ్మ,క్రాంతి, ఎండి జుబేదా,ఎండి సుమేవ, శాయిదా, జరీనా,అనీఫా, ఫిరోజా,అనీష్,షబానా,సమీనా,శంశీనా,గౌతమి తదితరులు ఉన్నారు.

# బిజెపి మండల శాఖ అధ్యక్షుడు మల్యాల మారుతి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ పంపిణీ



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జనవరి 19**

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కథలాపూర్ బీజేపీ మండలాధ్యక్షులు మల్యాల మారుతి ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు,స్కెలు, పెన్సిలు అందజేశారు. విద్యార్థులు మార్చిలో రాయబోయే పరీక్షలు మంచిగా రాసి అత్యధిక మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి,తల్లిదండ్రులు,గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉదేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు మారుతి తెలిపారు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.ఈసందర్భంగా మారుతిని ఉపాద్యాయులు,గ్రామస్తులు అభినందించారు కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ లోకిని శ్రీనివాస్ గారు,ఉపాధ్యాయులు వనతడుపుల రవి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,నాయకులు గాందారి శ్రీనివాస్,కొడిపెల్లి రవిందర్,మల్యాల శ్రీనివాస్,కొడిపెల్లి శేఖర్,కాసోజీ ప్రతాప్,నీలి శ్రీధర్,ఆల్గొట్ ప్రమోద్, వీరేందర్, వెంకటేష్, శ్రీకర్, మారుతి ,సాయి పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభతో సిపిఐ రాజకీయ శక్తి నిరూపణ

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 19:**



భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభతో కమ్యూనిస్టుల బలం స్పష్టమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. లక్షలాదిమంది కార్యకర్తలు స్వచ్ఛందంగా హాజరుకావడం అభినందనీయమని, కమ్యూనిస్టులను హేళన చేసే రాజకీయ నాయకులకు ఇది చెంపపెట్టు లాంటిదని వ్యాఖ్యానించారు. బూర్జువా పార్టీలు తమ సమావేశాలకు మందు, డాబు, బిర్యానీ వంటి ప్రలోభాలతో జనాన్ని తీసుకొస్తున్న పరిస్థితుల్లో, సిపిఐ కార్యకర్తలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా పేదలు, కార్మికులు, రైతులు, మహిళల హక్కుల కోసం పోరాడుతున్నారని తెలిపారు. ఈ సభతో సిపిఐ శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెరిగిందని, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి సమ సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ఉమా మహేష్ అన్నారు.

తెలంగాణ పత్రిక



# ఉచిత ఫౌండేషన్ కోర్స్

-అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన అధికారులు



కరీంనగర్ టౌన్,జనవరి19(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 20 తేదీ నుండి ప్రారంభం కానున్న ఐదు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్స్ అడ్మిషన్ కరపత్రాన్ని ఈరోజు జిల్లా కలెక్టర్ ప్రమేలాసతి, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) డాక్టర్ అశ్విని తానాజీ వాకాడే,అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ , కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కరీంనగర్ మహేష్ కుమార్ , డిప్యూటీ డైరెక్టర్ (ఎస్ సి డి డి ) శ్రీ ఎం. నాగైలేశ్వర్, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బండ శ్రీనివాస్,ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు కావున ఇట్టి సదా అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని అర్హులైన బిసి ఎస్సి ఎస్టి, మైనారిటీ నిరుద్యోగ పట్టభద్రులు ఈనెల 30లోపు ఆన్లైన్ అప్లికేషన్లను సమర్పించి ఫిబ్రవరి 8వ తారీఖు నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని కలెక్టర్ తెలియజేశారు.

## మహిళా శక్తి సంబరాల్లో ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 19

ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కొత్తగూడెం క్లబ్ వేదికగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 864 మహిళా శక్తి సంఘాలకు 2,88,35,977 రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని చైతన్యవంతులు కావాలని మహిళల కోసం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి గ్రామ శివారులో రోడ్డు భద్రత చర్యలు

జుక్కల్ ఆర్ సి / తెలంగాణ పత్రిక జనవరి 19



ఎల్లారెడ్డి నుంచి పిట్లం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో వడ్డేపల్లి గ్రామ శివారులోని సైలాని బాబా దర్గా సమీపంలో ఉన్న మూల మలుపుల వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సోమవారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సై శివకుమార్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పీఎం శ్రీ ప్రభుత్వ బడి కాలమానిని ఆవిష్కరణ.

-విద్యాధికారి కోదాడ ఎం.డి.సలీం షరీఫ్

కోదాడ: జనవరి 19(తెలంగాణ పత్రిక)



పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ 2026 సంవత్సర ప్రభుత్వ బడి క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ కాలమానిని ఆవిష్కరణ చేసి మాట్లాడినారు. గత విద్యా సంవత్సరం నుండి పీఎం శ్రీ ప్రభుత్వ బడి ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, బెస్ట్ యాక్టివిటీస్ ప్రాక్టీస్ పాఠశాలగా జిల్లాస్థాయిలో ప్రఖ్యాతిని గడించడం జరిగిందని తెలియజేసినారు. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే విధంగా సెలవులు ,పరీక్షలు షెడ్యూలు, పాఠశాల కార్యక్రమాల వివరాలతో కూడిన క్యాలెండర్ రూపొందించి ప్రతి విద్యార్థికి అందించడం అభినందనీయమని తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థి , క్యాలెండర్ స్పాన్సర్ డాక్టర్ పి. నంద కిశోర్, శ్రీనివాస చిల్డ్రన్ అండ్ డయాబెటిక్ క్లినిక్ కోదాడ, తను చదివిన పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని, భవిష్యత్తులో పాఠశాల విద్య అభివృద్ధికి సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధా నోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నువ్వు ఏ పార్టీలో ఉన్నావో నీకే తెలియదు

-బీ ఫామ్ ఇవ్వడానికి ఎమ్మెల్యే ఎవరు ?

-పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు.

-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఫైర్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 19



జగిత్యాల పట్టణంలోని ఎల్ ఎల్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ అభిమానుల సమావేశం అనంతరం విలేకరుల సమావేశం లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలు, నైతిక విలువల గురించి ఏ పార్టీలో ఉన్నారో తెలియని వ్యక్తి మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది.అభివృద్ధి కోసం పెద్దలను కలవడం ప్రజాస్వామ్యం ఇచ్చిన హక్కు.ప్రభుత్వం కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంపై స్వాగతిస్తున్నం.సిఎం రేవంత్ రెడ్డి గత సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గృహ విద్యుత్, 500లకే సిలిండర్ పథకాలను,సన్న బియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి, మంజూరుకు కృషి చేస్తుండడం బాధ్యత.రెండు ఎయిర్ పోర్టులు ఏర్పాటు చేయాలనీ కేంద్ర మంత్రిని కలిశారు.2014 లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను జగిత్యాల ఎమ్మెల్యేగా నేను బోర్నపల్లి వంతెన కోసం విజ్ఞప్తి చేయగా,సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసారు.అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని కలవడం, ప్రభుత్వంతో కలిసి పని చేయటాన్ని ఎవరు విబేధించటం లేదు.కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాల్లో నీ జోక్యం ఏమిటి అని ఎమ్మెల్యేను నిలదీశారు.ఉమ్మడి కరీంనగర్ లో 14 పంచాయతీ సమితి అధ్యక్షుల్లో 13 మంది కాంగ్రెసులో కలిస్తే,నేను మాత్రమే కలవలేదు. జగిత్యాల శాసన సభ్యుడిగా జగిత్యాల ప్రాంత అభివృద్ధికి జగిత్యాలలో బస్ డిపో,విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశాను.కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక భావజాలంతో టీడీపీ ఏర్పాటు చేశారు.టీడీపీ లో చేరి,ఆధిపత్యం చెలాయించారు.దీంతో మంత్రి వర్గ పదవికి నేను రాజీనామా చేసి నా రాజీనామా పత్రం గవర్నర్ కు పంపించిన రికార్డుల్లో ఉంది పరిశీలించుకో అని అన్నారు.పార్టీ ఫిరాయింపుల చట్టం 1985 లో రాజ్యాంగంలో పొందు పర్చారు. టీడీపీ శాసనసభను రద్దు చేసిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాను.1984లో పార్లమెంట్ ఎన్నికలు జరుగగా చొక్కా రావు ఆధ్వర్యంలో కాంగ్రెసు లో చేరాను.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడు నెలల్లో 30 కోట్ల నిధులు,10 కోట్ల ఉపాధి హామీ నిధులు,10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు,10 కోట్లు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు తీసుకువచ్చిన.ఎమ్మెల్యే మా హక్కులకు అడ్డం పడుతున్నారు. అందరిని ఒప్పించి యావర్ రోడ్డు 40 ఫీట్ల రోడ్డును 60 ఫీట్లు విస్తరించిన.కూకట్ పల్లి తర్వాత కేవలం జగిత్యాలలో మాత్రమే జేఎన్టియూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు అయింది.వ్యవసాయ కళాశాల,25 ఎకరాల్లో మామిడి మార్కెట్,నాక్ శిక్షణ కేంద్రం,ఐటీఐ కలశాల ఏర్పాటు చేయించాను. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా 200 ఎకరాల భూమి సేకరించి,4000 మంది నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేసినం.4000 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కాంగ్రెస్ కు పేరు వస్తుందని డబుల్ బెడ్రూం తెర పైకి తీసుకువచ్చారు. నూకపల్లి డబుల్ బెడ్రూం లో అన్ని విభాగాల అధికారుల తో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతుల కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది.జగిత్యాల పట్టణానికి టీయుఎఫచవతీతీచ డిసి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు ఎందుకు చేయలేదో ఎమ్మెల్యేకే తెలియాలి.15 కోట్లకు సింగిల్ టెండర్ 3 శాతం అధికం.అగ్రిమెంట్ లేకుండా పనులు ఇదేనా మీ అభివృద్ధి.?పనుల్లో పారదర్శకత పాటించడం ఎమ్మెల్యేగా నీ బాధ్యత కాదా ? అని నిలదీశారు.పదేళ్ల నుండి ఎవరు కాంగ్రెస్ పార్టీ జెండా మోశారో వారికి గుర్తింపు ఇవ్వాలని మా విజ్ఞప్తి. టికెట్ల గురించి అధిష్టానం చూసుకుంటుంది.కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, మహేష్ గౌడ్,రాహుల్ గాంధీ కాంగ్రెస్ నాయకుల ఫోటో పెట్టడం ఇదేనా నీ నైతిక విలువా.టీఆరచవతీతీచస్ లో ఏనాడైనా జెండా పట్టినవా ? నీకు పార్టీ టిక్కెట్ ఎలా వచ్చింది ! అని ప్రశ్నించారు. కార్యకర్తల హక్కులను కాపాడటం నా బాధ్యత.ఈ అంశాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తాను.యావర్ రోడ్డు విస్తరించాలని 2017 లో టౌన్ ప్లాన్ విభాగం ప్రజాభిప్రాయం సేకరించి నివేదించిన పట్టించుకోలేదు.మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి పెట్రోల్ పంపు ఆక్రమణలు తొలగించకుండా బాధ్యతలు విస్మరించారు. అనుమతులకు భిన్నంగా నిర్మించినవి తొలగించాలని నేను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన.అక్రమ అనుమతులు తొలగించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పై ఉందా లేదా ? ఎలచవతీతీచల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డు వరకు ప్రాధాన్యత ఉంది, నిజామాబాద్ రోడ్డుకు సమాంతరంగా ఉపయోగపడుతుంది. మున్సిపల్ అధికారులు ముందుగా 60 ఫీట్లు మార్కింగ్ చేయాలి.అభివృద్ధి చేయడం గెలిచిన ఎమ్మెల్యేగా మీ బాధ్యత.సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన, సంక్షేమ పథకాలకు ఎమ్మెల్యే మద్దతు ఇస్తే స్వాగతిస్తాం.మా పార్టీ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకుంటే సహించేది లేదు అని జీవన్ రెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని సమీకృత వ్యవసాయ మార్కెట్ ను విలేకరులతో కలిసి సందర్శించారు.ఇది సమీకృత మార్కెటా ? లేదా గోదామా ? అని ప్రశ్నించారు.2 సంవత్సరాల 3 నెలలు గడిచిన ఇప్పటికీ వినియోగంలో లేదు.అభివృద్ధి అంటే ఇదే ! అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి CITU

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/01/26




కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ రావు కార్మికులకు ,ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సిఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి, పాత బస్టాండ్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి 11 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీలు కట్ట పెట్టిందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా,తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి, సంఘటిత ,అసంఘటిత రంగ కార్మికులను మరింత దోపిడీ చేయడానికి, కార్మిక వర్గానికి ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టకుండా యజమానులకు స్వేచ్ఛనివ్వడానికి, ప్రభుత్వ రంగ పరిశ్రమలను మూసివేయడానికి ఉపయోగపడే లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. కార్మిక చట్టాలను సవరించి కార్పొరేట్ సంస్థల స్వలాభాల కోసం ప్రజల జీవన ప్రమాణాలను దిగజార్చారని విమర్శించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి,వికసిత్ బారత్ జి రాంజీ పథకం గా పేరు మార్చి రాష్ట్రాలపై భారాలను మోపి ప్రజల ఉపాధిని దెబ్బతీశారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలో ఉందని, అయితే కేంద్రం జోక్యం చేసుకొని విత్తన చట్టానికి సవరణ చేసి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నదని విమర్శించారు. విత్తన చట్ట సవరణ వల్ల విదేశీ సంస్థలైన డూ పాయింట్ , కార్గిల్ సింజెంటా,బేయర్ లాంటి సంస్థలు 80% విత్తన రంగాన్ని తమ ఆధీనంలో పెట్టుకున్నాయని విమర్శించారు. స్వదేశీ రైతుల పొట్టలు కొట్టి, విదేశీ బహుళ జాతి కంపెనీలకు ఎర్ర తివాచీపరచడమే దేశభక్తా అని ప్రశ్నించారు. పార్లమెంటు సమావేశాల్లో విద్యుత్ సవరణ చట్టం 2025 ను ఆమోదించారని, దీని ప్రకారం ఇక నుండి విద్యుత్ ఉత్పత్తి ,సరఫరా, పంపిణీ బాధ్యతలను కేంద్రం చూస్తుందని విద్యుత్ చార్జీలను కేంద్రమే విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ ద్వారా నిర్ణయిస్తుందని తెలిపారు. విదేశాల నుండి విద్యుత్ ని దిగుమతి చేసుకోవడానికి అనుమతినిస్తూ రాష్ట్రల హక్కులను హరించారని విమర్శించారు. కేంద్రం రాష్ట్రాలకు కల్పించిన రాజ్యాంగబద్ధహక్కులను తన ఆధీనంలోకి తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే ఆదాని వంటి కార్పొరేట్ శక్తులకు విద్యుత్ రంగ సంస్థలకు అప్పగించి వినియోగదారులపై విద్యుత్ భారాల మోపారని విమర్శించారు. మన ఇన్సూరెన్స్ రంగాన్ని విదేశీ బహుళ జాతి కంపెనీలకు అప్పగించడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలను పర్యావరణాన్ని దెబ్బతీసే అణు బిల్లును కూడా ఆమోదించారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోకి 100% విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను ఆహ్వానించే నిర్ణయం వల్ల రిజర్వేషన్లు రద్దయి ప్రభుత్వ రంగం కుదేలవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపాధి చూపలేక ,నిత్యవసర వస్తువుల ధరలు అరికట్టలేక విద్వేష విభజన రాజకీయాలకు పాల్పడుతున్న కేంద్ర బిజెపి తక్షణమే లేబర్ కోడ్ లను రద్దుచేసి, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, విత్తన,విద్యుత్ సవరణలు రద్దు చేసే వరకు జరిగే పోరాటాలలో కార్మికులు ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ,నాయకులు బాలకృష్ణ, రామాంజనేయులు, భాస్కర్, పరమేష్, రఘు, రామాంజనేయులు, విష్ణు, రామకృష్ణ,నరేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 19 తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటాన్?చెరు నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పి.ఎస్.ఆర్ గార్డెన్స్?లో, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్చెరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నియమించిన ఇన్చార్జ్ మాజీ ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఇంద్రేశం మున్సిపాలిటీ ఇన్చార్జ్ శ్రీనివాస్ యాదవ్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్



సోమిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీని విజయ పథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో నిరంతరం పోరాటం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల



గ్యారంటీ కార్డు ప్రకారం కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలకు సంబంధించిన బాకీ కార్డులను ప్రతి వార్డు, ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)19/01/26**



ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్., గారు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల సమస్యల దిశగా, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువాయే దిశగా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాసరావు, ఐపిఎస్., గారు తెలిపారు. ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 10 ఫిర్యాదులు స్వీకరించడశీ జరిగింది. అనంతరం పిర్యాదుదారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. ఈరోజు వచ్చిన ఫిర్యాదులలో కొడుకులు అన్నం పెట్టడం లేదని-01, భూవివాదాలకు సంబంధించి - 03, గొడవలకు సంబంధించి -03, డబ్బులు తీసుకుని మోసం చేయడంకు సంబంధించి -01, గుడిసెకు నిప్పు పెట్టడం - 01, ఇతర అంశాలకు సంబంధించి -01 ఫిర్యాదులు రావడం జరిగింది

# మేడిపల్లి మండలంలో మోడీ గిఫ్ట్" కార్యక్రమం

**మేడిపల్లి తెలంగాణ పత్రిక జనవరి 19**



కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే సంకల్పంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించిన "మోడీ గిఫ్ట్" కార్యక్రమం మేడిపల్లి మండలంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా దమ్మన్నపేట, కట్లకుంట, పోరుమల్ల గ్రామాలకి చెందిన 10వ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ విద్యార్థులకు స్వయంగా సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ముందుకు సాగాలన్నదే కేంద్ర మంత్రి బండి సంజయ్ లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు పాఠశాలలకు చేరుకునే సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాదు, ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి స్పందించే నాయకత్వం బండి సంజయ్ గారిదని డాక్టర్ వికాస్ పేర్కొన్నారు.విద్యే అభివృద్ధికి మూలమని నమ్మే భారతీయ జనతా పార్టీ కరీంనగర్ నియోజకవర్గాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకొని తమ కుటుంబాలకు, సమాజానికి గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పోరుమల్ల విద్యార్థి డేవిడ్ ఆస్టిన్ పాల్ స్టాండింగ్ లాంగ్ జంప్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం గెలుచుకోవడంతో ఆయనను ఘనంగా సన్మానించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం పోరుమల్ల గ్రామంలో నిర్వహించిన బూత్ నిర్మాన్ అభియాన్?లో పాల్గొని, పార్టీ బలోపేతానికి అవసరమైన అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ దశరథ రెడ్డి, మేడిపల్లి, భీమరం మండల అధ్యక్షులు చిట్యాల సురేష్,నాగం శివ కుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, కథలాపూర్ మండల అధ్యక్షుడు మారుతి, సీనియర్ నాయకులు రాచర్ల హన్మండ్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ లలిత,సర్పంచ్ తోగరి రాజమణి లక్ష్మీపతి, ఉప సర్పంచ్ చిలువేరి లతిక, ప్రధానోపాధ్యాయులు హనుమాన్ సాగర్, ఏం.ఈ.ఓ ఆకుల లక్ష్మి నర్సయ్య, సర్పంచ్ సుమలత,ఉప సర్పంచ్ గడ్డం జలంధర్ రెడ్డి, విద్యాకమిటి చైర్మెన్ లావణ్య, సీనియర్ నాయకులు ఎస్.ఎన్ రెడ్డి, జగన్ రెడ్డి,గోస్కి మధు,రాచర్ల హన్మాండ్లు,జింక మధు, బత్తుల రమేష్,రఘు, హన్మంత్ చారి,దొంగ రాజు, తోపారపు రవి,వెంకటేష్ , మాజీ సర్పంచి మామిడి సత్తమ్మ ధర్మా రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, జిల్లా విద్యాధికారి రాము, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, పోరుమల్ల ప్రదానుపాధ్యాయురాలు కరుణ, పాఠశాల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయనేత్రం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా జడ్జి జి. రాజగోపాల్

**-ఆవిష్కరణ కార్యమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాదులు**

**తెలంగాణ పత్రిక జనవరి 19 ఉమ్మడి ఖమ్మం బ్యూరో**





లీగల్, ఖమ్మం: సామాన్యులకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తూ, న్యాయ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలన్న లక్ష్యంతో ఆవిర్భవించిన న్యాయనేత్రం సంస్థ, దైనందిన జీవితంలో న్యాయవాదులకు ఉపయోగపడే తొలి క్యాలెండర్?ను రూపొందించుకుంది. ఈ కేలండర్?ను జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శుల మరియు బార్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ న్యాయవాదుల సమక్షంలో జిల్లా జడ్జి జి. రాజగోపాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. తిథులు, పంచాంగం లేకుండా కేవలం పని దినాలు, సెలవు దినాలు, సివిల్ వెకేషన్స్ సమాచారం మాత్రమే ఇందులో ప్రతిబింబించేలా కేలండర్?ను రూపొందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రాజగోపాల్ న్యాయనేత్రం సంస్థ గురించి అడిగి తెలుసుకున్నారు. న్యాయనేత్రం పబ్లికేషన్ నుంచి రానున్న పుస్తకాలు, యూట్యూబ్ ఛానల్, మరియు న్యాయనేత్రం వెబ్?సైట్ ద్వారా న్యాయసంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇటు న్యాయవాద వృత్తిలో ఉన్న వారితో బాటు సామాన్య ప్రజలకు కూడా అందిస్తున్నట్టు న్యాయనేత్రం చైర్మన్ అయితగాని జనార్ధన్ తెలిపారు. సంస్థ మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని కార్యక్రమానికి హాజరైన సీనియర్ న్యాయవాదులు ఆకాంక్షించారు. న్యాయనేత్రం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కోర్టు ముఖ్య పాలనాధికారి సంజయ్ షెట్కర్, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి గద్దల దిలీప్, స్పోర్ట్స్ సెక్రటరీ కె.వి.వి లక్ష్మి, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ బాధ్యులు ఓరుగంటి శేషగిరి, పౌర హక్కుల సంఘం రాష్ట్ర బాధ్యులు పొట్లపల్లి విప్లవ కుమార్?తో బాటు సీనియర్ న్యాయవాదులు రావుల వెంకట్, అంబేడ్కర్, శ్రీనాథ్?లు మరియు న్యాయనేత్రం బాధ్యులు కోటేరు స్పందన రెడ్డి, బాసిపొంగు కవిత, ధర్మసోత్ ప్రమీల, అయితగాని అక్షరలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ 1992-93 విద్యార్థుల సమ్మేళనం

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 19 (తెలంగాణ పత్రిక )**



జడ్పీహెచచవతీతీచస్ ఎల్లంపేట 92-93 ఎసచవతీతీచస్సి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు మేడారంలో వారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 32 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందం ఇచ్చిందని ఒకరినొకరు ఆప్యాయతతో పలకరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ క్రమంలో వారి క్లాస్మేట్ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన జరుపుల.కాలు నాయక్, మరియు వారి క్లాస్మేట్ గండి.పరమేశ్వర్ మాతృమూర్తి ఎల్లంపేట సర్పంచ్ గాఎన్నికైన గండి.రాధమ్మ, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వరవీరా ఫౌండేషన్ చైర్మన్ మక్కా అంజన్ గౌడ్, ఎలక్ట్రిసిటీ డిఈ కంచనపల్లి ఉపేందర్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ లింగంపల్లి దయానంద్, గండి సంధ్యారాణి, దుండి వీరన్న మాట్లాడుతూ బాల్య తండా ఎల్లంపేట గ్రామపంచాయతీ లను ఆదర్శ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దాలని, రాజకీయాల కతీతంగా పరిపాలన కొనసాగించాలని వారిని కోరారు. ఇటీవల ప్రగతి సాధించిన వారి క్లాస్మేట్ కుటుంబ సభ్యులైన టి సుజాత ఉపాధ్యాయులుగా, పోడేటి నవ్య డాక్టర్ గా, కంచనపల్లి డాక్టర్ గా స్వేచ్ఛ పగిండ్ల గగన సింధు,నందిత రూపిని , జరుపుల సంగీత,గండి మనోజ్, పన్నెపూర్తి సాయి లు సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా,ఉర్లకొండ సంధ్య ఆరోగ్య విభాగంలో, గండి నవనీత్ పత్రికా రంగంలో , ప్రతాపని భాను ప్రకాష్ బ్యాంకింగ్ లో ప్రతిభ కనబరుస్తున్న సందర్భంగా వారినిఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారి క్లాస్మేట్స్ మాజీ సర్పంచ్ అజ్మీరా హోలీ, గండిఅశోక్, గండి శోభన్, పగిండ్ల లక్ష్మయ్య, ఫోడేటి వెంకన్న, భూక్య బావ్ సింగ్ బానోతు జగన్, ఉర్లు గొండ వెంకన్న,ఉర్లగగొండ శోభన్, పొన్నెపూర్తి మల్లయ్య బానోతు లక్ష్మణ్ కుందనపల్లి మోహన్ రావు, భూక్య శ్రీరాములు, గండి రవీందర్, బానోత హాలు, జయమ్మ, చిన్ని, పద్మ లక్ష్మి,అలివేలు,గోవిందమ్మ కనకతార, తదితరులు పాల్గొన్నారు

# యూసఫ్పూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి 19**

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసఫ్పూర్ గ్రామంలో నూతన సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సంగారెడ్డి మరియు వాడు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సభలో ప్రత్యేకంగా గ్రామంలో జరగాల్సిన అభివృద్ధిపై చర్చించారు ప్రత్యేకంగా నీటి కొరత పై చర్చించారు త్రాగు నీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు త్వరలో నీటి సమస్య పరిష్కరించాలని మరియు వీధుల్లో సరైన రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు అందుకు గాను త్వరలో సిసి రోడ్లు వేయాలని చర్చించారు మరియు మురికి కాలువలు సరిగా లేకపోవడం వలన మురికి నీరు రోడ్లపై ప్రవహించడం వల్ల ప్రజలు అనారోగ్యాల పలావుతున్నారు వీటిపై ప్రత్యేక ద్రుష్టి సాధించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు పోవాలని నిర్ణయించారు

# ఎర్నేని యువసేన 2026 సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.



**కోదాడ : జనవరి 19 (తెలంగాణ పత్రిక)**

కోదాడ పట్టణంలో ఎర్నేని యువసేన సేవా కార్యక్రమాలు అభినందనీయం అని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎర్నేని యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సరం క్యాలండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గంలో సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా, మాజీ సర్పంచ్ గా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యువత అభిమానం పొంది యువత చే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎర్నేని బాబు అభినందనీయులన్నారు.యువ సేన క్యాలెండర్ తో పాటు నూతన సంవత్సరం లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ఎర్నేని బాబు కుసుమ దంతులు మాజీ కౌన్సిలర్ లు పార్టీ కార్యకర్తలు తదితరులు నాయకులు పెద్దలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన డాక్టర్ సురంజన్

**- ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది.**

**- కాంగ్రెస్ అంటే పేదల పార్టీ,ఇలాంటి పార్టీలో చేరడం అదృష్టం.**



**హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)**

మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్ పెరుగుతుంది. ఓ వైపు అభివృద్ధికి తాము పెద్దపీట వేస్తున్నామని,హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో జమ్మికుంట పట్టణ సీనియర్ డాక్టర్ సురంజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.ఈ చేరికతో జమ్మికుంటలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని,ఇంచార్జిగా ప్రణవ్ ప్రజల్లో మమేకమవుతూ పార్టీని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఈ సందర్భంగా వారి నాయకత్వంలో పని చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని డాక్టర్ సురంజన్ అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపల్ పీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.

## మార్కండేయ జయంతికి హాజరు కావాలని మాజీ జెడ్పీటిసి కి ఆహ్వానం



కామారెడ్డి ,జనవరి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగే మార్కండేయ జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు మేక నాగరాజు, ఉపాధ్యక్షులు ఐరేని రాజేందర్ మాజీ జెడ్పీటిసి తీగల తిరుమల గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో బొమ్మెర గంగాధర్, అంద గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గ మునిసిపల్ పోరు...!

-జీవన్ రెడ్డి వర్సెస్ సంజయ్ కాదు, కార్యకర్తలు వర్సెస్ నాయకుల రాజకీయం!

-ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకోవాలే... !



జగిత్యాల జిల్లా,(తెలంగాణ పత్రిక),తెలంగాణ పత్రిక బ్యూరో.

జగిత్యాల నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు రోజురోజుకీ తీవ్రమవుతున్నాయి. మాజీ మంత్రి జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య ఆధిపత్య పోరు పార్టీ శ్రేణుల్లో గందరగోళాన్ని సృష్టిస్తుండగా, అసలు పార్టీకి బలంగా నిలిచే కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయన్న ఆవేదన వ్యక్తమవుతోంది. జీవన్ రెడ్డి,సంజయ్ కుమార్ వర్గాల మధ్య పోరుగా ఈ అంశాన్ని పరిమితం చేసి చూడడం వల్ల సమస్య మరింత సంక్లిష్టమవుతోందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. వాస్తవంగా ఈ రాజకీయ పోరులో నలిగిపోతున్నది మాత్రం కష్టపడే కార్యకర్తలేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఎవరిని నమ్మాలి? ఎవరి ఆదేశాలు పాటించాలి? అన్న అయోమయం మధ్య కార్యకర్తలు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు.పార్టీ కోసం వీధివీధిన తిరుగుతూ ప్రచారం చేయాల్సిన సమయంలో,అంతర్గత రాజకీయాలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.జగిత్యాల నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉండగా జగిత్యాల మున్సిపాలిటీలో 50 డివిజన్లు, 94,800 ఓటర్లు, రాయికల్ మున్సిపాలిటీలో 12 డివిజన్లు 1384 మంది ఓటర్లు ఉన్నారు.ఇద్దరి మధ్య వర్గ పోరు వల్ల ఏ కార్యకర్తకు బీఫామ్ వస్తుందో అర్థం కాక కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు.ఇంత కీలకమైన ఎన్నికలో పార్టీ ఐక్యతే ప్రధాన ఆయుధం కావాల్సిన వేళ, అంతర్గత విభేదాలు కొనసాగితే దాని ప్రభావం నేరుగా ఎన్నికల ఫలితాలపై పడే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిని ఇకపై స్థానిక స్థాయిలో పరిష్కరించడం సాధ్యం కాదన్న అభిప్రాయం కాంగ్రెస్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకుని స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వకపోతే, పార్టీకి నష్టం తప్పదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.కార్యకర్తల విశ్వాసాన్ని నిలబెట్టడం,వర్గాల మధ్య సమన్వయం తీసుకురావడం,ఎన్నికల్లో పార్టీని ఏకతాటిపై నడిపించడం కోసం అధిష్టానం తక్షణమే నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ శ్రేణులు బలంగా కోరుతున్నాయి.

## “ఏఎస్పీని కలిసిన జిల్లా ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు

సదాశివనగర్, జనవరి19(తెలంగాణ పత్రిక)




కామారెడ్డి ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు బంటు భూమేష్ కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రణాళికలు

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

-ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం

తెలంగాణ పత్రిక జనవరి 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు చింతకాని ఖమ్మం జిల్లాలో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క సోమవారం చింతకాని మండలం వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.2,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కొదుమూరు - వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2,500 ఎకరాలకు 2013 ప్రాంతంలో సాగు నీరు అందించామని అన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, వీరి ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు.కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని, లిప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. లిమున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2,500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2,412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు. నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మధిర అసెంబ్లీ 5 మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు. మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు. 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరు-వందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2,500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు. కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫచవతీతీచ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎసచవతీతీచ ఎం. వెంకటేశ్వర్లు, మత్కేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎసచవతీతీచ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆవిష్కరణలతో అభివృద్ధి దిశగా కొత్త భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత్









-దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్ను : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిజనవరి 19 తెలంగాణ పత్రిక....

నేటి విద్యార్థులు తమ ఆవిష్కరణలు, సృజనాత్మక ఆలోచనలతో భవిష్యత్?లో దేశ అభివృద్ధికి దోహదపడే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రామచంద్రపురం మండలం కొల్లూరు గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన--2026 ను శనివారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య , టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, ఎస్సీఈఆర్?టీ డైరెక్టర్ రమేష్, విఐటిఎం డైరెక్టర్ సాదు భాస్కర్, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ తరహా వైజ్ఞానిక ప్రదర్శనలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థులు తమ రాష్ట్రాలకు ప్రతినిధ్యం వహిస్తూ పాల్గొనడం గర్వకారణమన్నారు. ప్రతి విద్యార్థి తన విజ్ఞానం, ఆలోచనలతో దేశ భవిష్యత్తును నిర్మించే ప్రతినిధిగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఫెయిర్?లో విద్యార్థులు ప్రదర్శిస్తున్న పలు శాస్త్రీయ ప్రయోగాలు వారి సృజనాత్మకతకు నిదర్శనమని తెలిపారు. నేటి పిల్లలు ప్రశ్నించే మనస్తత్వంతో శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశ అభివృద్ధిలో శాస్త్రీయ ఆవిష్కరణల పాత్ర అత్యంత కీలకమని, భవిష్యత్ భారత్ శాస్త్రసాంకేతికత ఆధారంగా ముందుకు సాగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ‘తెలంగాణ రైజింగ్--2047’ విజన్ లో శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అనుభవాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని, ఇది కేవలం పాఠశాలలకే కాకుండా పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలు, అడ్వాన్స్?డ్ ట్రైనింగ్ సెంటర్ల వరకు విస్తరించాలన్నారు. ఈ తరహా సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో నేర్చుకునే తపనను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థి ప్రతి ఎగ్జిబిట్?ను పరిశీలించి, నేర్చుకుని, అనుభవం పొందాలని సూచించారు. నేటి విద్యార్థులు చేస్తున్న చిన్న చిన్న ఆవిష్కరణలే రేపటి భారతదేశానికి మార్గనిర్దేశం చేసే గొప్ప శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు వైజ్ఞానికంగా ముందంజలో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వసతులతో కూడిన విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సాంకేతికతే వెన్నుదన్నుగా నిలుస్తుందని, విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు పెంపొందించుకుని మరింత ఎదగాలని సూచించారు. విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ మాట్లాడుతూ, ఎస్సీఆర్టీ, విఐటిఎం, విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం



సహకారంతో ఈ వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ఇండివిడ్యువల్, గ్రూప్, టీచర్లకు సంబంధించిన 199 ఎగ్జిబిట్లు, అలాగే 24 ఎన్?జీఓల సైన్స్ స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 400 మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొంటుండగా, ప్రతిరోజూ సుమారు 4 వేల మంది పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, కార్పొరేటర్ పుష్ప నగేష్, అడిషనల్ కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ ప్రిన్సిపల్ కీర్తి రెడ్డి, సీఈఓ రామకృష్ణారెడ్డి, విద్యాశాఖ ఆర్జేడీలు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, జూరీ సభ్యులు,డీఈఓ వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, గైడ్ టీచర్లు, హెచచవతీతీచంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం





**-పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం**
**- గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 19(తెలంగాణ పత్రిక)

గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్?స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెవసచవతీతీచం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 19-01-2026 నుండి 23-01-2026 వరకు, 03-02-2026 నుండి 07-02-2026 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రోజు ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్?లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్?ఎస్?పీఎస్ (బీమా) పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా,గ్రామపంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్?రత్ వలి, ఏపీవో రంగ, ఎన్?బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జగ్గా రెడ్డి నీ పనైపోయింది - ఓట్ల కోసం ప్లాట్ల పేరుతో కొత్త నాటకం

**-సదాశివపేట ప్రజలు అమాయకులు కాదు..**
**-నీ మాటలు మళ్ళీ నమ్మి మోసపోవడానికి...**
**-రాహుల్ వస్తేనే చిత్తుగా ఓడగొట్టాం..**
**-మళ్లీ ఓడిపోతావనే నీ సానుభూతి డ్రామాలు...**
**-కాంగ్రెస్ 420 మోసాలపై ప్రజల్లో ఆగ్రహం..**
**-కాంగ్రెస్ బాకీ కార్డు ను ప్రజల్లోకి తీసుకెళ్తాం**
**-మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తాం**
**-మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ మఠం భిక్షపతి**

సదాశివపేట, జనవరి 19, (తెలంగాణ పత్రిక )



సదాశివపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో గెలవడానికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్లాట్ల పేరుతో కొత్త డ్రామాలు షురూ చేశాడని మాజీ కార్పొరేషన్ చైర్మన్ సదాశివపేట మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు మఠం బిక్షపతి ఆరోపించారు. సోమవారం సదాశివపేట పట్టణంలో జరిగిన టిఆరచవతీతీచస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రచారానికి వచ్చిన సంగారెడ్డి ప్రజలు జగ్గారెడ్డిని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చిత్తుగా ఓడించి గులాబీ జెండాను ఎగురవేశారని అన్నారు. ప్రతి ఎన్నికలకు ముందు కొత్త నాటకం షురూ చేసే జగ్గారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల్ని మభ్యపెట్టి గెలవడానికి పేద ప్రజలకు ప్లాట్ ల పట్టాలు ఇస్తామని మళ్లీ కొత్త డ్రామా షురూ చేశాడని విమర్శించారు. 25 నెలలుగా జగ్గారెడ్డి కి ఇండ్ల స్థలాల విషయం, ప్రజల ఇబ్బందులు గుర్తుకు రాలేదని ఎన్నికలు రాగానే పేదల ఇండ్ల స్థలాలు కొత్త రాగం అందుకున్నాడని విమర్శలూ గుప్పించారు. అయితే నీ మాటలు నమ్మి మోసపోవడానికి సదాశివపేట మున్సిపల్ ప్రజలు అమాయకులు కాదన్నారు. మరొకసారి సదాశివపేటలో బీఆరచవతీతీచస్ పార్టీకి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడగొట్టేందుకు సిద్ధమయ్యారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక 25 నెలల ముందు 420 హామీలతో అడ్డదారిలో ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని నిండా ముంచిందని ఆరోపించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల వైఫల్యం పై బీఆరచవతీతీచస్ పార్టీ బాకీ కార్డు ఉద్యమం మొదలుపెట్టిందని ప్రతి కార్యకర్త బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు.మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇస్తామన్న రూ. 2,500 అమలు చేయకుండా ఒక్కొక మహిళకు రూ.62500, చదువుకునే ప్రతి విద్యార్థినికి ఒక స్కూటీ, నిరుద్యోగ భృతి రూ. లక్ష, రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు రూ.ఐదు లక్షల విద్యార్థి భరోసా, వృద్ధులు వికలాంగులకు రూ. 50,000, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద తులం బంగారం బాకీ పడ్డారని ఈ బాకీలు చెల్లించి కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను బాకీ కార్డ్ ద్వారా టిఆరచవతీతీచస్ శ్రేణులు ప్రజల్లో విస్తృతంగా తీసుకొని వెళ్లానన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై ప్రజలంతా తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి మరొకసారి మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేసేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ పాటిల్, చింతా గోపాల్ , చింత సాయి ,చీల మల్లన్న , అంజయ్య , రమేష్ , వీరేశం మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ కార్డ్ ప్రామాణికంగా మహిళలకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 జనవరి



మహిళా సంఘాల్లో సభ్యులుగా లేని మహిళలకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పురపాలక సంఘాల్లో మహిళలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు పంపిణీ అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ రామ కృష్ణారావు, సెర్ప్ సీఈఓ దివ్య, సిడిఎంఏ టికె శ్రీదేవి పాల్గొన్నారు. ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇందిరమ్మ చీరెలు పంపిణీపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, డీఆర్డీఓ, మెప్మా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ నగేష్, వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మెప్మ పీడి , మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నియమాలు పాటించాలి

**- సీఐ రవీందర్ నాయక్**



ముధోల్:జనవరి19(తెలంగాణ పత్రిక)

రోడ్డు నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని తరోడ గ్రామంలో వాహనదారులకు, గ్రామస్తులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. రోడ్డు పై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పరిసరాలను ముందుగానే గమనించాలన్నారు.డిఫెన్స్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఎదుటివారి తప్పిదాలను తప్పనిసరిగా డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.దీంతో ప్రమాదల నుండి రక్షించుకోవచ్చున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిఫిన్స్ డ్రైవింగ్ పై ప్రతి ఒక్క డ్రైవర్ కు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్, సర్పంచ్ ఆరీ పొద్దిన్,మాజీ సర్పంచ్ రవి కిరణ్ గౌడ్,యువకులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డులో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

తెలంగాణ దినపత్రిక జనవరి 19. బోధన్ మండలం.

బోధన్ పట్టణంలోని 16వ వార్డులో ఓ విద్యుత్ స్తంభం ప్రమాదకర స్థితిలో ఉండటంతో కాలనీవాసులు భయా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్తంభం ఏ క్షణమైనా కూలిపోయేలా ఉందని, దీనివల్ల పెను ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే బాధ్యులెవరని అధికారులను ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, పాత స్తంభాన్ని తొలగించి కొత్తది ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## శ్రీ సంగమేశ్వర మందిరంలో లక్ష బిల్వదళాలతో మహా శివాభిషేకం

సదాశివపేట, జనవరి 19, (తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణంలోని స్థానిక శ్రీ సంగమేశ్వర మందిరంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా మహా శివాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 4 గంటల నుండి శివ స్వాముల భక్త బృందం త్రిదళ పత్రాలతో ముల్లోకాధిపతి పరమేశ్వరునికి లక్ష బిల్వదళాలచే అభిషేకం చేశారు. బ్రహ్మ ముహూర్తం నుంచి రాత్రి 9 గంటల వరకు అఖండ నామస్మరణ కార్యక్రమం కొనసాగగా, పార్వతీ పరమేశ్వరుల కృపతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం గురుస్వామి రాచన్న, నారాయణస్వామి గారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో గురుస్వాములు మల్లేశం, లోకేష్, సురేష్, వెంకట్, శ్రీనివాస్, శంకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్ డబ్బులు వెంటనే జమ చేయాలి

కామారెడ్డి , జనవరి 19,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



గత రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను తక్షణమే ఖాతాల్లో జమచేయాలని కామారెడ్డిమున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న ప్రావిడెంట్ ఫండ్ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులను నియమించాలన్నారు. అకారణంగా విధులు నుండి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## మద్నూర్‌లో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు





జుక్కల్ ఆర్ సి/తెలంగాణా పత్రిక జనవరి 19

మద్నూర్ మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్?లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. బీజేపీ జిల్లా యువ నాయకుడు రౌత్‌వార్ కృష్ణ పటేల్, బీజేపీ నాయకుడు బొమ్మ శ్రీరామ్, బిచ్కుంద బీఆరచవతీతీచస్ మండల యూత్ అధ్యక్షుడు గణేష్ గొండతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వారందరికీ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ కుటుంబంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్?లోకి చేరికలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపడం శుభపరిణామమని అన్నారు.

## జాతీయ అవార్డు పొందిన సౌత్ క్యాంపస్ అధ్యాపకుడికి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



కామారెడ్డి, జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఈనెల 10 న భువనేశ్వర్ లో ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెల్ఫ్ రిలయన్స్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సెమినార్ లో ఉస్మానియా యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సోషల్ వర్క్ హెడ్ అయిన డా. అంజయ్య బందెల ను భారత్ వికాస్ అవార్డ్ తో సత్కరించారు. ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెల్ఫ్ రిలయన్స్ ఆధ్వర్యంలో భువనేశ్వర్ ,ఒడిశా లోని ప్రెస్ క్లబ్ లో పచ్చని భవిష్యత్ దిశగా పునర్నిర్మాణంఅనే అంశంపై జాతీయ సదస్సు ను ఈ జనవరి 10 న నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న మేధావులు తమ అభిప్రాయాలను పంచుకునేందుకు వేదికగా నిలిచింది. అలాగే వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మేధావులకు అవార్డ్ లతో సత్కరించారు. ఈ సందర్భంగానే డా.అంజయ్య బందెల ను భారత వికాస్ అవార్డ్ తో సత్కరించారు. దీన్ని పురస్కరించుకొని సౌత్ క్యాంపస్ లో నేడు ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ ఆద్వర్యంలో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపస్ అధ్యాపకుడికి అవార్డ్ రావడం చాలా సంతోషం అన్నారు. ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించి అవార్డ్ ఇచ్చారని అన్నారు. అలాగే మిగతా అధ్యాపకులు స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్లో అవార్డ్ లు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. రాజేశ్వరి,హాస్టల్ వార్డెన్ డా.సునీత, ఎన్ ఎస్ ఎస్ అధికారి డా.హరిత లక్కరాజు, ఏపీఆరచవతీతీచ డా. సరిత పిట్ల, అధ్యాపకులు డా.సబిత, డా.లలిత,డా.మోహన్ బాబు,డా.నాగరాజు,డా.కవిత తోరణ్, డా.ప్రతిజ్ఞ,డా.నారాయణ,డా.నరసయ్య,డా.రమాదేవి, వైశాలి,సునీల్, శ్రీనివాస్,డా.కనకయ్య,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తులకు ఆహ్వానం

**-మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్..**



వీణవంక ప్రతినిధి, జనవరి 19 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతితో పాటు 7 నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఘన్ముక్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని తెలిపారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉదయం 6వ తరగతి వారికి, మధ్యాహ్నం మిగిలిన తరగతుల వారికి ఉంటుందని తెలిపారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7 నుంచి 10వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ పరీక్షకు సంబంధించి ఆదర్శ పాఠశాల ఘన్ముక్ల లోనే పరీక్ష కేంద్రం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు ఆదర్శ పాఠశాల ఘన్ముక్ల పాఠశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు..

## శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి సిఐటియు నాయకులు

**-కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి, ఔట్సోర్సింగ్ కార్మికుల వలె ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్**

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 19 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో జి హెచ్ ఎంసీలో విలీనమైన మున్సిపల్ కార్మికులందరినీ ఔట్సోర్సింగ్ కార్మికుల వలె పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ ఈరోజు శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ను కలిసి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు . ప్రధానంగా తుర్కయంజాల్, మీర్పేట్, బడంగ్పేట్, జల్‌పల్లి, తుక్కుగూడ తదితర మున్సిపాలిటీలలో పారిశుద్ధ విభాగంలో మరియు డ్రైవర్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ చంద్రకళ స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే అందరికీ వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు పర్మినెంట్ కు సంబంధించి పై అధికారులతో చర్చిస్తామన్నారు. అనంతరం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.కిషన్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జే రుద్రకుమార్ మాట్లాడుతూ తుర్కయంజాల్ డివిజన్ మరియు ఇతర మున్సిపల్ సర్కిల్లలో ఇటీవల కాలంలోనే పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలలో పారిశుద్ధ్య పనులు మరియు ఇతర పనులను నిర్వహించడానికి నాలుగైదు సంవత్సరాల నుండి పాతవారు కాకుండా అనేకమంది కొత్త కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడం జరిగిందనీ వీరందరికీ ఔట్సోర్సింగ్ కార్మికుల వలే కాకుండా మూడు, నాలుగు నెలలకోసారీ వేతనాలు ఇస్తున్న పరిస్థితి ఉందనీ అంతేకాకుండా ఈఎసచవతీతీచ, పీఎఫ్ లాంటి చట్టబద్ధ సౌకర్యాలు కూడా వర్తించడం లేదనీ ముఖ్యంగా శానిటేషన్ విధులు నిర్వహిస్తున్న వీరికి మౌలిక సదుపాయాలైన సబ్బులు, నూనెలు, మాస్కులు, చెప్పులు, బట్టలు కూడా ఇవ్వకుండా ఈ రెండు సంవత్సరాల కాలంలో వీరందరికీ తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలకు 5వ తేదీ లోపు రెగ్యులర్గా వేతనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లు ఒకరి మీద ఒకరు చెప్పుకొని అంతిమంగా కార్మికులకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు ప్రస్తుతం చెల్లిస్తున్న జీవో నెంబర్ 4 ప్రకారం రూ .15600/-, మేడే కానుకగా రూ.1000/లు కలుపుకొని రూ .16,600/- ల వేతనాలను చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానీ దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు కార్మికుల పాలిట శాపంగా మారి సకాలంలో రాకపోవడంతో తమ కుటుంబాలు గడవక ఇంటి అద్దెలు, పిల్లల ఫీజులు కట్టుకోలేక కార్మికుల కుటుంబాలు రోడ్డున



పడుతున్నాయని, అంతేకాకుండా అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి కుటుంబాలను పోషించుకుంటూ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. కనుక పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే అందజేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని డిమాండ్ చేశారు. అదేవిధంగా జి హెచ్ ఎంసీ లో విలీనమైన తర్వాత పాత కార్మికులందరినీ జి హెచ్ ఎంసీలో పేర్లు నమోదు చేయించి, వీరిని మాత్రం డైలీ వైజ్ కార్మికుల లాగే చూడడం దుర్మార్గం అనీ కనుక వెంటనే వీరందరినీ కూడా జి హెచ్ ఎంసీలో అవుట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించి పేర్లు నమోదు చేసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎంసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ నాయకులు సీహెచ్ జ్యోతిబస్, కార్మికులు నార్ల కంటి సాలయ్య, గోపాల్, ప్రవీణ్, అంజి, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, చెక్క ప్రదీప్, స్వప్న, మల్లెల జయ, యశోద, వినోద, మంజుల, విష్ణు, రాధిక, లలిత, యాదమ్మ, యశోద,జ్యోతి సంజయ్, పి బాబు, రామచందర్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక అభివృద్ధిలక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది

**-ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ**

కామారెడ్డి ,జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియం సోమవారం ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మహిళలకు చెక్కులు, చీరలు పంపిణీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మహిళా లోకంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమం లో 582 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.1,91,83,496/- (ఒక కోటి 91 లక్షల 83 వేల 496 రూపాయలు) విలువైన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ**

“మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి కుటుంబానికి వెన్నెముక మహిళే. ఒక ఇంటి అభివృద్ధి ఆ ఇంటి మహిళ ఆర్థిక స్థితిగతుల పైనే ఆధారపడి ఉంటుంది. అందుకే మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందన్నారు. ఈ నిధులను మీ చిన్న వ్యాపారాలకు, పిల్లల భవిష్యత్తుకు పెట్టుబడిగా మలచుకోవాలి. గతంలో వడ్డీలు కట్టలేక మహిళా సంఘాలు ఎదుర్కొన్న ఇబ్బందులు నాకు తెలుసు. కానీ ఇప్పుడు అలాంటి భయం అవసరం లేదు. పైసా వడ్డీ లేకుండా ప్రభుత్వం మీకు అండగా నిలుస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలి. మహిళా సాధికారత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. మెప్మా ద్వారా ఇలాంటి మరిన్ని పథకాలను నేరుగా మీ దరికి తీసుకొస్తాం. కామారెడ్డిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతాంఅని అన్నారు.

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,**

“ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సరైన మార్గంలో పెట్టుబడి పెట్టి ఆర్థికంగా స్థిరపడాలి.



రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని నిధులు పొందే అవకాశం ఉంటుంది. జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల బలోపేతానికి ఎల్లప్పుడూ సహకరిస్తుంది,” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. లబ్ధి పొందిన మహిళలు ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారులు, కలెక్టర్ గార్లకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నరసయ్య 27వ వర్ధంతి

చిలుకూరు జనవరి 19 :( తెలంగాణ పత్రిక )



మండల కేంద్రంలోని డీఎన్ భవన్ సిపిఐ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ దొడ్డ నరసయ్య 27వ వర్ధంతిని సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో, విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ, నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డ నరసయ్య, దలకమాండర్ గా బాధ్యతలు నిర్వహించారని 1941 లో రావినారాయన రెడ్డి, అధ్యక్షత న చిలుకూర్ లో జరిగిన ఆంధ్ర మహాసభ కార్యక్రమములో వాలంటీర్ గ పనిచేసిన దొడ్డ నరసయ్య సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితుడై 1942 సవత్సరములో పార్టీ సభ్యత్వం పొంది.నిజాం వ్యతిరేక ఉద్యమం,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాముల గుండాలు కౌలు పేరుతో చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా ఉద్యమకారుడు నరసయ్య ఈ మహా ఉద్యమములో పాల్గొని జైల్ జీవితాన్ని గడిపిన సందర్భాలు అనేకం. 1957 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో హుజుర్నగర్ ఎమ్మెల్యే గా గ్రామము నుండి చట్ట సభల్లో ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహించి చరిత్ర సృష్టించిన వ్యక్తి మన దొడ్డ నరసయ్య ఎమ్మెల్యే గా తనకు వచ్చిన జీతాన్ని పార్టీ కి ఇచ్చి పార్టీ ఇచ్చిన 250 రూపాయల ను తీసుకుని పార్టీ మీద ఉన్న గౌరవాన్ని మరింత పెంచిన మహా నాయకుడు. మన గ్రామ అభివృద్ధిలో కూడా తన పాత్రను విస్మరించలేనిది . చిలుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బాపూజీ గ్రంథాలయం అభివృద్ధిలో వారు ప్రముఖ పాత్ర పోషించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే చిలుకూరు బాపూజీ గ్రంథాలయ రజతోత్సవాలకు వివిధ రంగాలలో ప్రముఖులైన వ్యక్తులను పిలిపించి ఉమ్మడి రాష్ట్రంలో మన గ్రంథాలయానికి పేరు ప్రఖ్యాతలు రావడానికి విశేషమైన కృషి చేశారని అన్నారు నేడు పాలకవర్గాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై నేటి కమ్యూనిస్టు యువతరం దొడ్డ నర్సయ్య గారి స్ఫూర్తితో సమరశీల పోరాటాల నిర్వహించి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, దొడ్డ రమేష్, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వర్ రావు, వడ్డేపల్లి కోటేష్, పోలేబోయిన గంగాధర్, కస్తూరి సత్యం, దొడ్డ నాగేశ్వర్రావు, కొడారు శ్రీను, పిల్లుట్ల కృష్ణయ్య, కట్టెకోల చంద్రయ్య, అనంతుల రాము,కడారు మధు, మల్లెపంగు సూరిబాబు, జాన్ పాషా, కొండలు, దొంతగాని వీరస్వామి, సైదులు, ముత్యాలు , తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న తండ్రికొడుకులు

-గుండె ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత
-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ,జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)







హైదరాబాద్ లోని ప్రైవేటు వైద్యశాలలో గుండే ఆపరేషన్ నిమిత్తమై బొల్లినేని రాజగోపాల్ నాయుడు విశ్రాంత ఐఏఎస్ అధికారి,ఐఐటి రాయచూర్ మరియు గోవా చైర్ పర్సన్ కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం అని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర ఐపిఎస్ సూచనల మేరకు కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి,స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,వారి కుమారుడు పుట్ల కృతిక్ లు ఈ రోజు రక్త దానం చేయడం జరిగిందని ఐవిఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఒక ప్రక్క పోలీస్ శాఖలో విధులను నిర్వహిస్తూనే సామాజిక బాధ్యతగా రక్తదాన శిబిరాలు,తల సేమియా చిన్నారుల కోసం అవగాహన కార్యక్రమాలు, ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,పుట్ల కృతిక్ లకు అభినందనలు తెలిపారు.

# రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు

కామారెడ్డి ,జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026ను పురస్కరించుకొని కామారెడ్డిజిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బ్రిలియంట్, వాసవి స్కూల్?లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీమతి స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఉదయ్, మధు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయసులోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతున్న మెదక్







-ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తాం
-మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
-మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ లక్ష్యం
-అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం
-రూ 200కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం
-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 జనవరి

మెదక్ పదేళ్ల పాలించిన బి ఆర్ ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారనీ మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు విమర్శించారు. సోమవారం మెదక్ పట్టణంలోని జికెఆర్ గార్డెన్స్ లో రూ 90 లక్షల వడ్డీలేని రుణాలను మహిళా సంఘాలకు అందజేశారు.అనంతరం ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ లో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రేవంత్ సర్కార్ పనిచేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో మెదక్ దూసుకుపోతుందన్నారు.ఆరు నెలల్లో మెదక్ రూపు రేఖలు మారుస్తామన్నారు. అధికారంలోకి వచ్చినా రెండేళ్ల లో రూ 140కోట్ల తో అభివృద్ధి పనులు చేశామని, మరో రూ 100 కోట్ల అభివృద్ధి నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఆరు నెలల్లో పనులు చేసి చూపిస్తామన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చేసి చూపిస్తామన్నారు. బిఆరచవతీతీచస్ నేతలు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి మభ్య పెట్టారని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరోసారి మోసం చేస్తుందుకు వస్తున్నారని, వారి మోసాలకు లొంగకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. పేదలందరికి సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్లలో ఇళ్ళు లేని పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేరని, తాము అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామన్నారు. బి ఆర్ ఎస్ సర్కార్ విద్య, వైద్యాన్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. అత్యాధునిక హంగులతో రామాయంపేట లో రూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నామన్నారు.తెలంగాణ లో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయలకు రూ 30 కోట్లు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చి కి రూ 33 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చారని, పనులు కూడా జరుగుతున్నాయన్నారు. తమ అభివృద్ధి చూసి వచ్చే ఎన్నికల్లో తాము అడగకుండానే ఓట్లు వేస్తారన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ సునీత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్, బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్, గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, పోచేందర్, జ్యోతి, గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

**సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ**

మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 11మంది లబ్ధిదారులకు సుమారు రూ 5 లక్షల విలువ సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేదల వైద్యం కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పట్టణ మందుగుల గంగాధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్ కాంగ్రెస్ నేతలు తోడుపునూరి శివ రామకృష్ణ, దుర్గాప్రసాద్, బొద్దుల కృష్ణ లింగం, వసంత్ రాజ్, గోదల సాయి, నిఖిల్, అంజాద్, దయా సాగర్, ఉమర్, హరిత నర్సింగ్ రావ్, గాడి రమేష్, గూడూరి ఆంజనేయులు గౌడ్, పోచేందర్, జ్యోతి, గోదల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాద్రి చెరువు సాగు నీటిని విడుదల చేసిన సర్పంచ్ మల్లుగారి పద్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 19

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని వెంకటాద్రి చెరువు ఆయకట్టు సాగునీటిని స్థానిక సర్పంచ్ మల్లుగారి పద్మ విడుదల చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ చెరువులో నీరు పుష్కలంగా ఉన్నవని రైతులు పొదుపుగా వాడుకుంటూ రాబోవు వేసవికాలంలో వరికి నీటితో ఎలాంటి సమస్యలు రాకుండా రైతులందరూ కలిసికట్టుగా నీళ్లను వాడుకోవాలని కోరుతూ పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ రైతులు గంద్యడపు రమేష్ సాయిని వెంకటి స్వామి తోపాటు రైతులు పాల్గొన్నారు



## అదుపుతప్పి టేకు చెట్టును ఢీకొన్న ఆటో

-ఒకరు మృతి, ఇద్దరికీ అస్వస్థత
-గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ బి. గిరిధర్ రెడ్డి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని శ్రీహనుమాన్ తండా గ్రామానికి చెందిన, భూక్య దూద్య, తండ్రి దేవుల, 75 సంవత్సరాలు అను వ్యక్తి ఎరువులు తీసుకురావడం కోసం, గూడూరు మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో మట్వాడకు చెందిన, షేక్ నాగులు పాష, తండ్రి చాంద్మియా యొక్క టి/ ఆర్. నెంబర్ ఆటో లో వెళుతున్న క్రమంలో, శ్రీహనుమాన్ తండా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ సమీపంలో గల రోడ్డు పక్కన ఉన్న టేకుచెట్టుకు ఆటో ఢీకొని పల్టీలు కొట్టగా, ఆటోలో ఉన్న భూక్య దూధ్య, అతనితోపాటు ఉన్న మరో ఇద్దరు ఈసం పల్లవి 30 సంవత్సరాలు, యశ్వర్ధన్ 12 సంవత్సరాలు గలవారికి గాయాలుకాగా, వెంటనే 108 అంబులెన్స్ లో మహబూబాబాద్ లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స అందిస్తుండగా, రాత్రి 7 గంటల ప్రాంతంలో భూక్య దూద్య మృతి చెందాడు. మిగతా ఇద్దరు చికిత్స పొందుతున్నారు. ఇట్టి ఘటనపై మృతుడి కుమారుడు భూక్య లక్ష్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## తమ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి

-రైతు మల్లు బిక్ష రెడ్డి.

కోదాడ : జనవరి 19 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం లో తమకు వారసత్వంగా వచ్చిన ఒక ఎకరం ఇరవై ఏడు గుంటల భూమిని అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని మల్లు బిక్షా రెడ్డి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ ను కలిసి భూమికి సంబంధించిన అన్ని పత్రాలను అందించి సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు. తాము ఎన్నో ఏండ్లుగా అట్టి పొలాన్ని సాగు చేసుకుంటున్నామని రాత్రికి రాత్రి కొంతమంది వ్యక్తులు నాటు వేసిన భూమిని దున్ని అక్రమంగా ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులు అన్ని పరిశీలించి న్యాయం చేయవలసిందిగా కోరారు.

## మాఘ అమావాస్యకు రూ.16.87 లక్షల ఆదాయం

-గతేడాది కంటే ఈసారి రూ.3.74 లక్షలు పెరిగిన ఆదాయం



పాపన్నపేట, ప్రతినిధి జనవరి 19:(తెలంగాణ పత్రిక)

దేశంలోనే రెండో వనదుర్గ మాత ఆలయంగా.. జనమేజయుని సర్పయాగస్థలిగా వినతికెక్కిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమాత సన్నిధిలో ఆదివారం మాఘ అమావాస్యకు భక్తులు పోటెత్తారు. వేలాది మంది భక్తులు మంజీరాలో పుణ్యస్నానం ఆచరించారు. మాఘ అమావాస్య రోజున స్పెషల్ దర్శనం, ఒడి బియ్యం, కేశఖండనం, కుంకుమార్చన, మొక్కుబడి, సత్రము, విరాళాలు, అమ్మవారి ప్రసాదం టికెట్లపై రూ. 16.87,215 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. 2025 లో రూ. 13,13,170 ఆదాయం రాగా, 2026 లో రూ. 16,87,215 ఆదాయం వచ్చిందని గతేడాది కంటే ఈసారి రూ. 3,74,045 అధికంగా ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఏడుపాయలలో..అన్నమాచార్య సేవా ట్రస్ట్ సేవాలు



పాపన్నపేట, ప్రతినిధి జనవరి 19 :(తెలంగాణ పత్రిక)

మాఘ అమావాస్య సందర్భంగా ఏడుపాయలకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మాఘ స్నానాలు ఆచరించారు. వనదుర్గమ్మను దర్శించుకున్నారు. కరీంనగర్ శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు మమతా రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు సేవాలందించారు. లడ్డు విక్రయ కేంద్రం,క్యూ లైన్ వద్ద మహిళాలు క్రమ పద్ధతి పాటించి దర్శనం జరిగేలా తగు సేవాలు చేశారు.

## స్థానిక ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా

-వెల్దుర్తి సర్పంచ్ దండం ఆదర్శ్



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 19 (తెలంగాణ పత్రిక):

స్థానిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ నెరవేరుస్తున్నారు. గ్రామంలో కోతుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాన్ని రప్పించి ఇప్పటివరకు సుమారు 5,000 కోతులను పట్టించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. అలాగే స్మశాన వాటికలో నీటి ఎద్దడి కలగకుండా బోరు బావిలో కొత్త మోటార్?ను బిగించి అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామాభివృద్ధికి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని అన్నారు.

## కేసీఆర్ తోనే తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి

– గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 19 (తెలంగాణ పత్రిక):

తూప్రాన్ మున్సిపాలిటీ పది సంవత్సరాల కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి జరిగిందని గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సోమవారం తూప్రాన్ మున్సిపాలిటీ లోని 4వ వార్డులో బిఆరెస్ పార్టీ జెండాను పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పది సంవత్సరాల పాలనలోనే గ్రామ పంచాయతీ గా ఉన్న తూప్రాన్ ను మున్సిపాలిటీ గా చేసి ప్రత్యేక నిధులను ఇచ్చి తూప్రాన్ ను అభివృద్ధి చేశారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, మున్సిపల్ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి, సతీష్ చారి, సీనియర్ నాయకులు శలాక రాజేశ్వర శర్మ, జడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, బాబుల్ రెడ్డి పాల్గొన్నారు.

## మేడారం శ్రీ సమ్మక్క -సారలమ్మ తల్లులని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జనవరి 19 తెలంగాణ పత్రిక



శ్రీ మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లని దర్శించుకుని మొక్కులు చెల్లించి గద్దెల వద్ద కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సతీమణి దొంతి శాలిని రెడ్డి, కుమారుడు కూతురు దొంతి అవియుక్త్ రెడ్డి,దొంతి అనన్య రెడ్డి,అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు అదేవిధంగా ఆ తల్లుల దీవెనలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు

## స్వచ్ఛ భారత్ యాత్ర వాహనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా యాత్ర వాహనం 9వ రోజున కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వాటిని యంత్రాలలో వేయడం, తడి--పొడి చెత్త వేర్పాటు, వ్యర్థాల ద్వారా వస్తువుల తయారీ విధానాలపై ప్రదర్శన నిర్వహించారు. అలాగే జిల్లా అధికారులకు క్లీన్ అప్ డ్రైవ్పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వచ్ఛ భారత్ యాత్ర విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్లాస్ట్ ఇండియా ప్రపంచ స్థాయి ప్లాస్టిక్ ఎగ్జిబిషన్‌కు అనుసంధానంగా ఈ యాత్ర వాహనం ద్వారా ప్రతి



జిల్లాలో స్వచ్ఛ భారత్ సిబ్బంది ప్రతిరోజూ సుమారు 41 కిలోమీటర్ల మేర కాలినడకన ప్రయాణిస్తూ ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ యాత్ర 9వ రోజులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు చేరుకుందని, క్లీన్ డ్రైవ్ కార్యక్రమాల ద్వారా ప్రజలు, స్వచ్ఛంద సేవకులు కలిసికట్టుగా పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా చెత్త తొలగింపు, ప్లాస్టిక్ వ్యర్థాల



నివారణ, మొక్కల నాటకం వంటి కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెరుగుతుందని అన్నారు. క్లీన్ డ్రైవ్ యొక్క ప్రధాన ఉద్దేశం పర్యావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడమేనని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ (స్థానిక సంస్థలు), డిఆర్డీఓ పీడీ శ్రీ సురేందర్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## అధికారులు దయచేసి సమయపాలన పాటించండి

-సమయం12:20.. అయినా సార్లు రారు!
-కార్యాలయం వద్ద పడి కాపులు కాస్తున్న రైతులు
-ఉన్నతాధికారులను పర్యావేక్షణ లోపం..
ఉద్యోగులకు వరం
-కార్యాలయాల్లో గాడి తప్పిన సమయపాలన
-ప్రజావాణికి సైతం గైర్హాజరు

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 19:(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ కార్యాలయానికి ఒకరిద్దరూ ఉద్యోగులు ఆలస్యంగా వచ్చారంటే.. ఏవేవో కారణాలు చెబుతుంటారు. ఏకంగా వివిధ శాఖల అధికారులు, దిగువ స్థాయి ఉద్యోగులందరూ ఉదయం 11:30 గంటలు దాటిన కార్యాలయానికి రాకపోతే.. తమ పరిస్థితి ఏంటని వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిబ్బంది వివిధ సమయాల్లో రావడంతో ఇబ్బందుల పాలవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాపన్నపేట అగ్రికల్చర్ కార్యాలయంలో సమయం



12 అవుతున్న కార్యాలయానికి ఏఓ, సిబ్బంది రాకపోవడం గమనార్హం ఏవో శ్రీనివాస్ రాజుకు ఫోన్లో సంప్రదించగా 12:10 అవుతున్న ఇప్పుడు వస్తున్న కార్యాలయానికి.. మెదక్ లో ఉన్నానని బదులిచ్చారు. ఇద్దరూ ఏఈఓ లకు సంప్రదించగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ నిమిత్తం గ్రామాలకు వచ్చామని సమాధానం ఇచ్చారు. వారి కంటే ముందే కార్యాలయానికి వచ్చిన రైతులు గంటల తరబడి కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి దేవరాజును వివరణ కోరగా.. 12 అవుతున్న ఏవో కార్యాలయానికి ఇంకా రాకపోవడం ఏంటని.. ఏఈవో లు గ్రామాలకు వెళ్లి ఉండవచ్చని.. వెంటనే మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని సమాధానమిచ్చారు.

-ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమే కారణం..

అధికారులు, కిందిస్థాయి సిబ్బంది సమయపాలన పాటించక పోవడమనేది ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలని, అధికారులు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

-ప్రజావాణికి గైర్హాజరు..

ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సైతం అధికారులు గైర్హాజరవుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ఆయా శాఖల అధికారులు హాజరు కాలేదు. వచ్చిన అధికారులు సైతం ఒక్కొక్కరుగా 11:30 వరకు తాపీగా చేరుకున్నారు.

## శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

-త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు జరగాలి
-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పాపన్నపేట, ప్రతినిధి జనవరి 19 (తెలంగాణ పత్రిక) :

కొడపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల పాఠాల బోధన,ఎలా చదువుతున్నారు. హాజరు ఎలా ఉంది. అని అడిగారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండి



చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని,విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టు లలో వెనకబడి ఉన్నారో తెలుసుకొని వారి పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కొడపాక గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈసందర్భంగా హౌసింగ్ ఏఈ అరుణ్,గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

కరీంనగర్ టౌన్,జనవరి19(తెలంగాణ పత్రిక)

విడ్స్ స్వచ్ఛంద సంస్థ,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రోజున నగునూరు గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి యుగంలో డిజిటల్ లావాదేవీలు,ఆన్?లైన్ సేవలు మన దైనందిన జీవితంలోభాగమయ్యాయనీ,బ్యాంకింగ్,విద్య,వైద్యం,ప్రభుత్వ సేవలు అన్నీ ఆన్?లైన్ ద్వారా అందుబాటులోకి వచ్చాయని, అయితే ఈ సౌకర్యాలతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్న దృశ్య ప్రజల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడానికి ఈ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మానకొండూర్,విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై,అంక్లైమ్డ్ డిపాజిట్ల,సామాజిక భద్రత



పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యంగా ప్రజలకు ఆన్?లైన్ మోసాలు,ఫిషింగ్ కాల్స్,నకిలీ లింకులు, ఓటిపి మోసాలు,సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల గురించి వివరించారు. ముఖ్యంగా బ్యాంక్ వివరాలు,ఏటీఎం పిన్, ఓటీపీ వంటి గోప్య సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని అవగాహన కల్పించారు.సైబర్ నేరాలు జరిగితే ఎవరిని సంప్రదించాలి,ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై కూడా స్పష్టమైన సమాచారం అందించారు.కేంద్ర ప్రభుత్వము ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ హెల్ప్?లైన్ నంబర్ 1930 , సైబరక్రైమ్.గవర్నమెంట్.ఇన్ వెబ్?సైట్ గురించి ప్రజలకు తెలియజేశారు.మహిళలు,వృద్ధులు, విద్యార్థులు వంటి వర్గాలు సైబర్ నేరాలకు ఎక్కువగా గురవుతున్న నేపథ్యంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో సైబర్ భద్రతపై చైతన్యం పెరిగింది.ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీలు చేసే సమయంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలకు స్పందించకుండా ఉంటే సైబర్ నేరాలను నివారించవచ్చు అని ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ తొర్తి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాగరిక,క్రాంతి కుమార్,గ్రామ పెద్దలు,గ్రామసర్పంచ్,ఉపసర్పంచ్,కార్యదర్శి,వార్డు సభ్యులు,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం నామమాత్రంగా మారాయి

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 19 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల కేంద్రంలో నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రస్తుతం నామమాత్రంగా మారాయి. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కెమెరాలు నిర్వహణ లేక మొరాయించడంతో దొంగతనాలు, అక్రమ రవాణా పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిందితులను పట్టుకోవడం పోలీసులకు సవాల్‌గా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కెమెరాలను పునరుద్ధరించి రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఆరేళ్లకే జాతీయ చెస్ వేదికపై షాజ్వా మెరుపులు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 19:

చిన్నవయసులోనే తన ఎత్తుగడలతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తూ చెస్ బోర్డుపై సంచలనం సృష్టిస్తున్న చిన్నారి షేక్ షాజ్వా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వయసు కేవలం ఆరు సంవత్సరాలే అయినప్పటికీ చెస్ ఆటలో అసాధారణ ప్రతిభను కనబరుస్తూ అందరి ప్రశంసలు అందుకుంటోందన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్?కు చెందిన షేక్ సాజిత్, షేక్ ఘోరీల కూతురు అయిన షేక్ షాజ్వా (6) సికింద్రాబాద్?లోని సెయింట్ ఆన్స్ స్కూల్?లో యూకేజీ చదువుతోంది. చిన్నప్పటి నుంచే చెస్?పై ఆసక్తి పెంచుకున్న ఈ చిన్నారి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పాల్గొని సుమారు 80 మెడల్స్ గెలుచుకుని



ఔరా అనిపించింది. ఇటీవల అస్సాం రాష్ట్రంలో ఆల్ అస్సాం చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 14వ జాతీయ స్కూల్ అండర్-7 చెస్ ఛాంపియన్?షిప్ 2025లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర స్థాయిలో టాపర్?గా నిలిచి, జాతీయ స్థాయిలో 9వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా చింతల్?లోని బిఆరచవతీతీచస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ మైనార్టీ నాయకులు షేక్ సాజిత్ ఆధ్వర్యంలో బిఆరచవతీతీచస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్?ను చిన్నారి షేక్ షాజ్వా కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లిటిల్ చెస్ ఛాంపియన్ షేక్ షాజ్వాను అభినందించి, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. చెస్ రంగంలో షేక్ షాజ్వా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆమె ఉజ్వల భవిష్యత్తుకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హామీ ఇచ్చారు. యంగ్ గ్రాండ్ మాస్టర్‌గా ఎదగడమే తన లక్ష్యమని చిన్నారి షేక్ షాజ్వా తెలిపింది.

# పొగాకు ఉత్పత్తులకు విద్యార్థులు దూరంగా ఉండాలి

-సైకాలజీ డాక్టర్ పి.దుర్గా

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 19 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు రహిత యువత ప్రచారం లో భాగంగా మెడికల్ డిపార్ట్మెంట్ మెదక్ నుండి పి. దుర్గ, సైకాలజిస్ట్ మరియు సురేష్ కుమార్, సోషల్ వర్కర్ ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పొగాకు ఉత్పత్తులైన బీడీలు, తంబాకు,సిగరెట్,జార్ద, గుట్కా పాన్ మసాలా గంజాయి లాంటి పదార్థాలు వాడకం ద్వారా ఎలాంటి



రోగాలు సంభవిస్తాయో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో నికోటిన్ మత్తు పదార్థం ఉంటుందని దీని ద్వారా క్యాన్సర్ సంభవిస్తుందని విద్యార్థులకు పటం ద్వారా శరీర భాగాలకు క్యాన్సర్ ఎలా సంభవిస్తుందో అర్థవంతంగా వివరించడం జరిగింది. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. ఇంటి వద్ద ఆహారం తీసుకోవాలని, బయట జంక్ ఫుడ్ తినకూడదని తెలియజేశారు. వీటితోపాటుగా విద్యార్థులకు శరీరమే కాకుండా మానసిక రోగాలు ఎలా సంభవిస్తాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, అర్చన, జయసుధ, వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, శ్రీనివాసరావు, అమూల్య, సునీత, నవనీత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తప్పుడు జీవోలు అంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దైవసాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా

-కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండం రామానంద్ వాక్యాలు పూర్తి సమాజాన్ని భయభ్రాంతులకు గురయ్యే విధంగా ఉన్నాయి..

-ఎవరు ఎవరినీ తరిమికొడతారో ప్రజలు ఆలోచిస్తున్నారు ..

-పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణ అభివృద్ధి..

-పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులు జీవోలు చిత్తుకాగితంతో సమానం అన్నారు కదా.......

-మున్సిపాలిటీ కి ఎన్ని కోట్ల నిధులు తెచ్చాడో మీ మాజీ కౌన్సిలర్లని అడుగు......

-మా పార్టీ మాజీ కౌన్సిలర్లు వస్తాం......

-దమ్ముంటే మీ పార్టీ మాజీ కౌన్సిలర్ల ను రమ్మనండి వారితోపాటు మీరు కూడా రండి.....

గ్నవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం లో లేదా హనుమాన్ ఆలయంలో ప్రమాణం చేయడానికి మేము సిద్ధం......

-మీరు సిద్ధమేనా అని.... సవాల్ విసిరిన మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం......

నర్సంపేట జనవరి 19 తెలంగాణ పత్రిక

తప్పుడు జీవోలు అంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



దైవసాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా..1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండం రామానంద్ మాట్లాడిన వాక్యాలు పూర్తి సమాజం భయభ్రాంతులకు గురి అయ్యే విధంగా ఉన్నాయి అని అన్నారు..తెలంగాణ ఉద్యమ నేత ట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నే మీరు ఈ విధంగా కించపరిచే లాగా మాట్లాడితే..మరి రేపటి రోజున సామాన్యులు పరిస్థితి ఏంటో ప్రజలు ఆలోచన చేయడం జరుగుతుందని అన్నారు.. పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధుల జీవో చిత్తు కాగితంతో సమానం అన్నారు కదా..నా సహచర మాజీ కౌన్సిలర్ నీ సతీమణి పెండం లక్ష్మినీ అడుగు.. మీ పక్కనే ఉన్న పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బత్తిని రాజేందర్, వేముల సాంబయ్య,ఓర్సు అంజలి,ఏలుకంటి విజయ్,ముల్కల వినోద వారిని అడుగు..ఆనాడు మున్సిపల్ తీర్మానం చేసి..చిత్తు కాగితాల మీదనే సంతకాలు పెట్టారా అని మండిపడ్డారు.. ఆనాడే మున్సిపల్ లో తీర్మానమై టెండర్ అయి ఉన్న పనులను రద్దుచేసి...గత రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ..మున్సిపల్ ఎన్నికలు రాగానే ఆ నిధులతోనే మీ కాంట్రాక్ట్ పేరు మీద టెండర్ వేసుకొని అక్కడక్కడ పనులు చేస్తున్నారు..ఆ చిత్తు కాగితానికి సంబంధించిన నిధులతోనే ఈరోజు సిసి రోడ్లు,డ్రైనే లు పోస్తున్నారని విషయాన్ని మర్చిపోకని గుర్తు చేసుకో అని ఎద్దేవా చేశారు.. అవి నిజంగా చిత్తు కాగితాలే అని నిరూపించగలుగుతారా అని అన్నారు.. మా పార్టీ మాజీ కౌన్సిలర్స్, నాయకులు వస్తాం...మీ పార్టీ మాజీ కౌన్సిలర్స్,నాయకులు రాండి..వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో లేదా మీ ఇంటి వెనకాలే ఉన్న హనుమాన్ ఆలయంలో ప్రమాణం చేయడానికి మేము సిద్ధము, మీరు సిద్ధమేనా అని డిమాండ్ చేశారు..పెద్ది సుదర్శన్ రెడ్డి మీద తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో వార్డు బిఆరచవతీతీచస్ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంత జరిగేందుకు పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి

-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి.

-పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులతో

-ఎస్పీ రోహిత్ రాజ్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 19

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు,సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని,ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు




తప్పవని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు.న్యాయాధికారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా,నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి



రవాణా,మట్కా,పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎర్రియు-ఎలివ్ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్ సిఐలు,ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: శ్రీశైలం గౌడ్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ జనవరి 19:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్?ఏఎల్ రాఘవేంద్ర కాలనీ (సుచిత్ర)లోని శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం పంచమ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అమ్మవారి కృప అందరిపై ఉండాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. తదుపరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, నాగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాజేశ్వర్, సిహెచ్ రాజు, దిద్దీ బాలరాజు, ఆచార్యులు, గుమ్మడి మధుసూదన్ రాజు, ప్రవీణ్ కుమార్, జ్ఞానేశ్వర్, బాలప్ప, కుంట పద్మ, కల్పన, అరుణ రెడ్డి, శ్రీకాంత్, రమేష్ మంజూల్కర్?తో పాటు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

-సహయోగ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం మడగూడ గ్రామానికి చెందిన, యాప కిరణ్ ఇల్లు పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న సహయోగ్ ఫౌండేషన్ సభ్యులు కొనుకటి ప్రశాంత్, బండి రంజిత్, నాలి భరత్ యాదవ్, వజ్జ రవివర్మ లు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి దాతృత ఔన్నత్యాన్ని చాటుకున్నారు. ఆర్థిక సహాయం చేసిన సహయోగ్ ఫౌండేషన్ వారిని గ్రామస్తులు కొనియాడారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జుక్కలచవతీతీచమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



కామారెడ్డి, జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంబిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బిచ్కుంద పట్టణంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తూ వారి గౌరవాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని అన్నారు.మహిళల సంక్షేమం, సాధికారతే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ పేదల అభ్యున్నతికోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , మున్సిపల్ కమిషనర్ , పార్టీ మండల అధ్యక్షులు, స్థానిక మండల నాయకులు, మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## నూతన ని ఆవిష్కరించిన కొలను హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 19:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా "నినాదం దినపత్రిక -- 2026 నూతన సంవత్సర క్యాలెండర్"ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. బాచుపల్లిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొలన్ హన్మంత్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చే బాధ్యతాయుత పాత్రను మీడియా నిర్వహించాలన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని, నినాదం దినపత్రిక ప్రజల గొంతుకగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సర క్యాలెండర్ దినపత్రిక అభివృద్ధికి మరింత దోహదపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంజీవ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్ పటేల్, చందు ముదిరాజ్, రాజు చారి, గోగికర్ కరణ్, శ్రవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్టు విద్యాసాగర్ గుండెపోటుతో హఠాన్మరణం

-సంతాపం ప్రకటించిన టీడబ్ల్యూజేఎఫ్

తెలంగాణ పత్రిక జనవరి 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



సీనియర్ ఫోటో జర్నలిస్టు ఎం. విద్యా సాగర్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. సూరారంలో నివాసం ఉంటున్న ఆయన పలు దినపత్రికల్లో ఫోటో జర్నలిస్టుగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన వయసు 62 సంవత్సరాలు. విద్యాసాగర్ కు భార్య ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. ఫోటో జర్నలిస్టు విద్యాసాగర్ అకాల మరణం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విచారకరం వ్యక్తం చేస్తూ, సంతాపం తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# బిచ్కుంద మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేయాలి

- జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతార

కామారెడ్డి, జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారతీయ జనతా పార్టీ బిచ్కుంద మండల పార్టీ అధ్యక్షుడు శెట్పల్లి విష్ణు ఆధ్వర్యంలో సోమవారం బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల సమావేశం లో బిజెపి కార్యకర్తలతో రాబోయే ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బిచ్కుంద మున్సిపల్ పీఠం మున్సిపల్ ఆఫీస్ పైన కాషాయ జెండా ఎగరవేసే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పని చేయాలని మరియు బిచ్కుంద మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పోటీ చేసే అభ్యర్థుల యొక్క పేర్లను తీసుకోవడం జరిగింది బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులలో భారతీయ జనతా పార్టీ గట్టి పోటీ ఇస్తుందని ఇతర పార్టీలతో పొత్తు ఉండబోమని మండల అధ్యక్షులు విష్ణు తెలపడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార బిజెపి పెద్ద సంఖ్యల్లో ఆశావాహులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ జనవరి 19:



కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్ రెడ్డి నగర్?లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లే అవుట్ డిస్ప్లే బోర్డును బిఆరచవతీతీచస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ వాసులంతా ఐక్యతతో ముందుకు సాగితేనే కాలనీ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తే మౌలిక వసతుల కల్పన మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.ఎం. గౌరీష్, కాలనీ అధ్యక్షులు పి. దుర్గారెడ్డి, ఉపాధ్యక్షులు భగీరథరెడ్డి, నాగభూషణం, వర్కింగ్ ప్రెసిడెంట్ జలునాథ్ భాను, వేమారెడ్డి, సలహాదారులు సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య, రామారావు, లింగారెడ్డి, శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి కార్తీక్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, యువ నాయకులు గిరిధర్, రమణా రెడ్డి, వెంకట్, ఆంజనేయులు, అజయ్ చారి, బొంబాయి శ్రీను, జయం చారి, రమేష్?తో పాటు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కామారెడ్డి ,జనవరి 19, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంమద్నూర్ మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. బీజేపీ జిల్లా యువ నాయకులు రౌత్ వార్ కృష్ణ పటేల్ , బీజేపీ నాయకుడు బొమ్మ శ్రీరామ్ బిచ్కుంద బీఆరచవతీతీచస్ మండల యూత్ అధ్యక్షుడు గణేష్ గొండ బీఆరచవతీతీచస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు వీరందరికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, భావజాలం చాలా గొప్పదంటూ కొనియాడారు. ప్రతీ పేద వాడికి కూడు, గూడు, గుడ్డ అందించి సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేలా చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల అభ్యున్నతి కోసమే పాటు పడుతుందని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ సిలిండర్స్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి పెంపు మొదలగు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు



ఆకర్షితులై బీఆరచవతీతీచస్ , బీజేపీ పార్టీల నుండి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా యువత కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ఆసక్తి కనబరుస్తుండడం శుభపరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వారి యొక్క సేవలను పార్టీ బలోపేతం కోసం వినియోగించుకుంటామని, అంతేకాకుండా సమర్థులైన వారికి సముచిత స్థానం కల్పిస్తాని భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నిస్వార్థమైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తనే తన రాజకీయ వారసుడు అని మరోసారి సభా వేదిక సాక్షిగా చెప్పారు. పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పని చేసినా, పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడినా, ఎంతటి వారినైనా ఉపేక్షించబోనని, కఠినచర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అందరం సమిష్టిగా పనిచేస్తూ పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా మన ప్రణాళికలు ఉండాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటినట్లుగా, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా పని చేయాలని, బిచ్కుంద మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని, అందుకోసం ప్రతీ ఒక్కరూ కంకణ బద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేపై ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత పదిహేనేళ్లలో జుక్కల్ నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా అదః పాతాళానికి తొక్కినోడు, కనీసం బిచ్కుందను మున్సిపాలిటీ చేయించలేని అసమర్థుడు ఏ మొహం పెట్టుకొని మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వస్తాడు అంటూ నిప్పులు చెరిగారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆరచవతీతీచస్ పార్టీని బొంద పెట్టాలని చెప్పారు. జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికై తాను చిత్త శుద్ధితో అహర్నిశలు పనిచేస్తున్నానని, బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్నూర్ మండల పరిధిలోని గ్రామాలలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లు అందరూ గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగాలని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా పని చేయాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ప్రతీ సర్పంచ్ కు తన యొక్క సంపూర్ణ సహకారం ఉంటుంది అని, గ్రామానికి ఏం కావాలన్నా అడగడానికి సంకొచించవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మండల అధ్యక్షులు,స్థానిక మండలబి నాయకులు, స్థానిక సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందుకు మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీల నిరసన

-42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేశాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి.... బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 19:(తెలంగాణ పత్రిక):-

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందుకు ఈరోజు స్థానిక మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహం వద్ద కళ్లకు నల్ల గంతలు కట్టుకొని బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. బీసీలకు అన్ని పార్టీలు మోసం చేస్తూనే ఉన్నాయని అన్నారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎంతో వెనుకబడి ఉన్నారని



అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీలను వాడుకొని వదిలేస్తున్నాయన్నారు బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజిక అన్ని రంగాల్లో 42% రిజర్వేషన్లు సాధించే దిశగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు సర్పంచ్ ఎన్నికల్లో కూడా బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున డబ్బు ప్రవాహం ఉంటుందని కనుక బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తేనేఎక్కువ మంది కౌన్సిలర్ గా చైర్మన్ గా అయ్యే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ఇప్పటికైనా బీసీలంతా పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాల్లో బీసీలను బరిలో దింపి బీసీల ఓట్లు బీసీలకు వేసుకొని జనాభా దామాషా ప్రకారం మేమేంతో మాకు అంత వాటా కొరకు బీసీల బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యర్రబెల్లి దుర్గయ్య, రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, కే కోటయ్య, ఎం ఎంకన్న, బలరాం, సోయల్ శివయ్య, కిరణ్, కిషన్, విజయ్, సతీష్, శ్రీకాంత్, కృష్ణ, శివయ్య, జాంగిర్, సత్యం, శ్రీనివాస్, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలను శ్రీరాముని వలె ఆదర్శంగా పరిపాలించాలి

-ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా / గీసుకొండ : జనవరి 19 తెలంగాణ పత్రిక

నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలను శ్రీరాముని వలె ఆదర్శంగా పరిపాలిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.దేశంలోనే ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందిన గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో, జిల్లాలోని 11 మండలాలకు చెందిన నూతన సర్పంచుల కోసం నాలుగు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. సోమవారం నిర్వహించిన మొదటి విడతలో భాగంగా గీసుకొండ, సంగెం, చెన్నారావుపేట మండలాలకు చెందిన 84 మంది సర్పంచులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ శిక్షణ తరగతుల ప్రధాన ఉద్దేశం అన్ని ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కల్పించి, గ్రామ పరిపాలనను ఎలా సమర్థవంతంగా నిర్వహించాలో నేర్పించడమేనని కలెక్టర్ తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము



చేయకుండా పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలన నిర్వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి స్పష్టమైన ప్రణాళిక రూపొందించుకొని నిరంతరం కృషి చేయాలని కోరారు.సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికలు, విపత్తుల సమయంలో సర్పంచుల పాత్ర, డిజిటల్ సైన్ వినియోగం, ఆదర్శ గ్రామపంచాయతీల నిర్మాణం వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.విద్య, వైద్యం నిరుపేదలకు అందేలా సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సామాజిక అభివృద్ధి సాధించే దిశగా పని చేయాలన్నారు. మానవత్వ కోణంతో సేవాభావంతో పాలన సాగించాలని సూచించారు. డిజిటల్ గవర్నెన్స్?కు అనుగుణంగా పని చేస్తూ సాంకేతికతను వినియోగించుకోవాలని తెలిపారు.అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు (మోరల్ స్కిల్స్) వంటి అంశాలపై కూడా సర్పంచులకు అవగాహన అవసరమని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచులదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు.వరంగల్ మహానగరం రాష్ట్రంలో రెండో రాజధానిగా అవతరించబోతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి పలుమార్లు పేర్కొన్న విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సర్పంచులు ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను వినియోగిస్తూ స్మార్ట్ పాలన అమలు చేసి వరంగల్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, టీవోటీలు పాక శ్రీనివాస్, కూచన ప్రకాష్, చంద్రకాంత్, జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, సర్పంచ్ కూసం స్వరూప రమేష్, మూడు మండలాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం

ఎస్సై శ్రీధర్ రెడ్డి

మేడిపల్లి తెలంగాణ పత్రిక జనవరి 19

'అరైవ్ అలైవ్' కార్యక్రమన్ని మేడిపల్లి పోలీసులు నిర్వహించారు. ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి. యువత తాగి డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. అందరూ నియమాలు పాటించి రోడ్డు దుర్ఘటనలు నివారించాలని, వాహనాలు నడిపేటప్పుడు వేగంగా వెళ్ళవద్దు అని రోడ్డుపై ఉన్న సూచిక బోర్డులను గమనించాలని, అతివేగం వల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని తెలిపారు. బ్లాక్ స్పాట్స్ వద్ద పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని నిత్యం ప్రమాదాలు సంభవించకుండా ప్రజలు జాగ్రత్త పడాలని అన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్

# గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్

-నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం లో సర్పంచ్లకు దిశా నిర్దేశం
-నిష్పక్షపాతంగా గ్రామాల్లో పని చేయాలి
-పల్లెలో సుపరిపాలన బాటలు దిశగా అడుగులు
-సర్పంచుల పని తీరుపై రాష్ట్రంలో గ్రామాలకు గుర్తింపు
-గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం
-కుల ,మత ,జాతి రాగద్వేశాల కు అతీతంగా పని చేయాలిం
-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19జనవరి

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం పాపన్నపేట,నర్సింగి,మెదక్ ,హవేలీఘనాపూర్ (4 ) మండలం లోని దాదాపు 100 మంది సర్పంచులకు 5 రోజులపాటు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని,ఈ శిక్షణ కార్యక్రమం లో సర్పంచులు పంచాయతీ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లోని గ్రామ పాలన విధులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక నిర్వహణ, గ్రామాభివృద్ధి పథకాలు వంటి,విపత్తుల సమయం లో సర్పంచ్ ల పాత్ర, డిజిటల్ సైన్, ఆదర్శ గ్రామపంచాయతీ ల నిర్మాణం తదితర అంశాలపై సర్పంచ్?ల బాధ్యతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, పంచాయతీ రాజ్ చట్టం లోని ప్రతీ అంశాన్ని సర్పంచ్ లు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్య, వైద్యం నిరుపేదల కు అందేలా సర్పంచ్ లు కృషి చేయాలన్నారు మానవత్వ కోణం లో పని చేయాలనీ సూచిస్తు..... డిజిటల్ గవర్ననెన్స్ కి దోహద పడాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, మోరల్ స్కిల్స్, తదితర అంశాల పైన కూడా సర్పంచ్ లకు అవగాహన ఉండాలన్నారు గ్రామాల్లోని సర్పంచు లు గ్రూప్ రాజకీయాలకు అతీతంగా ఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృధి చేయాలనీ,నిరుపేదల అభివృద్ధి సర్పంచులతోనే సాధ్యం అవుతుందని,గ్రామం అంటేనే స్వచ్ఛమైన వాతావరణం అని వివరించారు.గ్రామ స్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా మంచి - చెడుల న్యాయ నిర్ణేత సర్పంచ్ దే అని అన్నారు. వార్డులలో ఓటు వేసిన వారిని...ఓటు వేయని వారిని ప్రభుత్వ పథకాల్లో సమాన స్థాయిలో చూడాలన్నారు. కుల ,మత ,జాతి రాగద్వేశాలు ఉండొద్దు అని,బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,కుల నిర్మూలన,మూఢనమ్మకాల నిర్మూలనలో సర్పంచ్ లదే కీలక పాత్ర అని స్పష్టం చేశారు. వివిధ శాఖల తో సమన్వయం చేసుకొని, రోడ్డు నిర్మాణాలు ఇతర గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో పోటీ పడాలన్నారు. గ్రామాల్లో ఎన్నికలు రాజకీయ పార్టీల గుర్తులమీద కావని స్వతంత్రంగా గుర్తులు కేటాయిపు ద్వారా జరగడం గ్రామాల్లో రాజకీయాలు ,గ్రూప్ తగాదాలు లేకుండా చూడడమే అన్నారు చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి,సామాజిక అభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. గ్రామాల్లో మరుగు దొడ్లు ఉపయోగించాలన్నారు. మరుగు దొడ్లు లేకపోతే కట్టించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు చెత్త సేకరణ,పిచ్చి మొక్కల తొలగింపు,వర్షాకాలంలో నీటి నిల్వ తొలగింపు,సీజనల్ అంటూ వ్యాధుల రాకుండా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలన్ని సర్పంచులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ పి రవీందర్, డి పి వో యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు, మాస్టర్ ట్రైనర్ లు డి ఎల్ పి వో సురేష్, సాయిబాబా, ఎం పి డి ఓ లు చిన్న రెడ్డి, షాజీవోద్దీన్,తిరుపతి రెడ్డి,మోజామ్, మహిపాల్ రెడ్డి, ముజీబ్, సర్పంచ్లు ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,ఎంపీ బలరాం నాయక్

-అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం



నర్సంపేట జనవరి 19 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలోని మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వడ్డీ లేని రుణాలు రూ.1 కోటి 61 లక్షల విలువైన చెక్కును మహిళా సంఘాలకు అందించారు. అదే విధంగా మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మహిళలకి చీరలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమవారం రోజు 1 కోటి 61 లక్షల విలువైన వడ్డీని మహిళల ఖాతాల్లో నేటి నుండి జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రతీ మహిళా ప్రభుత్వ ఆర్థిక సహకారం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు.ప్రతీ మహిళా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించి ప్రభుత్వ రుణాల సహాయంతో ప్రతీ నెల ఎంతో కొంత సంపాదించుకోవాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నర్సంపేట పట్టణ మహిళా సంఘాల సభ్యులకు 15 కోట్ల రూపాయలు రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్ ,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గారు, మెప్మా పీడీ రేణుక,మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్,మునిసిపల్ కమిషనర్ భాస్కర్,తహశీల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు బాధ్యతలను సమగ్రంగా అవగాహన చేసుకోవాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి, జనవరి 19, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోనూతనంగా ఎన్నికైన సర్పంచుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారంజ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్దపంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 532 గ్రామపంచాయతీలకు చెందిన సర్పంచులకు తేదీ 19.01.2026 నుండి 28.01.2026 వరకు షెడ్యూల్ ఖరారు చేయబడి మొదటి విడతలో భాగంగా తేదీ 19.01.2026 నుండి 23.01.2026 వరకు దోమకొండ, లింగంపేట్, బాన్సువాడ, మహమ్మద్?నగర్, బిక్నూర్ మండలాలకు చెందిన సర్పంచులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని ఈ క్రమంలో సోమవారం మొదటి రోజు 16 మంది సర్పంచులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచులు, ఉపసర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలను సమగ్రంగా అవగాహన చేసుకొని గ్రామసభల నిర్వహణ, ఆదాయ వనరుల పెంపు, నిధుల సమర్థవంతమైన వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఎనిమిది మంది టిఓటిలు నిర్వహిస్తున్నారనీ టిఓటిలుగా డిఎల్పిఓ సురేందర్, డిఎల్పిఓ ఎల్లారెడ్డి, ఎంపీడీవో ఎస్.ఎస్. నగర్, ఎంపీడీవో రామారెడ్డి, అడిషనల్ డిఆర్డీఓ, ఎంపీఓ (థర్డ్ వై), ఎంపీఓ ఎస్.ఎస్. నగర్, ఈసీ బిక్నూర్, ఎంపీఓ లింగంపేట్ శిక్షణ అందిస్తున్నారు.

# వేములవాడ పట్టణంలో సీసీ రోడ్లు డ్రైనేజీలు, సీసీ కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్



వేములవాడ, జనవరి,19, తెలంగాణ పత్రిక.

ేములవాడ పట్టణంలో 28 వార్డుల్లో 4 కోట్ల 20 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీలు, సీసీ కల్వర్టుల నిర్మాణానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. విప్ మాట్లాడుతూ.రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది..దలరాజన్న ఆలయంలో అభివృద్ధిలో భాగంగా నేడు రాఫ్టింగ్ పనులు జరుగుతున్నాయి..రాజన్న ఆలయం అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం నూతన టెక్నాలజీ అనుసరిస్తూ ముందుకు పోతున్నాం..పనులు వేగంగా జరుగుతున్నాయి..నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ సన్నిధిలో రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారు..ప్రజా ప్రభుత్వంలో వందల కోట్లతో రాజన్న ఆలయం మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం..గత ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైంది. ప్రజా ప్రభుత్వంలో అన్ని దేవయాలను అభివృద్ధి చేస్తున్నాం..గత పది సంవత్సరాలలో వారు వేసిన అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితమైంది..కానీ ప్రస్తుతం మేము వేస్తున్న శిలాఫలకాలు టెండర్లు పూర్తి కావడం జరిగింది..కొంతమంది వేములవాడ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారు.. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 42 కుల సంఘాలకు నిధులు ఇచ్చాం.. కనీసం గత ప్రభుత్వ హయాంలో గుడి చెరువులో మూలవాగులో మురికి నీరు కలుపకుండా చూడాలని అనే సోయి కూడా లేదు..అభివృద్ధికి అడ్డం పడటం మానుకోవాలి..ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలి..

# మహామండపం పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి,19, తెలంగాణ పత్రిక.

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత,పురోగతిపై అధికారులతో చర్చించారు..నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..కాగా సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ని అడిగి తెలుసుకున్నారు.



# సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చండూరు తెలంగాణ దినపత్రిక జనవరి 19

నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కేంద్రంలో సగర సంఘం జిల్లా అధ్యక్షుడు నేర్లకంటి రవి సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి బల్గూరి కరుణాకర్ సగర ఆధ్వర్యంలో సోమవారం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రవి మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలలో సగర జాతి నుండి పోటీ చేసి సగరుల ఐక్యతను చాటాలని, రాజకీయంగా సగరులు అభివృద్ధి చెందాలని సగర జాతి నుండి పోటీ చేసి అభ్యర్థులకు సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లెట్ల మారయ్య సగర, సత్తయ్య సగర, వేణు సగర చంద్రయ్య సగర, బిక్షమయ్య సగర, శీను సగర, శ్రీకాంత్ సగర, గంట వెంకన్న సగర, వడ్డేపల్లి సుబ్బయ్య సగర, భాస్కర్ సగర, పుల్లయ్య సగర, రమేష్ సగర, రాంబాబు సగర, పెద్ద మారయ్య సగర, వెంకన్న సగర, కొలుగూరి రమేష్ సగర, రాంగోపాల్ సగర, హనుమంతు సగర, ఆంజనేయులు సగర, నవీన్ సగర, రాజు సగర, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యం , క్రమశిక్షణ

క్రీడాకారులకు ప్రథమ చికిత్స కిట్ల పంపిణీ



ఇల్లంతకుంట జనవరి 19 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో కింగ్స్ లెవన్ పీఎల్పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్?లో భాగంగా క్రీడాకారులకు సోమవారం ప్రథమ చికిత్సకు అవసరమైన మందుల కిట్లను దుద్దెడ రాజు దేవి దుర్గా మెడికల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో జీవిస్తూ అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఆటల ద్వారా స్నేహభావం, క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు.అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు క్రీడాకారులను ప్రోత్సహించిన దుద్దెడ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిరణ్ రెడ్డి, అనిల్ కుమార్, సాయి, వేణు, రజినీకాంత్?తో పాటు యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వాణినీకేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కరీంనగర్ టౌన్,జనవరి19(తెలంగాణ పత్రిక)

వాణినికేతన్ బాలవిహార్ ఉన్నత పాఠశాల కరీంనగర్ (1995-96 పదవ తరగతి) విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సోమవారం రోజున ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా అప్పటి పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఆత్మీయ జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమాలు, సాంస్కృతిక, ఆటపాటలతో, ఉపాధ్యాయుల మధుర ఉపన్యాసాలతో సమ్మేళన కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.



## నూతనంగా ఎన్నికైన సర్పంచులను ఘనంగా సన్మానించిన.... ఎంపీడీవో జి వంశీధర్



మాడుగులపల్లి/నల్గొండ/జనవరి 19:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలం లోని వి ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులను ఎంపీడీఓ జి వంశీధర్, ఎంపీఓ టీ సంగీత, ఏపీవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి, హోసింగ్ ఏఈఈ కె సౌమ్య, వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే ప్రధాన ఉద్దేశం అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి సర్పంచులు వార్డ్ సభ్యులు అధికారుల మధ్య మంచి సమన్వయం ఉండాలని వారు అన్నారు. అనంతరం సర్పంచులు మాట్లాడుతూ ప్రజలు మా మీద ఎంతో నమ్మకంతో ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు మా వంతుగా గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తూ, బాధ్యతగా ప్రతి ఒక్కరి సమస్యల్లను పరిష్కరిస్తూ అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించి గ్రామపంచాయతీల అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీటీసీ



నడిగూడెం జనవరి 19(తెలంగాణ పత్రిక)

మండలం లోని రత్నవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ వీరగోవిందు తో పాటు సీనియర్ నాయకుడు గోగుల లక్ష్మయ్య బిఆరచవతీతీచస్ పార్టీ ని వీడి సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కి ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీ లను వీడి పలు పార్టీ ల నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో రత్నవరం గ్రామ మాజీ సర్పంచులు పసుపులేటి వినివర్ధన్ రామిని విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోమ గాని రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేయడమే అధికారుల లక్ష్యం..

-కమిషనర్ మహమ్మద్ అయాజ్

హుజురాబాద్ జనవరి 19 (తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగి, వారందరిని ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్రంలోని ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలన్నదే లక్ష్యంగా పనిచేస్తుందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 387 సంఘాలకు ఒక కోటి 48లక్షల వడ్డీ లేని రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ మహమ్మద్ అయాజ్, డీఎంసీ శ్రీవాణిల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాలన్నీ సభ్యులందరూ సమిష్టిగా ఉండి రెగ్యులర్గా సమావేశాన్ని నిర్వహిస్తూ, ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు మన పట్టణంలో జరుగుతున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జమ్మికుంట పట్టణంలో ప్రత్యేకంగా జరుగుతున్న క్లీన్ అండ్ గ్రీన్ సిటీ కార్యక్రమం, ప్లాస్టిక్ నిషేధం, హరితహారం అనేక కార్యక్రమాల్లో మహిళ యొక్క పాత్ర చాలా కీలకమైందన్నారు. మహిళలు అందరూ కేవలం బ్యాంక్ రుణాలు, ప్రభుత్వం అందించే ఇతర కార్యక్రమాలలో, జమ్మికుంట పట్టణం యొక్క అభివృద్ధిలో భాగస్వాసామ్యం కావాలన్నారు. మీ యొక్క సహకారం లేనిది ఏ కార్యక్రమం అది సక్సెస్ కాదని, మనకు ఉన్న 691 సంఘాలకు సుమారుగా 7287 మంది సంఘ సభ్యులు ఉన్నారంటే పట్టణంలో ఉన్న గృహాల సంఖ్యలో దాదాపు 80% సభ్యులు మన మున్సిపాలిటీలో యొక్క సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. ఈరోజు మనం చాలా మున్సిపాలిటిలలో రాష్ట్రస్థాయిలో గాని జాతీయస్థాయిలో గాని అవార్డులు వచ్చాయంటే కేవలం మహిళా సంఘాల సభ్యుల యొక్క సహకారం వల్లనేని నేను గర్వంగా చెప్పబోతున్నామన్నారు. జమ్మికుంట పట్టణం రాష్ట్ర స్థాయిలో, జాతీయ సేవా ఉత్తమ పట్టణంగా తీర్చిదిద్దాలంటే అది కేవలం మెప్మాలోని మహిళ సంఘాల సభ్యులతోనే సాధ్యమన్నారు. మన పట్టణం మనం ఎక్కడకు వెళ్లిన జమ్మికుంట అంటే గర్వంగా చెప్పుకునే పరిస్థితి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, పట్టణ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు కవిత, గీత, జ్యోతి. స్వర్ణరేఖ, లావణ్య, సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజులతో పాటు పలువురు అర్పిలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

-ప్రజా సంక్షేమానికి పథకాల అమలు
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-వేములవాడ లో 392 ఎస్ హెచ్ జీలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, జనవరి,19 తెలంగాణ పత్రిక.



మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద వేములవాడ పట్టణంలోని 392 (ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.1 కోటీ ల 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో 392 ఎస్ హెచ్ జీలకు రూ. కోటి 46 లక్షల 19 వేల 636 రూపాయల చెక్కులు అందజేశారు.ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో (2023- 2024 డిసెంబర్ నుంచి మార్చి) వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఎస్ హెచ్ జీలు 291 లకు రూ.17 లక్షలు, రెండో విడతలో (2024 - 2025) 386 ఎస్ హెచ్ జీ లకు రూ. 1 కోట్ల 28 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. మొత్తం మూడు విడతల్లో ఎస్ హెచ్ జీలకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని, కుటుంబ సభ్యుల పేర్లు కూడా నమోదు అవుతున్నాయని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేములవాడలో వందల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. వేములవాడ పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా, టెంపుల్ సిటీగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ఇప్పటికే 150 కోట్ల రూపాయలు మంజూరు చేశామని, పనులు జరుగుతున్నాయన్నారు. అలాగే పట్టణంలో సుమారు 47 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు పనులు చేపట్టామని, 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కీలకమైన అభివృద్ధి అని పేర్కొన్నారు.. జంక్షన్ల అభివృద్ధి కోసం తిప్పాపూర్ జంక్షన్ వద్ద కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు విడుదలవుతున్నాయన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని 28 వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, అదనంగా మరిన్ని ప్రాంతాల్లో పనుల కోసం 4 కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయించామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి లక్ష్యంగా టూరిజం శాఖ ద్వారా వేములవాడ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యానికి 1 కోటి 40 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు వెల్లడించారు. వేములవాడలో దసరా పండుగ సందర్భంగా మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టు వరకు నడకకు ఇబ్బందులు లేకుండా 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టినట్లు వివరించారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం రూ. 1.30 కోట్లు, బీసీ భవన్ రూ. - 1.30 కోట్లు, ఎస్టీ భవన్ రూ.- 1.30 కోట్లు, క్రిస్టియన్ భవన్ రూ. - 1.30 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలో ముస్లింలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాదీ ఖానా అసంపూర్తి భవన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ప్రభుత్వం నుంచి మంజూరు చేయించామని వెల్లడించారు. మురుగు నీరు గుడి చెరువులో, మూలవాగులో కలవకుండా నివారించేందుకు 10 కోట్ల రూపాయలతో ప్రత్యేక మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నా యన్నారు. గంగమ్మ తల్లి దేవాలయానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న గంగపుత్రులకు ఇచ్చిన హామీ మేరకు 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. లిమహిళల ఆర్థిక ప్రగతితో..లిమహిళల ఆర్థిక ఉన్నతితో దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, స్కూల్ పిల్లల యూనిఫాం లు కుట్టించి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, ఆర్డీఓ రాధాభాయ్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, శేషాద్రి, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత డిప్యూటీ సీఎం పై అసత్య ప్రచారాలు తగవు

-దళిత ఎమ్మెల్యే మంత్రులపై ఆరోపణలు చేస్తే తగిన మూల్యం తప్పదు
-40 ఏళ్ల మచ్చలేని రాజకీయ జీవితంపై విమర్శలా?
-బీజేపీని బలపర్చేందుకే మంత్రివర్గంలో చిచ్చుకు యత్నం.
-బేషరతుగా క్షమాపణ చెప్పాలి
-ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి డిమాండ్.

తెలంగాణ పత్రిక జనవరి 19 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం నగరం: తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై ఏబీఎన్ రాధాకృష్ణ తన 'కొత్త పలుకు'లో రాసిన రాతలు సత్య దూరంగా ఉన్నాయని ఖమ్మంజిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి అన్నారు. పత్రికా స్వేచ్ఛను అడ్డం పెట్టుకుని ప్రజా దళిత ఎమ్మెల్యే మంత్రులపై నాయకులపై బురద చల్లడం తగదని హెచ్చరించారు. గాంధీ కుటుంబం ప్రేరణతో రాజకీయాల్లోకి వచ్చిన భట్టి విక్రమార్క గత 40 ఏళ్లుగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని చిరంజీవి గుర్తు చేశారు. "దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుడిగా ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్ గా తెలంగాణ ఏర్పాటులో భట్టి కీలక పాత్ర పోషించారు. మచ్చలేని రాజకీయ చరిత్ర కలిగిన అటువంటి నాయకుడిపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదన్నారు. తెలుగుదేశం పార్టీతో పొత్తులోఉన్న బీజేపీని తెలంగాణలో బలపరచాలనే దురుద్దేశంతోనే ఏబీఎన్ ఇటువంటి అసత్య కథనాలు రాస్తున్నదని అర్థమవుతుందన్నారు. కావాలని రాష్ట్ర మంత్రివర్గంలో అభిప్రాయ భేదాలు సృష్టించి ప్రభుత్వంపై అస్థిరత కల్పించేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణి వ్యవహారంలో వాస్తవాలు తెలుసుకోకుండా కల్పిత గాథలు రాయడం తెలంగాణ సమాజాన్ని కించపరచడమేనన్నారు. "గతంలో కేసీఆర్ ప్రభుత్వం మీ పత్రికను నిషేధించినప్పుడు కాంగ్రెస్ పార్టీ మీకు అండగా నిలబడింది. ఈరోజు అదే పార్టీకి మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు. మీ చానల్ కు ఇతర మీడియా సంస్థలకు ఉన్న వ్యక్తిగత తగాదాలను కాంగ్రెస్ పార్టీకి అంట కట్టడం సరికాదన్నారు. తెలంగాణ సమాజం హర్షించని విధంగా కేవలం మీ అనుకూల వ్యక్తులను బలపరిచేందుకు రాసే రాతలను కాంగ్రెస్ కార్యకర్తలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఇకనైనా అవాస్తవాలు రాయడం మానుకోవాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఖమ్మం జిల్లా మాల మహానాడు హెచ్చరించింది

## ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ.... ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 19:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని మినీ రవీంద్ర భారతి నందు పట్టణ పేదరిక నిర్మూలణా సంస్థ - మెప్మా వారి ఆధ్వర్యంలో పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మహిళ స్వయం సహయక సంఘాలకు వడ్డీలేని ఋణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పట్టణ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పట్టణంలోని స్వయం సహకారక సంఘం మహిళలకు ఇంతమందికి వడ్డీలేని రుణాలు అందించడం మీ అందరి అన్నగా నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మహిళా ప్రభుత్వం, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 గ్యాస్ సప్సిడీ, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమాలు మహిళలను, ఆర్థికంగా సామజికంగా బలపరిచి వారు ఒక సమాజానికి దిక్సూచిగా తీర్చిధిద్దడం జరుగుతుంది అని అన్నారు. అలాగే స్వయం సహకార సంఘాల మహిళల కోసం ఇందిరమ్మ పేరుతో ప్రభుత్వ భూమిలో ఒక భవనాన్ని నిర్మిస్తామని అన్నారు. అలాగే మన మిర్యాలగూడ బస్టాండ్ నీ అతి త్వరలో డిజిటల్ బస్టాండ్ గా తీర్చిదిద్దేందుకు మంత్రి వర్యులు పొన్న ప్రభాకర్ ద్వారా సన్నాహాలు చేస్తున్నామని సంబంధిత అధికారులకు కూడా వారు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఆ బస్టాండ్ ఎదురుగానే ప్రభుత్వ స్థలంలో ఒక మహిళా పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జిల్లా కలెక్టర్ ఫిర్యాదు

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 19:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని నల్గొండ కలెక్టర్ బి. చంద్రశేఖర్ కు సోమవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో అన్యాయం జరిగిందని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులైన వారిని ఎంపిక చేశారని తెలిపారు. అధికారులు సర్వే చేసి మీరు అర్హులని చెప్పి త్వరలో ముగ్గు పోసుకోవాలి అని చెప్పారని తీరా ముగ్గు పోసుకునే సమయానికి అర్హులు కాదని అనర్హులని ఎంపిక చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 20 సంవత్సరాలు నుండి గ్రామంలో నివసించని వారిని ప్రభుత్వ శాఖలో కాంట్రాక్ట్ అధికారులుగా పని చేస్తున్న వారిని ఎంపిక చేశారని. రాజకీయ కక్షతోనే మా ఇండ్లు తొలగించారని బాధితులు తెలుపుతున్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. 15 రోజుల్లో అధికారులతో ఎంక్వయిరీ చేయించి న్యాయం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక

ఈ నెల 26వ తేదీన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ పై జిల్లా అధికారులతో సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించేందుకు గ్రౌండ్, డయాస్ ను పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పూల అలంకరణతో సిద్ధం చేయాలని సూచించారు. వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, ప్రజలకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ



అధికారులను ఆదేశించారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన స్టాళ్లు, శకటాల ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించుటకు వీలుగా, వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలతో కూడిన ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని జిల్లా ప్రణాళిక అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా ఆ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది ఉండాలని పేర్కొన్నారు. గ్రౌండ్ లో పారిశుధ్య



పనులను సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. వేడుకల సందర్భంగా గ్రౌండ్ కు వచ్చు ప్రజలకు, విద్యార్థిణి, విద్యార్థులకు త్రాగు నీటికి వాటర్ బాటల్స్ సమకూర్చాలని, జాతీయ భావం పెంపొందెలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించేందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు ఉన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-109 దరఖాస్తుల రాక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక

ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. మొత్తం దరఖాస్తులు 109 వచ్చాయి.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు అందించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని



ఆదేశించారు. పరిహారం చెక్కు అందించిన ఇంచార్జి కలెక్టర్ సెర్ప్ లో సీసీ గా విధులు నిర్వర్తిస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిహారం చెక్కును అందజేశారు. ఇల్లంతకుంట మండలంలో సెర్ప్ లో సీసీ సదయ్య మరణించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ స్త్రీనిధి ద్వారా రూ. లక్ష 50 వేల పరిహారం చెక్కును సదయ్య భార్య మంద సరళ కు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ గీత, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, స్త్రీనిధి భూ కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ సోలార్ విలేజ్ ఎంపికకు ప్రణాళికలు

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-పీఎం సూర్య ఘర్ పథకం కింద సమగ్ర సోలరైజేషన్ పై సమీక్ష

-రూ. 1 కోటి 22 లక్షలతో ప్రాజెక్ట్ అమలు -- ఎంఎనచవతీతీచరచవతీతీచ ప్రతిపాదన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక

మోడల్ సోలార్ విలేజ్ జిల్లాలోని ఒక గ్రామాన్ని ఎంపికకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. భారత ప్రభుత్వ నూతన, పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేస్తున్న "ప్రధానమంత్రి సూర్య ఘర్: ఉచిత విద్యుత్ యోజన ( పీఎం సూర్య ఘర్: ముఫ్త్ బిజిలి యోజన) కింద జిల్లాలో ఇప్పటికే సోలార్ విద్యుత్ ఎక్కువ వినియోగిస్తున్న గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్‌గా అభివృద్ధి చేసేందుకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రెడ్కో, డీఆర్డీఓ, డీపీఓ సెస్ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో సంపూర్ణ సోలరైజేషన్, స్వచ్ఛ శక్తి వినియోగం, శక్తి స్వయం సమృద్ధిని ప్రదర్శించడమే ఈ మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా, జిల్లాస్థాయి కమిటీ ఒక గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం అమలుకు ఎంపిక చేస్తుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు అమలుకు తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ లిమిటెడ్)ను నియమించారని వివరించారు. ఎంపిక చేసిన గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి కార్యాల యాలకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గించేందుకు సోలార్ పవర్ ఉపయోగపడుతుందని తెలిపారు. వీటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలు, పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.122.38 లక్షలు కాగా, ఇందులో రూ.100 లక్షలను కేంద్ర ఆర్థిక సహాయంగా (CFA) ఎంఎనచవతీతీచరచవతీతీచ నుంచి కోరుతున్నారని, మిగితా రూ.22.38 లక్షలను గ్రామ పంచాయతీ వాటాగా సమకూర్చనున్నారని రెడ్కో అధికారులు వివరించారు. సమావేశంలో డీఆర్డీఓ గీత, రెడ్కో అధికారి లక్ష్మీ కాంతరావు, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి , ఎల్డీఎం మల్లికార్జున రావు, డీపీఓ కార్యాలయ ఏవో నరేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

-కరపత్రాల ఆవిష్కరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు కరపత్రాలను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ



పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు), భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ/పురుష అభ్యర్థులు ఆన్లైన్లో http://tsstudycircle.co.in ఈ నెల 30-01-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అన్ని వర్గాల అభ్యర్థులు కనీసం ఏదైనా జనరల్ లేదా ప్రొఫెషనల్ కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వారై ఉండాలని, వార్షిక ఆదాయం మూడు లక్షలలోపు ఉండాలని తెలిపారు. కళాశాలల్లో అడ్మిషన్ కలిగి, చదువు కొనసాగిస్తున్న వారు, ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నవారు గాని దరఖాస్తు చేసుకోవద్దని స్పష్టం చేశారు. ప్రవేశ పరీక్ష 08-02-2026 రోజున నిర్ణీత సెంటర్ నందు ఆఫ్ లైన్ ద్వారా ఉ.11.00 గం. నుండి మ.1.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన వంద మంది అభ్యర్థులకు తేది:20-02-2026 నుంచి 19-07-2026 వరకు ఉచిత రెసిడేన్షియల్ కోచింగ్ ఇస్తా తెలిపారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 83413 87700లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మల్లేశం తదితరులు ఉన్నారు.

# కార్మికులకు రక్త పరీక్ష పేరిట చర్యలను మానుకోవాలి

-ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలను రద్దు చేయాలి

-జిల్లా భవన నిర్మాణ యూనియన్, సీఐటీయూ డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో పత్రికా సమావేశం సందర్భంగా తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి 2,లక్షలకు పెంచుతూ శాశ్వత, పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12, జూలై తేదీ, 22/7/2025, విడుదల చేసింది. జీవో విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు, ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు, ట్రయిల్,బ్లేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్రం చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం అనేది సిఐటియు దుర్మార్గ చర్యగ భావిస్తుంది. కార్మికులకు అవసరం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులు పేరున బోర్డు నిధులను



దుబారా చేస్తున్నారు. తక్షణమే సిఎస్సి హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి. కావున ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలి. అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు బోర్డులో జమ చేయాలి. పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి. రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికులకు బోర్డు కార్డులను యుద్ధ ప్రాతిపదికన రెన్యువల్ చేయాలని, అలాగే కార్మికులను రక్త పరీక్షల పేరిట భయభ్రాంతులకు గురి చేసే దోపిడిని అరికట్టాలి. లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు కార్మిక శాఖ అధికారులను, మరియు,ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

డిమాండ్స్.

1, జీవో నెంబర్ 12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలి. 2, సహజ మరణానికి నష్టపరిహారం 2 లక్షల నుండి 5 లక్షల పెంచాలి. 3, అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులు 346 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. 4, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్,వెంటనే నిధులు విడుదల చేయాలి. 5, 60 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్స్, గృహవసతి, అడ్డాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. 6, వెల్పర్ బోర్డు అడ్వైజర్ కమిటీ వెంటనే నియమించాలి.. 7, 2009 నుండి రెన్యువల్ కానీ 12 లక్షలు పైగా ఉన్న లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన వెంటనే రెన్యువల్ చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు భవన నిర్మాణ సంఘం ఉపాధ్యక్షులు గురిజాల శ్రీధర్, మరియు భవన నిర్మాణ కార్మిక సు తారి సంఘం అధ్యక్షులు ఎడపల్లి బాబు, బొజ్జ శీను, రెడ్డివేని కనకయ్య, బొద్దు రాజలింగం, బొద్దు చిరంజీవి, ఎడపల్లి రాజు, బొద్దు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్ల ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక

మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం టీజీఎంఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారి ఎం.ఎ.భారతి, బాలికల, బాలుర రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నేడు మండలానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రాక

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణరెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 19, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మంగళవారం రోజున చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉదయం 10:30 గంటలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మరియు రైతు భీమా పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుంది. అనంతరం 12:00 గంటలకు జగ్గారావుపల్లి గ్రామ పెద్దమ్మ ఆలయం నుండి రాజన్న పేట, రెడ్డిపురం, దుబ్బపల్లి మీదుగా రామన్నపేట వరకు 3 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణరెడ్డి అన్నారు.

## సిరిసిల్లలో శ్రీ శివభక్త మార్కండేయ స్వామి జయంతికి ఘనంగా ఏర్పాట్లు



తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణంలో ఈ నెల 21వ తేదీ (బుధవారం) నాడు జరగనున్న శ్రీ శివభక్త మార్కండేయ స్వామి వారి జయంతి ఉత్సవాలకు అత్యంత భారీగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తుల సందడి, భక్తి పారవశ్యంతో ఈ ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమాలకు సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్ గారి అధ్యక్షతన సంఘం నాయకులు, సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆలయ అలంకరణలు, పూజా కార్యక్రమాలు, అభిషేకాలు, ప్రత్యేక హోమాలు, భక్తుల కోసం ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. జయంతి సందర్భంగా పట్టణం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండటంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, భద్రతా చర్యలు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ పవిత్ర జయంతి ఉత్సవాల్లో పాల్గొని శ్రీ మార్కండేయ స్వామి కృప పొందాలని పద్మశాలి సంఘం నాయకులు భక్తులను ఆహ్వానించారు. సిరిసిల్లలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరియనున్న ఈ మహోత్సవం భక్తులకు మరచిపోలేని అనుభూతిగా నిలవనుంది.

## రేపు పట్టణములో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగదు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 19 జనవరి

సింగూరు మంచి నీటి సరఫరాలో 400వీవీ ఐఖు పైప్ లైన్ పగిలిపోయినందున, రిపేర్ చేయడం జరుగుచున్నధని అందుకు పట్టణమునకు మంచినీరు సరఫరా కాదు. కావున రేపు 20-01-2026 మంగళవారం రోజున పట్టణములో మిషన్ భగీరథ నీటి సరఫరా జరగదు. ఈ విషయములో పట్టణ ప్రజలు సహకరించగలరని పురపాలక సంఘము కమిషనర్ కొరారు.